ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-8-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 197 పేజీలు: 10+4 వెల: 8.00




పద్మశ్రీ అవార్డు గ్రహీత పతకాలు చోరీ

భారత్‌పై అదనపు సుంకాల పట్ల మెత్తబడిన ట్రంప్ 5


## నేరుగా చర్చలు జరపడమే బెస్ట్

యుద్ధాన్ని ముగించేందుకు అదే ఉత్తమ మార్గం

పుతిన్‌తో భేటీ అనంతరం 'ట్రూత్'లో ట్రంప్



అలాస్కాలో భేటీ అయిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్

## ఒప్పందం లేకుండానే ముగిసిన అగ్రనేతల చర్చలు

### తదుపరి భేటీ మాస్కోలో!

**అలాస్కా, ఆగస్టు 16:** ఉక్రెయిన్ యుద్ధం నివారించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో అమెరికా అద్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ నిర్వహించిన ముఖాముఖీ భేటీ ఎలాంటి ఫలితం లేకుండానే ముగిసింది. అలాస్కాలో జరిగిన ఈచర్చలు నాలుగు గంటలపాటు సాగినా ఎలాంటి ఫలితాలు ఒనగూరలేదు. ఈ చర్చలపై ట్రంప్ తన సొంత ట్రూత్ సోషల్‌మీడియాలోచేసిన వ్యాఖ్యలు కూడా సంచలనంగా మారాయి. ఉక్రెయిన్, రష్యాలునేరుగా శాంతి ఒప్పందం చేసుకోవడమే ఈ యుద్ధాన్ని ముగించేందుకు మేలైన మార్గమని అన్నారు. అయితే కాల్పుల విరమణకు నిలబడే అవకాశాలు కూడా చాలా తక్కువేనన్నారు. ఐరోపాదేశాలనేతలు, జెలెన్‌స్కీతో కూడా మాట్లాడానని దీన్నిబట్టిచూస్తే పుతిన్, జెలెన్‌స్కీలు నేరుగా ఒప్పందం

>>2



హైదరాబాద్‌లో సిఎం రేవంత్

## నా గెలుపే ప్రత్యర్థులకు దుఃఖం

### ఎవరినీ శత్రువుగా చూడను

### అద్దాల మేడలు, రంగుల గోడలు అభివృద్ధి కాదు: సిఎం రేవంత్

### అందెశ్రీ పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు16:** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తన లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు. తద్వారా ప్రపంచంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణను మారుస్తానని ఆయన ప్రకటించారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. శనివారం కళ్యాణ్ నగర్‌లోని తెలంగాణ జెన్‌కో ఆడిటోరియంలో ప్రముఖ కవి అందెశ్రీ ప్రచురించిన హాసిత భాష్పాలు పుస్తకాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. పుస్తక రచయిత శ్రీరామ్ పాలమూరు బిడ్డ కావడం సంతోషం. తెలంగా సమాజం కవులకు స్ఫూర్తి ని ఇచ్చిన గడ్డ అని చెప్పారు. నిజమైన ఉద్యమకారులు ఎవరూ నేను ఉద్యమకారుడిని అని చెప్పుకోరు. అందెశ్రీ ఎప్పుడు నేను ఉద్యమకారుడిని అని చెప్పుకోలేదు అని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం కవులకు స్ఫూర్తిని ఇచ్చిన గడ్డ అని అభివర్ణించారు. ఉద్యమకారుడిని అని చెప్పుకున్న వాళ్లకు టీవీ లు,పేపర్లు,వేలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయంటూ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకత్వాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు. అయితే మేం ఉద్యమకారులం కాదు..గాలి ఎటు వీస్తే అటు వెళ్ళే రాజకీయ నాయకులం అని పేర్కొన్నారు. గూడ అంజయ్య,అందే శ్రీ,గద్దర్,గోరేటి వెంకన్న లాంటి కవులు తెలంగాణ ప్రజల్లో స్ఫూర్తి నింపారు, అందెశ్రీ,గద్దర్ తెలంగాణ ప్రజల స్వేచ్ఛను ఆకాంక్షించారని చెప్పారు. నేను ఎవరిని శత్రువుగా చూడను..నేను శత్రువు గా చూడాలంటే వారికి ఆ స్థాయి ఉండాలని వ్యాఖ్యానించారు. 2006 నుంచి ప్రారంభమైన రాజకీయ జీవితంలో 17 ఏళ్లలో ముఖ్యమంత్రి అయ్యాను, స్థానిక సంస్థలలో, శాసనమండలిలో, శాసనసభలో,

>>2

## అల్లకల్లోలం సృష్టించిన వర్షం

### 8 జిల్లాలకు రెడ్ అలర్ట్

### అల్పపీడన ప్రభావంతో 19 వరకు విస్తారంగా వర్షాలు

### ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

### మేడిగడ్డ వద్ద 3.30 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో.. ఔట్‌ఫ్లో

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు16:** తెలంగాణలో మళ్లీ వర్షం మొదలైంది. పలు జిల్లాల్లో దంచికొడుతోంది. తాజాగా సంగారెడ్డి,మెదక్ జిల్లాల్లో అల్లోకల్లోలం సృష్టించింది. దీంతో వాగులు పొంగి పొర్లుతున్నాయి.పలు చోట్ల చెరువులకు గండ్లు పడ్డాయి. సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో 14.7 సెం.మీ.మెదక్ జిల్లా శివంపేటలో 12.8 సెం.మీ.మేర వర్షపాతం నమోదైంది. సంగారెడ్డి జిల్లా మీన్‌పూర్‌లో కోమటి కుంటకు గండి

>>2



ఏడుపాయల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా నది

## మరింత అప్రమత్తంగా ఉండాలి

### భారీ వర్షాల నేపథ్యంలో అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు16:** భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు.వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక

>>2

## త్వరలోనే ఆధ్యాత్మిక నగరంగా హైదరాబాద్

### శ్రీకృష్ణ జన్మదినం మానవాళికి సుదినం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



కోకాపేట్‌లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ప్రత్యేక పూజలు చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**నార్సింగి, ఆగస్టు 16 ప్రభాతవార్త:** భగవంతుడైన శ్రీకృష్ణుడి జన్మదినం ప్రపంచ మానవాళి అందరికి సుదినం అని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గండిపేట మండలం కోకాపేటలో హారేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో "శ్రీకృష్ణ జన్మాష్టిమి" వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. భక్తజనమంతా నయనానందకరంగా ముస్తాబుచేసిన చిన్నికృష్ణుడు, రాధాకృష్ణుల విగ్రహాలను చూసి మంత్రముగ్ధులయ్యారు. అక్కడున్నంత సమయం బృందావనంలోనే ఉన్నామనేలా మైమరిచిపోయారు. వేలాది మంది భక్తజనమంతా లయబద్ధంగా "హరే కృష్ణా హరే కృష్ణా కృష్ణ కృష్ణ హరే హరే... హరే రామ హరే రామ రామ రామ హరే హరే..." అన్న మంత్రాన్ని ఆలపించారు. ఈ వేడుకలో రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొని, చిన్ని కృష్ణుడికి అభిషేకం, రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రాధా-కృష్ణుల వేషధారణలో వచ్చి కృష్ణయ్య లీలలను స్తుతిస్తూ ఆలపించిన గీతాలు భక్తులను భక్తిసముద్రంలో ఓలలాడించాయి. అనంతరం సభా వేదికపై నుంచి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచమంతా లక్షలాది కేంద్రాలలో కోట్లాది మంది ప్రజలు శ్రీకృష్ణ జన్మాష్టిమి వేడుకలను

>>2

## ప్రాజెక్టులకు జలకళ

### సింగూరు ప్రాజెక్టు 5 గేట్ల ఎత్తివేత

### ఇన్‌ఫ్లో 31,920.. అవుట్ ఫ్లో 43,634 క్యూసెక్కులు

### శ్రీశైలం ప్రాజెక్టు 5 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల.. జూరాల 6 గేట్లు ఎత్తివేత



శనివారం సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలిన దృశ్యం

**పుల్‌కల్,మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పుల్‌కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద నీటి ప్రవాహం కొనసాగుతూనే ఉంది. ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం ప్రాజెక్టులోకి వరద తీవ్రత అంతకంతకూ పెరిగుతూ వస్తోంది. వరద ప్రవాహం అధికంగా ఉండటంతో శనివారం రోజు రెండు గేట్లు ఎత్తారు. ప్రస్తుతం 6, 8, 9 10, 11 క్రస్ట్ గేట్ల ద్వార వదర నీటిని దిగువకు విదులుతున్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ఇన్‌ఫ్లో 31920 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 43634 క్యూసెక్కులు నమోదయినట్లు ప్రాజెక్టు రికార్డులు ధృవీకరిస్తున్నాయి. జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 2 టెర్బైన్ల్లు చూరుకుగా

>>2



## భారీ వర్షాలతో 454 చోట్ల రోడ్లు ధ్వంసం

### 147 కాజ్ వే, బ్రిడ్జిలు, కల్వర్టులు శాశ్వత పునరుద్ధరణకు చర్యలు

### రోడ్లపై సమీక్ష చేసిన ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో వరదలు పోటెత్తడంతో చెరువులు,వాగులు పొంగి రోడ్లపై కి నీరు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఆర్ అండ్ బి పరిధిలో 454 చోట్ల సమస్య ఏర్పడి వాహనాల రాకపోకలకు ఆటకం కలిగిందని,తాత్కాలికంగా రోడ్ల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆర్ అండ్ బి మంత్రి టెలిఫోన్‌లో ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, ఇతర ఆర్అండ్ బి ఉన్నతాధికారులతో రోడ్ల స్థితి గతులపై మంత్రి కొమటిరెడ్డి సమీక్ష జరిపారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షంతో 629 కి.మీ నిడివితో వివిధ రోడ్లు గుంతలు పడి దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. అదే విధంగా వరదల కారణంగా 22 చోట్ల రోడ్డు తెగిపోతే వెంటనే నాలుగు చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేసిన అధికారులను ఆయన ప్రశంసించారు. 171 చోట్ల లో ఇంకా కాజ్ వే లు, కల్వర్టులు వరద ప్రవాహం ఉందని,రాకపోకలకు ఇబ్బంది ఉన్న 108 ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలు ఇంజనీర్లు చేపట్టారని ఆయన చెప్పారు. అందులో 71చోట్ల క్లియర్ చేశామని,మిగతా చోట్ల వేగంగా క్లియర్ చేస్తున్నామని అన్నారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని వెల్లడించారు.అందులో 378

>>2



## ఘోష్ నివేదికపై 'సుప్రీం'కు కెసిఆర్?

### న్యాయనిపుణులతో చర్చలు జరిపిన బిఆర్ఎస్ అధినేత!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు16:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, భారీగా ఆర్థిక నష్టంతో పాటు నిర్మాణంలో నాణ్యత లోపం కూడా చోటు చేసుకుందని, వీటిన్నింటికీ గత కెసిఆర్ ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలే కారణమని, ఆర్థిక నష్టానికి రికవరి చేయడం ద్వారా చర్యలు తీసుకోవాలని, కాళేశ్వరం స్కామ్‌కు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని సిఫారసు చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఇవ్వడంపై బిఆర్ఎస్ అగ్ర నేతలు

>>2






శనివారం శ్రీశైలం గేట్లు తెరిచిన దృశ్యం

# ప్రాజెక్టులకు జలకళ

>> పనిచేస్తున్నాయి.పూర్తి స్థాయి నీటి నిల్వలు చేస్తే ప్రాజెక్టు ఆనకట్టకు ప్రమాదం పొంచి ఉన్నదంటూ డ్యాం సేఫ్టీ అధికారుల నివేదిక నేపథ్యంలో అధికారులు 21 టీఎంసిల మేర నీటి నిల్వ చేస్తూ వచ్చిన వరదను వచ్చినట్లుగా మంజీర జలాశయానికి వదులుతున్నారు. సింగూరు, మంజీర జలాయశాల గేట్లు ఎత్తడంతో వరద నీటి ప్రవాహంతో మంజీర నది ఉధృతంగా వరవళ్లు తొక్కుతోంది.

**శ్రీశైలం డ్యాంకు పెరుగుతున్న వరద**

శ్రీశైలం జలాశయానికి వరద క్రమంగా పెరుగుతున్నది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు సుంకేసుల, జూరాల డ్యాంల నుంచి భారీగా వరద వచ్చి చేరుతున్నది. శనివారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు శ్రీశైలానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 37,419క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 40,863క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 30,653క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుకుంటున్నది. డ్యాం గేట్ల ద్వారా 1,33,720క్యూసెక్కులు దిగువకు విడుదలవుతున్నాయి. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకుగానూ 882.10అడుగులకు చేరగా, 215.8070 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 199.7354టీఎంసీలకు చేరింది. డ్యాంకు 1,89,169క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. విద్యుత్ ఉత్పత్తి కోసం 65,824క్యూసెక్కులు విడుదల చేయగా కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల వద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. శ్రీశైలం డ్యాం 5గేట్లు 10అడుగుల మేర ఎత్తి సాగర్‌కు విడుదలవుతున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి పాలమూరు వరప్రదాయిని జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులకు భారీ వరద వచ్చి చేరుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలకు జూరాలకు వరద పోటెత్తుతున్నది. దీంతో 6గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయానికి 95,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.322టీఎంసీల నీటి నిల్వ ఉన్నది.

# నగరంగా హైదరాబాద్

>> నిర్వహించుకుంటున్నారని తెలిపారు. భగవంతుడైన శ్రీకృష్ణుడు ధర్మ స్థాపన కోసం భూమిపై అవతరించారని, దుష్టులను దునుమాడారని వివరించారు. మనుషులు ఎదుర్కొనే అన్ని సమస్యలకు భగవద్గీతలో సమాధానం లభిస్తుందని, అన్ని కాలాలు, యుగాల ప్రజలకు భగవద్గీత దిశానిర్దేశం చేస్తుందన్నారు. మన ప్రధాని నరేంద్రమోడీ ఏ దేశానికి వెళ్లినా... ఆ దేశాధినేతకు భగవద్గీతను అందిస్తున్నారని వివరించారు. ఇప్పటి వరకు హైదరాబాద్ నగరం ఐటీ, ఫార్మా, డిఫెన్స్, విద్యారంగాలకు హబ్‌గా ఉండేదని, అతి త్వరలోనే ఆధ్మాతిక కేంద్రంగా మారబోతుందన్నారు. ప్రపంచంలోనే రెండో పెద్ద దేవాలయంగా కోకాపేట్‌లోని శ్రీకృష్ణ దేవాలయం నిలుబోతుండడం గర్వంగా ఉందని తెలిపారు. ముచ్చింతలలో రామానుజాచార్యుల దేవాలయం, కోకాపేటలో శ్రీకృష్ణ దేవాలయంలను చూసేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తజనులు వస్తారని తెలిపారు. హైదరాబాద్ నగర వాసులను తరింపచేసేందుకే శ్రీకృష్ణుడు కోకాపేట్‌లో వెలుస్తున్నారన్నారు. ప్రజలందరూ ఈ దేవాలయ నిర్మాణంకు తమకు చేతనైన రీతిలో సహాయ, సహకారాలు అందించాలని కిషన్‌రెడ్డి సూచించారు. ప్రపంచ మానవాళి అంతా సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండేలా ఆశీర్వదించాలని శ్రీకృష్ణ భగవానుడిని వేడుకున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో హారేకృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులు కాంతాదాస్, శ్యాంజీ, బిజెపి రాష్ట్ర నాయకులు మహాలింగంగౌడ్, అంజన్ కుమార్‌గౌడ్‌లతో పాటు వేలాది మంది భక్తజనం పాల్గొన్నారు.

# ఘోష్ నివేదికపై 'సుప్రీం'కు కెసిఆర్?

>> ఆగ్రహంతో ఉన్నారు. ఇది కాళేశ్వరం నివేదిక కాదు, కాంగ్రెస్ ఏకపక్ష నివేదిక అంటూ విమర్శలు చేశారు. ఈ క్రమంలో పీసీ ఘోష్ నివేదిక తప్పుల తడక, ఈ నివేదిక చెల్లదంటూ సుప్రీంకోర్టులో బిఆర్‌ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు పిటీషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం. దీనిపై ఇటీవల ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌లో పలు మాజీ ఇరిగేషన్ అధికారులు,న్యాయ నిపుణులతో చర్చించినట్లు సమాచారం. శుక్రవారం ఢిల్లీ నుంచి ప్రముఖ న్యాయవాదిని పిలిపించుకుని చర్చకు సిద్ధమయ్యారని సమాచారం. కాంగ్రెస్ చేసిన ఆరోపణలపై క్రాస్ ఎగ్జామ్ చేయలేదని, ఏకపక్షంగా నివేదిక ఇచ్చేశారని, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని కెసిఆర్ పేర్కొంటున్నట్లు సమాచారం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ చేసిన తప్పు వల్ల జరిగిన ఖర్చు వృథా కాకుండా వాడటం కోసమే కెసిఆర్ ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని బిఆర్‌ఎస్ వర్గాలు తెలిపాయి. అవిభక్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టు 152 మీటర్లు పెంచి ప్రాజెక్టు కడితే, చంద్రాపూర్ జిల్లాలో 22, గడ్చిరోలి జిల్లాలో 8 గ్రామాలు మునిగే ప్రమాదం ఉన్నదని, అందువల్ల ఈ ప్రాజెక్టుకు ఒప్పుకునే ప్రసక్తే లేదని, కాదని ముందుకెళ్తే ప్రజాధనం వృథా కాక తప్పదని హెచ్చరిస్తూ 2013లో మహారాష్ట్ర సీఎం పృథ్వీరాజ్‌సింగ్ చౌహాన్ ఆనాటి ఆంధ్రప్రదేశ్ సిఎంకు లేఖ రాశారు. మహారాష్ట్రను ఒప్పించకుండా, నీళ్లు ఉన్నవా లేవా చూడకుండా, వైల్డ్‌లైఫ్‌లో ఇరికించి కాంగ్రెస్ తెలంగాణకు ద్రోహం చేసిందని బిఆర్‌ఎస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ చేసిన తప్పును సరిదిద్దడం కోసమే కేసీఆర్ ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చారు. ముఖ్యంగా ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి ఉమాభారతి అక్కడ తుమ్మడి హట్టివద్ద నీటిలభ్యత లేదని రాసిన లేఖను కూడా బలమైన సాక్ష్యంగా కెసిఆర్ తీసుకున్నారు. ఈ క్రమంలో త్వరలోనే సుప్రీంకోర్టులో పీసీ ఘోష్ నివేదికపై పిటీషన్ దాఖలు చేయనున్నారు.

# నేడు భారత్‌కు శుభాంశు శుక్లా

**ఫ్లోరిడా, ఆగస్టు 16:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి పయనమయ్యారు. అంతరిక్ష యాత్ర తర్వాత తొలిసారిగా భారత్‌కు వస్తున్న ఆయన, ఆదివారం ఇక్కడ అడుగుపెట్టనున్నారు. అనంతరం సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమావేశమయ్యే అవకాశాలున్నాయి. భారత్‌కు బయల్దేరిన విషయాన్ని శుభాన్షు శుక్లా సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తున్న ఫొటోను పోస్ట్ చేస్తూ, తన కుటుంబ సభ్యులు, స్నేహితులను కలుసుకోవడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆగస్టు 23న జరగనున్న జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో కూడా ఆయన పాల్గొంటారని సమాచారం. ఈ ఏడాది జూన్‌లో యాక్సియం4 మిషన్‌లో భాగంగా శుభాన్షు బృందం అంతరిక్షంలోకి వెళ్లింది. ఈ మిషన్‌కు చీఫ్ పైలట్‌గా వ్యవహరించిన ఆయన, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల పాటు ఉన్నారు. ఈ సమయంలో 60కి పైగా కీలకమైన శాస్త్రీయ ప్రయోగాలలో పాలుపంచుకుని, జులై 15న సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. ఈ యాత్రతో శుభాన్షు శుక్లా అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నారు. 41 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. 1984లో రాకేశ్ శర్మ సోవియట్ యూనియన్ మిషన్‌లో భాగంగా రోదసిలోకి వెళ్లారు. అంతేకాకుండా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారతీయుడిగా కూడా శుభాన్షు నిలవడం విశేషం.

## వారం - వర్జ్యం

17-08-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
నవమి రా.7.26
రోహిణి రా.3.18
వర్జ్యం : ఉ.8.37-10.08
దు.సా.4.47-5.38
రాహుకాలం - సా.4.30-6.00

## వారఫలం

**మేషం :** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృషభం :** కుటుంబసభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**మిథునం:** సన్నిహితులు మిత్రులనుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వాహన సౌఖ్యం.

**సింహం:** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. స్థలాలు కొనుగోలుచేస్తారు.

**తుల :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇంటాబయటా అనుకూల స్థితి.

**వృశ్చికం:**జీవితభాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. సోదరుల కలయిక.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి సానుకూలంగా ఉండదు. ఖర్చులు అదుపు చేసుకోవడానికి ఎంతగానో కృషిచేస్తారు.

**మకరం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. చాకచక్యంగా వ్యవహరించి ముందుకుసాగుతారు.

**కుంభం:** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** కొన్ని పనులు అప్రయత్నంగా పూర్తికాగలవు. ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అల్లకల్లోలం సృష్టించిన వర్షం

>> పడటంతో పంట పొలాలు నీట మునిగాయి. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం కాజీపేట శివారు మోత్కుల కుంటకు గండిపడి నీరు వృథాగా పోతోంది. మెదక్ జిల్లా రెగోడ్‌లో వర్షానికి పెట్రోల్ బంక్ జలమయమైంది. మెదక్ జిల్లా ధూప్‌సింగ్ తండా, సంగారెడ్డి జిల్లా నాగుల్ గిద్దలోని మున్యాతండా,గైరాన్ తండాకు రాకపోకలు నిలిచిపోయాయి. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. 8 జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 19వరకు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తర ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో శనివారం,ఆదివారం అతి నుంచి అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలకు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈమేరకు శనివారం జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం, అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. ఆదివారం హన్మకొండ, వరంగల్, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున రెడ్ అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. కాగా నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు 17 గేట్లు ఎత్తడంతో పెద్దపల్లి జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద వస్తోంది. దీంతో అధికారులు ఎల్లంపల్లి ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి నీటిని వదిలారు. పూర్తి స్థాయి నీటిమట్టం 148 ఎం కాగా,ప్రస్తుత 147.12ఎంకి చేరింది. అటు కొమురం భీం ప్రాజెక్టు 7 గేట్లను కూడా ఎత్తారు. అటు శ్రీరాంసాగర్ జలాశయానికి లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రస్తుతం ఎస్ఆర్ఎస్‌పి నీటిమట్టం 1083 అడుగులుగా ఉంది. నదీ పరివాహక ప్రాంతంలోని గ్రామాలకు అప్రత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గొర్రెల కాపరులు,రైతులు మరింత జాగ్రత్త వహించాలని సూచించారు. మంజీరా నది ఉధృతికి ఏడుపాయల ఆలయం మూతపడింది. అమ్మవారి ఆలయం ఎదుట మంజీరా నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఏడుపాయల ఆలయం మూడు రోజులుగా నీటిలోనే ఉంది. రాజగోపురంలో అమ్మవారికి పూజలు చేస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు 5 గేట్లు ఎత్తి నీటిని దిగువకు అధికారులు విడుదల చేస్తున్నారు.ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. జిల్లా కేంద్రాన్ని వరదలు చుట్టుముట్టాయి. సుభాష్‌నగర్‌లోని ఓ ఇంట్లో కుటుంబం చిక్కుకుపోయింది. ఎస్‌డిఆర్ఎఫ్ బృందం బోట్లలో అక్కడికి చేరుకొని కుటుంబాన్ని సురక్షితంగా కాపాడింది. సాత్నాల ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడంతో తర్నం వాగు ఉప్పొంగింది. జైనథ్-బేల మధ్య వాగులో రెండు లారీలు మునిగిపోయాయి. ఇచ్చోడలో రెసిడెన్షియల్ స్కూల్ జలదిగ్బంధంలో చిక్కుకుంది.

**ఉత్తరతెలంగాణలో ఉరుమురిమి కొట్టిన వాన**

ఉత్తర తెలంగాణలో శనివారం ఉరుమురిమి వాన దంచికొట్టింది. ఆదిలాబాద్ జిల్లా తాంసిలో అత్యధిక వర్షాపాతం 17సెం.మి నమోదైంది.తాంసిపక్కనే ఉన్న తలమడుగులో 12సెం.మి, మావల16.6 సాత్నాల 15.5 సెం.మి ఆదిలాబాద్ కలెక్టరేట్ 15సెం.మి గుడిహత్నూర్ 14.8సిరికొండ 14.7 సెం.మి వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి 14సెం.మి,ఇంద్రవెల్లిలో 13సెం.మి, జైనద్‌లో 12.4సెంమి వర్షం కురిసింది. ఉమ్మడికరీంనగర్,ఆదిలాబాద్ జిల్లాల్లో అత్యంత తక్కువ వర్షపాతం 6.5సెం.మి నమోదైంది. ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జైనథ్ మండలంలో ఓ వాగును దాటే క్రమంలో లారీ డ్రైవర్ వరదలోనే చిక్కుకున్నారు. అప్రమత్తమైన డ్రైవర్ లారీ పైకి ఎక్కాడు. స్థానికులు అందించిన సమాచారంతో సీఐ సాయినాథ్ అక్కడికి చేరుకుని తాడు సాయంతో లారీ డ్రైవర్ను రక్షి ంచారు. నాగార్జున సాగర్ జలాశయానికి మళ్లీ వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 20 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర పైకి ఎత్తి స్పిల్ వే ద్వారా 1.40 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. జూరాలకు లక్షాపదివేల క్యూసెక్కుల వరద నీరు వస్తుంటే 97వేలక్యూసెక్కులు కిందికి వదులుతున్నారు. తుంగభద్ర నుంచి 55528 క్యూసెక్కుల వరదనీరు కిందికి వదులుతున్నారు. శ్రీశైలం లోకి లక్షా 30వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుంటే రెండులక్షలపైచిలుకు కిందికి వదులుతున్నారు. నాగార్జునసాగర్‌కు లక్షా 46వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుంటే కిందకు బయటకు లక్షా44వేలు వదులుతున్నారు.పులిచింతలకు 147666 క్యూసెక్కులు వరద వస్తుంటే బయటకు 136684 క్యూసెక్కులు వదులుతున్నారు.గోదావరిపై కూడా వరద పెరుగుతోన్నది శ్రీరామసాగర్ ప్రాజెక్టు లోకి 89466 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. నిర్మల్ జిల్లాలోని స్వర్ణ జలాశయంలో ప్రవాహం కొనసాగుతోంది. మరోవైపు కడెం జలాశయంలోనూ వరద ప్రవాహం కొనసాగుతొంది. కడెంలోకి 102040క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంటే 161511 క్యూసెక్కుల నీరు బయటకు వదులుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లిలో 48వేలక్యూసెక్కు లు వరదవస్తున్నది 12వేల క్యూసెక్కులు బయటకు వదులుతున్నారు. మేడిగడ్డ మూడులక్షలముప్పైఒక్కవేల వరదనమోదైంది. సమ్మక్కబ్యారేజి వద్ద మూడులక్షల నలభైఐదువేల క్యూసెక్కులు నీరు ఇన్‌ఫ్లోగా వస్తుంది అదే విధంగా బయటకు మూడులక్షల 84వేల క్యూసెక్కులు వదులుతున్నారు.



మాజీ ప్రధాని వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలోని ఆయన సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# భారీ వర్షాలతో 454 చోట్ల రోడ్లు ధ్వంసం

>> మీటర్లు మూసివేశామన్నారు.మొత్తంగా 147 చోట్ల లో కాజ్ వే,మైనర్ బ్రిడ్జి లు, కల్వర్టులు తాత్కాలికంగా,శాశ్వతంగా పునరుద్ధరించాలని గుర్తించామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు హై అలెర్ట్ గా ఉండాలనీ రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంకా రెండు మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉద్బోదించారు.ఇప్పటికే రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ల సమావేశంలో పలు సూచనలు చేశానని,ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,తాను ఫీల్డ్ అధికారులను అలెర్ట్ చేసిన అంశాన్ని గుర్తు చేశారు.ఆర్ అండ్ బి ఇంజనీర్లు కల్వర్టులు,లో లెవెల్ బ్రిడ్జిలు,కాజ్ వే ల వద్ద విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తూ ప్రాణనష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలనీ సూచించారు. అందుకు పోలీస్,ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ,ఇరిగేషన్, పంచాయతీ రాజ్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు,వరదలకు దెబ్బతిన్న రోడ్లు,కల్వర్టుల పూర్తి స్థాయి వివరాలు పంపాలని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్లను ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఫీల్డ్ మానిటరింగ్ చేయాలని స్టేట్ రోడ్స్ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ ను మంత్రి ప్రత్యేకంగా ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర మొత్తం జిల్లాల వారీగా ఆర్ అండ్ బి 37 డివిజన్ల పరిస్థితులు,ఫీల్డ్ ఇంజనీర్లతో ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అలెర్ట్ గా ఉన్నామని సి.ఈ మోహన్ నాయక్ మంత్రికి వివరించారు.పాడైన రోడ్లు,వంతెనలకు సంబంధించి శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలనీ మంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు.అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్ లోనే ఉండాలనీ,క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తనకు చేరవేయాలన్నారు.స్టేట్,జాతీయరహదారి రోడ్ల కు సంబంధించిన వివరాలు ఇంచార్జి ఈఎన్సి జయ భారతి వివరించారు. ఆర్వోబి,ఆర్ యు బి ల వద్ద పరిస్థితిని సి.ఈ రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఏ మాత్రం అలసత్వం వహించొద్దనీ.. ఆస్తి నష్టం జరిగితే మళ్లీ పునరుద్ధరించుకుంటాం కానీ ప్రాణ నష్టం జరిగితే తిరిగి తేలేమని ప్రతి ఒక్క ఆర్ అండ్ బి ఇంజనీర్ బాధ్యతతో మెలగాలని, మరో రెండు రోజులు ఎవరూ సెలవు పై వెళ్లొద్దని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.ఇప్పటి వరకు ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన చర్యలు, క్షేత్ర స్థాయిలో చూపిన పని తీరును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అదే స్పూర్తితో రానున్న రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని వారికి చెప్పారు. చివరగా స్పెషల్ సిఎస్ వికాస్ రాజు మాట్లాడుతూ ఇరువైనాలుగు గంటలు ఆర్ అండ్ బి అధికారులు అప్రమత్తంగా ఉన్నారని,ప్రత్యేకంగా జిల్లా సర్కిల్స్ వారిగా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి రాష్ట్ర ఆర్ అండ్ బి కంట్రోల్ సెంటర్ కు అటాచ్ చేసి మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు.ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలనీ అధికారులకు మంత్రి ఆదేశాలను జారీచేయగా వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని చెప్పారు.

## మరింత అప్రమత్తంగా ఉండాలి

>> వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు, 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. ఈ సీజన్‌లో జగిత్యాల జిల్లాలో లోటు వర్షపాతం నమోదైంది. రాత్రి నుంచి ఆ జిల్లాల్లోనూ వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు సిఎం పలు సూచనలు చేశారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. జలాశయాలను పరిశీలిస్తూ ఉండాలని చెప్పారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# నేరుగా చర్చలు జరపడమే బెస్ట్

>> చేసుకోవడమే మేలని తన పోస్టులో వివరించారు. ఇదిలా ఉంటే అలాస్కాలో భేటీ అనంతరం ఇరువురునేతలు మాత్రం ఫలప్రదంగా ముగిసాయని ప్రకటించారు. 2022లో అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఉంటే ఉక్రెయిన్‌పై యుద్ధం జరిగేదే కాదని ఈసందర్భంగా పుతిన్ ప్రకటించడంచూస్తుంటే ఒకరినొకరు ప్రస్తుతించుకున్నట్లే కనిపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగిన ఈ భేటీ ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకవచ్చని ప్రపంచవ్యాప్తంగా అంచనాలు వెలువడ్డాయి. కానీ ఈ భేటీ ఎలాంటి ఒప్పందం లేకుండానే ముగియడంతో ఉక్రెయిన్ ప్రజలు, ఆ దేశ పాలకులకు తీవ్ర నిరాశను మిగిల్చింది. అయినప్పటికీ భవిష్యత్తులో చర్చలు కొనసాగే అవకాశం ఉందని ఇరు పక్షాలు సంకేతాలు ఇచ్చాయి. తదుపరి రౌండ్ చర్చలు మాస్కోలో జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉక్రెయిన్ సంక్షోభంపైనే చర్చ జరిగింది. ఈ యుద్ధాన్ని త్వరితగతిన ముగించడం గురించి ఇద్దరు నాయకులు మాట్లాడుకున్నారని అధికారులు వెల్లడించారు. తమ మధ్య జరిగిన సంభాషణ చాలా ఉత్పాదకంగా సాగిందని ట్రంప్, పుతిన్ ఇద్దరూ అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు దారితీసే ఏ ఒక్క నిర్దిష్ట ఒప్పందంపై కూడా వారు ఒక అంగీకారానికి రాలేకపోయారు. ఈ భేటీ ఒక పరిష్కారానికి మార్గం వేస్తుందని ఆశించిన వారికి ఇది కొంత నిరాశ కలిగించింది. అయినప్పటికీ భవిష్యత్ చర్చలకు ఈ సమావేశం ఒక వేదికను ఏర్పాటు చేసిందని చెప్పవచ్చు. ప్రస్తుత సమావేశం ముగిసిన తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదుపరి రౌండ్ చర్చలను మాస్కోలో నిర్వహించాలని ట్రంప్‌కు ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనపై ట్రంప్ సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామం ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి రష్యా సిద్ధంగా ఉందనే సంకేతాలను పంపింది. అయితే మాస్కోలో జరిగే తదుపరి చర్చలు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ, ఐరోపా దేశాల సహకారంపై ఆధారపడి ఉంటుందని పుతిన్ వ్యాఖ్యానించారు. ట్రంప్ కూడా ఉక్రెయిన్‌పైనే బాధ్యతను మోపుతూ జెలెన్స్కీ ఒక పరిష్కారాన్ని కనుగొనాలని సూచించారు. ముఖ్యంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ ఒప్పందం చేసుకోవాలని జెలెన్స్కీకి సూచిస్తానన్నారు. అయితే పుతిన్‌తో ఏయే అంశాల గురించి మాట్లాడారు, ఇంకా దేని గురించి మాట్లాడాల్సి ఉందని అడగ్గా ట్రంప్ సమాధానం చెప్పేందుకు నిరాకరించారు. కానీ అంతకుముందే పుతిన్ మీడియాతో మాట్లాడుతూ జెలెన్స్కీతో భేటీ అయ్యేందుకు తాను వ్యతిరేకం కాదని, కొన్ని షరతులకు తప్పనిసరిగా అంగీకరించాలన్నారు. సంతకాలు చేయడానికి శాంతి ఒప్పందం సిద్ధంగా ఉన్నప్పుడే భేటీ ఉంటుందని చెప్పుకొచ్చారు. రష్యా ఆక్రమించిన భూభాగాలనుంచి వైదొలగాలని, భవిష్యత్తులో యుద్ధం జరిగితే రక్షణ కల్పించాలని, నాటో సభ్యత్వానికి అడ్డంకులు సృష్టించకూడదన్న జెలెన్స్కీ డిమాండ్లను ఈ భేటీలోప్రస్తావనకు రాలేదనే తెలుస్తోంది.




అలాస్కాలో భేటీ అయిన రష్యా అధ్యక్షుడు పుతిన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**పుతిన్‌కు ఆయుధ సత్తా ప్రదర్శన**

చర్చలసందర్భంగా అలాస్కా ఎయిర్‌బేస్‌లో బీ2 బాంబర్లు పుతిన్ ట్రంప్‌లు ఇరువురు నడిచి వస్తున్న సందర్భంలోనే చక్కర్లు కొట్టాయి. వీటితోపాటే కొన్ని బీ2 బాంబర్లను ఎయిర్‌బేస్‌లో మొహరించడాన్ని చూస్తుంటే ట్రంప్ తమవద్ద ఉన్న ఆయుధ సామర్థ్యాన్ని పుతిన్‌కు ప్రదర్శించారని తెలుస్తోంది. ఎలాగైనా పుతిన్‌ను యుద్ధ విరమణకు ఒప్పిస్తామని చెప్పిన ట్రంప్ సమావేశం ఫలితం లేకుండానే ముగియడంతో కొంతమేర నిస్పృహ అసహనం ఉన్నట్లు కూడా ట్రంప్ వైఖరిలో కనిపించింది. పుతిన్ చెప్పిన డిమాండ్లు ఇటు ట్రంప్‌కు సైతం ఆమోదయోగ్యంగా లేనట్లుగా తెలుస్తోంది. అయితే ఏడేళ్ల తర్వాత పాశ్చాత్య దేశం భూభాగంలో తొలిసారి అడుగుపెట్టిన పుతిన్‌కు రెడ్‌కార్పెట్ స్వాగతం లభించినా చర్చల సారాంశం మాత్రం లీక్ కాలేదు. సరికదా అర్థాంతరంగానే ముగిసినట్లయింది.

# నా గెలుపే ప్రత్యర్థులకు దుఃఖం

>> పార్లమెంట్‌లో పని చేశానని చెప్పారు. తెలంగాణ ప్రజలు నాకు ఇచ్చిన అవకాశాన్ని వారి అభ్యున్నతి కోసం ఉపయోగిస్తానని స్పష్టం చేశారు. నాకు నచ్చని వారిపైన అధికారాన్ని ఉపయోగించే మూర్ఖుణ్ణి కాదన్నారు. తెలంగాణ ప్రజలు నాపైన పెద్ద బాధ్యత పెట్టారు. నా గెలుపే నా ప్రత్యర్థులకు దుఃఖం. నేను సీఎం గా సంతకం పెట్టడం వాళ్ల గుండెలపైన గీత పెట్టినట్లు అని చెప్పారు. 109 దేశాల నుంచి వచ్చిన సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాట పాడించాను..ఇంత కంటే ఇంకా ఏం కావాలి? తెలంగాణ తల్లి ముందు వారిని మోకారిల్లే లా చేశాను అని చెప్పారు. భవనాలు ఎవరైనా కడతారు..అద్దాల మేడలు,రంగుల గోడలు అభివృద్ధి కాదు.పేదలు ఆత్మగౌరవంతో తలెత్తు కోవడమే అభివృద్ధి అని పేర్కొన్నారు. 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లతో పేదలు ఆత్మగౌరవంతో బతుకనున్నారు. రేషన్ కార్డులు,సన్నబియ్యంతో పేదల ఆత్మగౌరవం పెంచాం అని చెప్పారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం నా పదవిని వాడను,పేదల కోసమే పని చేస్తానని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా, 2047 నాటికి తెలంగాణ ను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే నా లక్ష్యం, ప్రపంచం లో గొప్ప రాష్ట్రం గా తెలంగాణ ను మరుస్తానని చెప్పారు.



పోలీసుల కళ్లుగప్పి పారిపోయిన బంగ్లాదేశ్ యువతి

## ముంబయి పోలీసుల కళ్లు గప్పి బంగ్లాదేశ్ యువతి పరార్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** భారత్‌లో అక్రమంగా నివసించడంతో పాటు తప్పుడు పత్రాలతో పాస్‌పోర్టు పొంది భారతీయురాలిగా చలా మణి అవుతున్న కేసులో అరెస్టయిన బంగ్లా యువతి పోలీసుల కళ్లుగప్పి పారిపోయిన ఉదంతం ఇది. వివరాలు ఇలావున్నాయి. బంగ్లాదేశ్‌లోని చి ట్టగాంగ్‌కు చెందిన రుబీనా ఇర్షాద్ షేక్ (25) కొంతకాలంగా భారత్‌లో అక్రమంగా వుండడంతో పాటు తప్పుడు పత్రాలతో పాస్ పోర్టు కూడా పొం దింది. ఈ కేసులో ఆగస్టు నెల ఏడవ తేదీన ఆమెను నవీ ముంబాయిలోని వషి పోలీసులు అరెస్టు చేశారు. ఐదు నెలల గర్భిణి అయిన రుబీనా షే క్‌కు అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ఈ నెల 11వ తేదీన బైకులాలోని మహిళా జైలు నుంచి ఎస్కార్ట్ పోలీసులు స్థానిక జెజె ఆసుపత్రికి తరలిం చారు. అక్కడ వైద్య పరీక్షలు చేశాక అడ్మిట్ చేశారు. కాగా గురువారం నాడు వైద్య పరీక్షలు జరుగుతున్న సమయంలో బంగ్లా యువతి మహిళా కా నిస్టేబుల్‌ను ఏ మార్చి, పక్కకు తోసివేసి ఆసుపత్రిలో వున్న రోగుల మధ్యలో దూరి తప్పించుకుంది. కాగా బంగ్లా యువతి తప్పించుకున్న విషయం కొంత సేపటి తరువాత తెలుసుకున్న ఎస్కార్టు పోలీసులు దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు. ఇదే సమయంలో ఎస్కార్టు పోలీసుల కళ్లుగప్పి పారిపోయిన బంగ్లా యువతి కోసం గాలింపు చేబట్టారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్కార్టు పోలీసులు ఇద్దరిని సస్పెండ్ చేశారు.

## ముంబయిలో వాసవి విహార్ టౌన్‌ప్లానింగ్ అధికారి అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ముంబాయిలోని వాసవి విహార్ టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరక్టర్‌గా పనిచేస్తున్న హైదరాబాద్‌కు చెందిన వై.ఎస్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ముంబాయిలో ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినందుకు ఎసిబి అధికారులు కేసు న మోదు చేసి అరెస్టు చేశారు. గతంలో ఆయనపై ఈడీ దాడులు జరిగాయి. ఈ సందర్భంగా ముంబయితోపాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసాలపై దాడులు నిర్వహించిన ఇడి అధికారులు పది కోట్ల రూపాయల నగదుతో పాటు 23 కోట్ల రూపాయల బంగారు నగలను గుర్తించి జప్తు చేశారు. తాజా ఘటన నేపథ్యంలో వై.ఎస్.రెడ్డి అక్రమాస్తులపై ఈడీ అధికారులు మరోసారి వివరాలు సేకరించారని తెలిసింది.

## బంజారా భూములను వారి అభివృద్ధికే ఉపయోగించాలి

### రాష్ట్రపతి, ప్రధానికి మాజీ మంత్రి రవీంద్రనాయక్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** దేశంలోని బంజారా భూములు, ఆస్తులను బంజారా జాతి అభివృద్ధికే ఉపయోగించాలని మాజీమంత్రి రవీంద్రనాయక్ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అఖిలభారత బంజారా మహాసేవా సంఘ్ అధ్యక్షులు విశ్లావత్ జగన్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై




లేఖను విడుదల చేస్తున్న రవీంద్రనాయక్, జగన్ నాయక్ తదితరులు

ప్రధాని, రాష్ట్రపతికి గవర్నర్‌ద్వారా పంపిచే లేఖను విడుదల చేశారు. ఈసందర్భంగా రవీంద్రనాయక్ మాట్లాడుతూ బంజారాలకు ఢిల్లీతోసహా అనేక రాష్ట్రాల్లో భూములు ఉన్నాయయన్నారు. కానీ అవిరోజురోజుకు అన్యాక్రాంతమై పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రాష్ట్రాలల్లో మైదానప్రాంత గిరిజనులకు చట్టసభల్లో ఎంఎల్ఏ,ఎంపి సీట్లు రిజర్వు చేయకపోవడం వల్ల అనేక మంది విద్యా,ఉద్యోగ అవకాశాలు కోల్పో తున్నారన్నారు.

అలాగే గిరిజనేతరులు, గిరిజనజాతి సర్టిఫికేట్లతో విశ్వ విద్యాలయాల్లో సీట్లు, ఉద్యోగాలు, బడ్జెట్ ,కాంట్రాక్టులు కొల్లగొడుతూ గిరిజ నులకు దక్కకుండా చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండారాష్ట్రాల్లో గిరిజనాభిద్ధి నిధులు పక్కదారి పడుతున్నాయని కావున ఆయా నిధుల వినియోగంలో గిరిజనులను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే గిరిజన నిరుద్యోగ యువతీ యవకులకు ట్రైనింగ్ ఇచ్చి రిజర్వ్ చేయబడి ఖాళీగా ఉన్న ఉద్యోగాలతో భర్తీ చేయాలని రవీంద్ర నాయక్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పలువురు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# క్షయ నిర్మూనలకు ప్రముఖుల భాగస్వామ్యం

### దేశంలోనే ఆదర్శ జిల్లాగా వికారాబాద్

### రాష్ట్ర సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు వివిధ రంగాల ప్రముఖులను భాగస్వామ్యం చేయాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సూచించారు. టీబీ చికిత్సకు తగిన ఔషధాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్వచ్ఛమైన వాతావరణానికి కేంద్రమైన వికారాబాద్‌ను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొం దించాలని ఆదేశించారు.

శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిహిల్స్‌లో జరిగిన రాష్ట్రస్థాయి టీబీ అండ్ ఛెస్ట్ వ్యాధుల (టీజీటీసీసీవోఎన్-2025) మూడో సదస్సుకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎంపి విశ్వేశ్వరరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి హాజరయ్యారు.

గవర్నర్ మాట్లాడుతూ టీబీకి ఇప్పుడు ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. అంతేకాకుండా ప్రభు త్వ ఆరోగ్య కేంద్రాలలోనూ చికిత్సకు మందులు ఉన్నాయని చెప్పారు. గతంలో



శనివారం జరిగిన రాష్ట్ర సదస్సులో పోస్టర్ ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తదితరులు.

అనంతగిరి, మదన్‌పల్లి, మం గళగిరి టీబీ శానిటోరియాలకు రోగులు వెళ్లేవారని గుర్తుచేశారు. ఎత్తైన కొండల్లో మంచి వాతావరణం ఉన్నందున 'అనంతగిరికా హవా లాఖోం మరీజోంకా దవా' అని పిలిచేవారని తెలిపారు.

అనంతగిరిలో 417 పడకలలో క్షయ రోగులకు చికిత్స ఇచ్చేవారని చెప్పారు. టీబీపై ప్రజలకు మరింత అవగాహన కల్పంచేందుకు ప్రముఖ రంగాలలో అవార్డుగ్రహీతలను భాగస్వా ములను చేయాలన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ జిల్లాల టీబీ నిర్మూలన అధికారులు డాక్టర్ మల్లికార్జున (మహబూబ్‌నగర్), డాక్టర్ రాజు (జోగులాంబ గద్వాల్), డాక్టర్ సుమలత (ఆదిలాబాద్), డాక్టర్ పుల్లారెడ్డిలకు బంగారు పతకాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. సదస్సులో టీబీ నిర్మూలన అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ప్రసాద్, దీనదయాళ్ బాగ్, డాక్టర్ నరేందర్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరాన్ని అవమానపరిచేలా ప్రధాని మోడీ ప్రసంగం

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోడీ స్వాతంత్ర్య పోరాటాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడారని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ మండిపడ్డారు. స్వాతంత్ర దినోత్సవాన్ని దేశమంతా పండగ వాతావరణంలో ఉత్సవాలు చేసికొంటుంటే .. అదే ఆగస్టు 15న ప్రధాని మోడీ ఢిల్లీ ఎర్రకోట నుండి స్వాతంత్ర పోరాటాన్ని అవమాన పరిచేవిధంగా.. స్వతంత్రపోరాటంలో అసువులుబాసిన అమర వీరులకు ద్రోహం చేసేవిధంగా మాట్లాడడం భారత ప్రజలను అవమానపరచడమేనన్నారు. 1925 లో సిపిఐ, ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. ఆనాటినుండి బ్రిటిష్ పాలనకు వ్యతి రేకంగా సిపిఐ, ఇతర దేశభక్తులందరు ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొన్నారని... తుపాకీగుండ్లకు బలయ్యారని తెలిపారు.

తూటాలకు, లాఠీలకు ఎదురొడ్డారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ చరిత్రలో ఏక్కడయినా పాల్గొన్నారా? లాఠీలకు తూటాలకు గురయ్యారా? అలా ఉండి ఉంటే ఒక పేరయినా చెప్పగలరా? అని నారాయణ ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ నాయకుడు సావర్కర్ పాల్గొని అరెస్ట్ అయి అండమాన్ జైలులోనుండి బ్రిటిష్ పాలనకు లొంగి క్షమాపణ చెప్పి బయటికి వచ్చి.. ఆర్ఎస్ఎస్ వాళ్ళని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో పాల్గినవద్దని ఆదేశించడం వాస్తవం కదా? అన్నారు. అటువంటి చరిత్రకలిగిన ఆర్ఎస్ఎస్‌ను పొగడడం అంటే అంతకన్నా మించిన దేశద్రోహం యింకొకటి ఉంటుందా? అని ప్రశ్నించారు. చారిత్రాత్మక ఎర్రకోటకు అవమానం కాదా? ప్రధాని మోడీని దేశభక్తులు క్షమించరుగాక క్షమించరని నారాయణ మండిపడ్డారు.

## అసంఘటిత కార్మికుల సంక్షేమమే రాహుల్‌గాంధీ ప్రధాన లక్ష్యం

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్



శనివారం గాంధీభవన్‌లో అఖిల భాతర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** అసంఘటిత కార్మికుల సంక్షేమం రాహుల్‌గాంధీ ప్రధాన లక్ష్యంగా తన ఎజెండాలో పెట్టుకొన్నారని దేశం లో అన్ని వార్గాలకు సామాజిక,ఆర్థిక న్యాయం కలిగించే దిశగా ఆర్థిక విధానాలు ఆచరించేది కేవలం కాంగ్రెస్‌పార్టీ మాత్రమే అని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మ హేష్‌కుమార్‌గౌడ్ అన్నా రు. శనివారం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అఖిల భాతర అసంఘటిత కార్మి కుల, ఉద్యోగుల సమా వేశానికి మహేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ దేశంలోని అన్నీ రకాల ప్రజలను, కార్మికులను ఆదుకోవాలని రాహుల్ గాంధీ బలమైన ఆలోచ నతో కార్యాచరణ రూపొం దించుకొన్నారని ఆయన వివరించారు. అసం ఘటిత కార్మికులు అత్యంత శ్రమ పడుతారు,కానీ సరియైన గుర్తింపు ఉండదు. అసంఘటిత కార్మికుల శ్రమ తగ్గ ఆదాయం పొందలేకపోతున్నారని ఆవేదన చెందారు.

అణగారిన వెనుకబడిన తరగతులకు సామాజిక వర్గాలకు చెందిన వారే ఈ రంగంలో ఉంటారని అన్నారు. ఆర్థికంగా బలహీనమైన కార్మికులు ఎవరైనా ఉన్నా రంటే అది అసంఘటిత కార్మికులే అని ఆయన చెప్పారు.తెలంగాణలో ఈ కార్మికుల సంక్షేమం కోసం సిఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని తెలిపారు. గతంలోనే అసంఘటిత కార్మికుల సాదక బాదలు విన్నామని ఆయన అన్నారు. కార్మికులందరూ కాంగ్రెస్ విధానాలు ఆయా వర్గాలకు చేరవేసేందుకు కష్టపడండి మిమ్మల్ని గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన చెప్పారు.మీ శ్రేయస్సు కోసం పార్టీ పరంగా సిఎంతో చర్చిస్తామని తెలిపారు.

త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డితో అసంఘటిత కార్మికుల సమావేశం ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో కెకెసి నేషనల్ చైర్మన్ ఉదిత్‌దిత్‌రాజు, ఏఐసీసీ మెంబర్ జెట్టి కుసుమకుమార్, కేకేసి నేషనల్ వైస్‌చైర్మన్ షేక్ ఇబ్రహీం, మాన కొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, కౌశల్ సమీర్ (చైర్మన్) రాములు నాయక్, ఇంచార్జి ఎస్. జగదీశ్వర్‌రావు పాల్గొన్నారు.

## అసలు అనుకొని గిల్టు నగల దోపిడీ!

### మొత్తం 10 కిలోల వెండి ఆభరణాలు చోరీ

### చందానగర్ 'ఖజానా' దోపిడీ చేసిన ఇద్దరి అరెస్టు

### 900 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 16, ప్రభాతవార్త:** చందానగర్ ఖజానా జ్యువెల్లర్స్ దోపిడీ కేసులో ఓ ఆసక్తికర విషయం వెలుగు చూసింది. దుండగులు దోపిడీ సమయంలో బంగారు ఆభరణాలు అను కొని డిస్‌ప్లేలో ఉంచిన బంగారు పూతతో ఉన్న వెండి ఆభరణాలను చోరీ చేశారు. చందా నగర్ ఖజానా జ్యువెల్లర్స్ దోపిడీ అనంతరం నిందితుల కోసం ప్రత్యేక బ ృందాలతో గాలింపు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు ఈ ముఠాలోని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. దోపిడీకి పాల్పడింది బీహార్ గ్యాంగ్‌గా తేల్చిన పోలీసులు పరారీలో ఉన్న మరో ఐదుగురు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈమేరకు ఈ కేసుకు సంబం ధించిన వివరాలను మాదాపూర్ డిసిపి వినీత్ శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు.

చందానగర్‌లోని ఖజానా జ్యుయెల్లర్స్‌లో ఈనెల 12న ఉదయం ఆరుగురు దుండగులు ముఖాలకు మాస్కులు ధరించి, పిస్తోళ్లు, ఆయుదాలతో ప్రవే శించి దోపిడీకి పాల్పడ్డారు. అప్పుడే షోరూమ్ తెరువగా, షోరూమ్ మేనేజర్ లాకర్ తాళాలు మర్చిపోవడంతో అతను ఇంటికి వెళ్లాడు. అదే సమయంలో షోరూమ్‌లోకి ప్రవేశించిన దుండ గులు లాకర్ తాళాల కోసం డిప్యూటీ మేనేజర్ సతీష్‌కుమార్ మీద కాల్పులు జరిపి అక్కడ ఉన్న 10కిలోల వెండి ఆభరణాలను చోరీ చేసి ద్విచక్ర వాహనాల మీద పారిపోయారు. ఈ దోపిడీపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం 10ప్రత్యేక బ ృందాలతో గాలింపు చేపట్టారు. కాగా దోపిడీకి పాల్పడింది బీహార్ గ్యాంగ్‌గా పోలీసులు గుర్తించారు. బీహార్ రాష్ట్రం శరణ్ జిల్లాకు చెందిన అశిష్‌కుమార్ సింగ్(22) రెండేళ్ల క్రితం నగరానికి వచ్చి జీడిమెట్లలో నివాసం ఉంటూ పలు పనులు చేస్తున్నాడు. ఇదే ప్రాంతానికి చెందిన దీపక్ కుమార్ సాహు(22) నగరానికి వచ్చి నాకక్‌రాం గూడలో నివాసం ఉంటు న్నాడు. కాగా వీరు నగరంలో భారీ దోపిడీ కోసం పథకం వేసి బీహార్‌లో ఉన్న వారి సన్నిహితులతో చర్చిం చారు. గతనెల 5గురు నిందిదులు నగరానికి



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ డిసిపి వినీత్

రాగా, జీడిమెట్ల ఆస్బేస్టాస్ కాలనీలో దీపక్ ఓ గది తీసుకొని అందులో ఉం చాడు. అనంతరం జగద్గిరి గుట్టలో ఎ1 మోటార్స్‌లో రెండు ద్విచక్ర వాహా నాలను కొనుగోలు చేశారు. దోపిడీ కోసం 10 రోజులపాటు రెక్కీ నిర్వ హించి చందానగర్ ఖజానా జ్యుయెల్లర్స్‌ను ఎంచుకున్నారు. చందా నగర్ నుంచి నగరం దాటడం సులభమని, దోడిపీలో భారీ ఎత్తున చోరీ చేయవచ్చని భావించారు. వీరి పథకంలో భాగంగా దీపక్ వీరికి సహాయం చేయగా, అశిష్‌కుమార్‌తో పాటు మరో 5గురు కలిసి 12వ తేదీన ఖజానా జ్యూవెల్లర్స్‌లో దోపిడీకి పాల్పడ్డారు. అనంతరం ద్విచక్రవాహనాల మీద నగరం దాటి అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు పారిపోయారు. దోపిడీ అనంతరం నిందితుల కోసం వేట ప్రారంభించిన పోలీసులు మొదట అశిష్‌కుమార్‌ను అరెస్టు చేయగా, అతని సమాచారంతో దోపిడీకి సహకరించిన దీపక్‌ను సైతం అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి దోపిడీ చేసిన 900 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా నిందితుల మీద బీహార్‌లో దోపిడీ కేసులు ఉన్నాయని డిసిపి తెలిపారు. ప్రధాన నిందితుడి మీద ఓ మర్డర్, 2 హత్యాయత్నాలు, దోపిడీ కేసులు ఉన్నాయన్నారు. పరారీలో ఉన్న మిగిలిన ఐదుగురి కోసం గాలింపు చేపడుతున్నామని తెలిపారు. ఈమేరకు దొరికిన ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఈఒడబ్ల్యు డిసిపి ముత్యంరెడ్డి, సిసిఎస్ అడిషనల్ డిసిపి రాంకుమార్, ఎసిపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II,
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
O. A. No. 440 OF 2025

BETWEEN:
IDFC FIRST BANK LTD ....Applicant
AND
M/s. MYTHRI TECHNO SOLUTIONS PRIVATE LIMITED & OTHERS ....Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To
1. M/S. MYTHRI TECHNO SOLUTIONS PRIVATE LIMITED, C/O. 8 3 677 25 SRI KRISHNA DEVARAYA NAGAR, OPP RBI QUARTERS, YOUSUFGUDA YELLAREDDY GUDA, HYDERABAD – 500073. .... Defendants

Please take the Summons in the above O.A. No. 440 OF 2025 filed by the applicant for recovery of money of **Rs. 24,64,924.96 Ps/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vartha Telugu Daily" and posted the matter in **16-09-2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i. To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii. To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number serial number 3A of the original application;
iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and /or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 16-09-2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.

Take notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 8th Day of AUG, 2025.

SEAL

(BY ORDER OF THE TRIBUNAL)
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II,
HYDERABAD.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II,
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
O. A. No. 441 OF 2025

BETWEEN:
IDFC FIRST BANK LTD ....Applicant
AND
MR. KOMMU RAMBABU & ANOTHER ....Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To
Mr. KOMMU RAMBABU, 8 3 325 YELLAREDDY, AMEERPET HYDERABAD, NEAR BY KRISHNAAPARTMENT, TELANGANA HYDERABAD – 500073.
ALSO AT: KOMMU RAMBABU, PLOT NO 4 KSR ANAND, NAGAR SAI RAM NAGAR COLONY BEERAMGUDA RAMACHANDRAPURAM SANGAREDDY DIST T S BESIDE BACHPAN SCHOOL HYDERABAD TELANGANA 502032. ..... Defendants

Please take the Summons in the above O.A. No. 441 OF 2025 filed by the applicant for recovery of money of **Rs. 30,13,125.91 Ps/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vartha Telugu Daily" and posted the matter in **16-09-2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

I. To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii. To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number serial number 3A of the original application;
iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and /or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 16-09-2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.

Take notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 8th Day of AUG, 2025.

SEAL

(BY ORDER OF THE TRIBUNAL)
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II,
HYDERABAD.

Form No. IV
(See sub-rule (2A) of rule 5)

SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB-RULE (2A) OF RULE 5 OF THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES,1993
BEFORE DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD -II
1 ST FLOOR, Triveni Complex, Hyderabad 500001
Case No: O.A No. 599 OF 2025
M/s. Indusind Bank Limited
Vs.
M/s. Mahalaxmi Medical Agencies and Others

To,
1. M/s. Mahalaxmi Medical Agencies Represented by its Partner Sri Videm Rushikesh, H.No.16-11-511/D/77, Shalivahana Nagar Colony, Moosarambagh, Hyderabad-500036., Defendant No.1
2. Mr. Videm Rushikesh, S/o. late Videm Kailasam, aged 56 years, Occ: Business, R/o. H.No.16-11-511/D/77, Shalivahana Nagar Colony, Moosarambagh, Hyderabad-500036., Defendant No.2
3. Mr. Videm Bhaskar, S/o late Videm Kailasam, aged 60 years, Occ: Business, H. No.16-11-511/D/77, Shalivahana Nagar Colony, Moosarambagh, Hyderabad-500036 .....Defendant No.4
4. Mrs. Videm Rupa, D/o. Ramulu Pulgam, aged 49 years, Occ: Business .H.No.16-11-511/D/77,) Shalivahana Nagar Colony, Moosarambagh, Hyderabad-500036 ......Defendant No.5
5. Mr. Videm Dinesh, S/o. Videm Rushikesh, aged 30 years, Occ: Business H.No.16-11-511/13/77, Shalivahana Nagar Colony, Moosarambagh, Hyderabad-500036 .. Defendant No.6

Whereas, OA No.599/2025 was listed before Hon'ble Registrar on 13-08-2025 Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 1,78,03,286.64ps (Rupees One Crores Seventy Eight Lakhs Three Thousand Two Hundred and Eighty Six and Sixty Four paisa only) In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceed realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds may in the amount maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Hon'ble Debts Recovery Tribunal -II, Hyderabad on 19-09-2025 at 10.30A.M failing which the application shall be heard and decided in your absence.
Give under my hand and seal of the Tribunal on this the 13th day of August,2025.

By Order of the Tribunal
Registrar
Debts Recovery Tribunal-II, Hyderabad

## ప్రభుత్వ కాలేజీల్లో చేరినా.. స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ రాదు!

### దోస్త్ స్పాట్ అడ్మిషన్లపై స్పష్టత ఇచ్చిన అధికారులు

### మొదటిసారిగా ప్రభుత్వ కాలేజీలకు స్పాట్‌లో అవకాశం... అయినా స్కాలర్‌షిప్ లేదు

### స్పాట్‌లో ప్రభుత్వ కాలేజీల్లో చేరేది 1,000 లోపే అంటున్న సంఘాలు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చేరినా స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్ మెంట్ రాదు. అదేంటీ ప్రభుత్వ కాలేజీల్లో చేరితే స్కాలర్ షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ రాకపోవడమేంటీ? అనుకుంటున్నారా? మీరు చదివింది కరెక్టే. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్లలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు పొందిన విద్యార్థులు స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్ మెంట్‌కు అర్హులు కాదని పేర్కొంటూ దోస్ట్ కన్వీనర్ గురువారం ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు స్పాట్ అడ్మిషన్లను ప్రైవేటు కాలేజీలతోపాటు ప్రభుత్వ కాలేజీల్లోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చేరడానికి అవకాశం కల్పించేవారు. స్పాట్‌లో అడ్మిషన్లు పొందిన వారు స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌కి అర్హులు కారని ప్రకటించారు. 2016 నుంచి దోస్త్‌ను అమలు చేస్తున్నప్పటికీ గత రెండు, మూడేళ్లుగా స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పిస్తున్నారు. అయితే గత ఏడాది వరకు కూడా ప్రభుత్వ కాలేజీలకు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఇవ్వలేదు. కానీ ఈ ఏడాది నుంచి ప్రభుత్వ కాలేజీల్లో కూడా స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పిస్తూ దోస్త్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అందుకు కారణం.. పేరున్న నిజాం కాలేజీ, కోఠి ఉమెన్స్‌తోపాటు జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కాలేజీల్లో కాలేజీల్లో సీట్లు మిగులుతున్నాయని.. స్పాట్‌లో అవకాశం కల్పిస్తే మరికొన్ని సీట్లు భర్తీ అవుతాయని భావించిన అధికారులు స్పాట్‌కి అవకాశం కల్పించారు. అయితే స్పాట్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లు పొందిన వారు స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌కి అర్హులు కాదని ప్రకటించింది. వాస్తవానికి స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 1000 మందికి మించి చేరని అధ్యాపక సంఘాలతోపాటు, విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. 1000 మంది విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లలో చేరితే వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ కేవలం రూ. 3 కోట్లకు మించదు. కానీ ప్రభుత్వ కాలేజీల్లో చేరే విద్యార్థులందరూ కూడా పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు. ప్రైవేటులో ఫీజులు చెల్లించుకోలేని వారే ఉంటారు. కాబట్టి ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్ల ద్వారా అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం సంక్షేమ పథకాలకు వేల కోట్లను ఖర్చు చేస్తుందని.. అటువంటి వాటిలో కేవలం రూ. 3 కోట్లు పెద్ద మొత్తం కాదని.. కాబట్టి స్పాట్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను ఇవ్వాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో దోస్త్ స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు కంటే ముందు వరకు 1,43,691 మంది డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందారు. వారిలో 119 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 17,448 మంది చేరగా.. 34 ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కాలేజీల్లో 23,284 మంది చేరారు.

కృష్ణానది పరివాహక ప్రాంతంలో ప్రాజెక్టులు జళకళను సంతరించుకొన్నాయి. శ్రీశైలంకు 721 టిఎంసిల వరద నీరు వచ్చి చేరింది. గోదావరి నదిపరివాహక ప్రాంతంలో ఎగువన ప్రాజెక్టులు నీరు అరకొరగా చేరుతుండటంతో వెలవెలపోతున్నాయి. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఇప్పటి వరకు 40.61 టిఎంసిలు శ్రీపాద ఎల్లంపల్లికి 11.02 టిఎంసిలు ఎగువ నుంచి వరద వచ్చింది. గత ఏడాది ఆలమట్టి ప్రాజెక్టు ఆలస్యంగా నిండినా ప్రస్తుతం గరిష్ఠ నీటి నిల్వసామర్థ్యంకంటే రెండు టిఎంసిలు మాత్రమే తక్కువగా ఉన్నాయి. 127.84టిఎంసిల నీరు అందులో ఉంది. జూరాల నుంచి ఈ యేడు 486 టిఎంసిల నీరు వరద రూపంలో కిందికి పోయింది. జూరాలలో ప్రస్తుతం 7.69



టిఎంసిల నీరు ఉంది. తుంగభద్రలో 80 టిఎంసిల నీరు నిల్వఉంది. శ్రీశైలంలో 199.27 టిఎంసిలు నీరు నిలిచి ఉంది. నాగార్జున సాగర్‌లో 307టిఎంసిల నీరు ప్రస్తుతం ఉంది. వార్షకాలం ఆరంభం నుంచి ఎన్ఎస్‌పి జలాశయంలోకి 397 టిఎంసిల నీరు వరద రూపంలో వచ్చిచేరింది. ఎస్సారెస్పీలో 45 టిఎంసిలు, ఎల్ఎండిలో 7.08టిఎంసిలు, మిడ్‌మానేరు లో 8టిఎంసిలు, కడెంలో 3.5 టిఎంసిలు, శ్రీపాద ఎల్లంపల్లిలో 15 టిఎంసిలునీరు ఉంది. ప్రాణహితకు దిగువ నుంచి గోదావరి ఉప్పొంగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి జలకళ సంతరించుకొంది.

# మనిషి కారణంగా మర్లబడుతున్న ప్రకృతి

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

చిటపట చినుకులు పడుతూ ఉంటే.. చెప్పలేని ఆహాయి అంటూ ఉత్సాహంగా పాడుకొనే రోజులు పోయి కారుమబ్బులు కమ్ముతు ఉంటే ప్రజలు భయాందోళన చెందాల్సిన పాడురోజులు వచ్చిపడ్డాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి పేరుతో ప్రకృతి విధ్వంసం చేస్తుండటంతో ఉష్ణోగ్రత పెరిగిపోయి వాతావరణ మార్పులతో ధృవాలవద్ద మంచు కరిగిపోతుంది. ప్రకృతి సమతుల్యత దెబ్బతినడంతో భూకంపాలు, కుంభవృష్టి, తుఫానులు, వరదలు వంటివి తరుచూ తలెత్తుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాల కారణంగా భారత దేశంలో ఏటా 70వేల కోట్ల ఆర్థిక నష్టం సంభవిస్తోంది. గడచిన రెండు దశాబ్దాలలో 12లక్షల కోట్ల రూపాయలమేరకు భారత్‌లో సంపద ప్రకృతి కన్నెర చేయడంతో కోల్పోయాం. నైరుతి రుతుపవనాలతో ఆగస్టు 15వరకు దేశంలో సగటు వర్షపాతం 579.11 ఎం.ఎం నమోదు కావాల్సి ఉండగా, 581.66 ఎం.ఎం. వర్షం కురిసింది. దేశంలో అనేక ప్రాంతాల్లో ఒకేతీరుగా వర్షాలు పడలేదు. దేశరాజధాని ఢిల్లీలో భారీ వర్షాలు పడుతున్నాయి. సంవత్సరంలో పడాల్సిన వర్షం కొద్ది గంటల్లో కురిసి ప్రజా జీవనం అతలాకుతలం చేస్తోన్నది. వార్షిక సగటు వర్షపాతాన్ని గురువారం నాటికే ఢిల్లీలో అధిగమించి 818.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది వార్షిక సగటు 774.4 మిల్లీమీటర్ల కంటే అధికం. ఇంకా నాలుగు నెలలు వర్షాలు కురువాల్సి ఉంది. అదే క్రమంలో దేశంలో 13 రాష్ట్రాలలో దుర్భిక్ష పరిస్థితులున్నాయి. అత్యధిక భారీ వర్షపాతం నమోదైన రాష్ట్రాల్లో కూడా అత్యంత తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాలు ఉన్నాయి. జమ్ము కాశ్మీర్‌లో సాధారణ వర్షపాతం నమోదైనా కొద్ది క్షణాలలో జమ్మూ కశ్మీర్ కొండల్లో క్లౌడ్ బరస్ట్ బీభత్సం సృష్టించింది. మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులపై విరుచుకుపడింది. ఒక్కసారిగా వచ్చిపడిన ఆకస్మిక వరదతో 46 మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. చనిపోయిన వారిలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు. 167 మందిని సహాయక బృందాలు రక్షించాయి. అయితే వారిలో 38 మంది పరిస్థితి విషమంగా ఉంది. మరణాల సంఖ్య పన్నెండు వందలకుపైగా పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఎగువ ప్రదేశాల్లో అకస్మాత్తుగా కుంభవృష్టి కురవడంతో వరద వెల్లువెత్తి పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపేశారు. కిస్తావాడ్‌లో సహాయక చర్యలు ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకోవడానికి ప్రతికూల



వాతావరణం అడ్డుపడుతూనే ఉంది. హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్ కోసం అతి కష్టంగా ప్రమాద స్థలం వరకు చేరుకోగలిగారు. హిమాచల్ ప్రదేశ్‌లోను భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారంఅతిభారీ వర్షాలు చోటుచేసుకున్నాయి. సిమ్లా, లాహోల్‌స్పితి ప్రాంతాల్లో పలు నిర్మాణాలు కొట్టుకుపోయాయి. వరద కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో 472 రహదారులను మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దక్షిణభారత దేశంలో కూడా పరిస్థితి ఇంచుమించు అలాగే ఉంది. తెలుగు రాష్ట్రాలలో గతవారం రోజులుగా కురుస్తున్న వర్షం కొన్ని జిల్లాలకు మోదం కలిగిస్తే మరికొన్ని జిల్లాలకు ఖేదం కలిగిస్తోంది. తెలంగాణలో నిజామాబాద్ కరీంనగర్, ఆంధ్రప్రదేశ్‌లో అనంతపూర్, కర్నూల్, ప్రకాశం జిల్లా రైతాంగానికి ఆనందం కలిగిస్తే, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లా రైతాంగాన్ని, తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, కొమురంభీం, ములుగు,నల్లగొండ జిల్లాలో రైతాంగానికి పంటలు మునిగి ఖేదం కలిగించింది. భారీ వర్షాల కారణంగా ఉమ్మడి గుంటూరు జిల్లా చాలావరకు పొలాలు ఇంకా ముంపులోనే ఉన్నాయి. పంటవేసి 30నుంచి 40 రోజులే కావడంతో లేత దశలో ఉండగానే వరద ముంచె త్తింది. పశ్చిమ డెల్టాలో వరి చేల నుంచి నీరు లాగకపోతే నష్టం తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెద పద్ధతిలో సాగు చేసిన వరికి ఎకరాకు రూ.10 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ఇటీవలే తొలిదశ ఎరువులు చల్లారు. ప్రస్తుతం చేలల్లో ఉన్న నీటిని బయటకు పం పేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఉండడంతో పొలాల నుంచి నీరు నెమ్మదిగా కదులుతోంది. మరోవైపు ఎగువ నుంచి వర్షపునీరు పోటెత్తుతోంది. జిల్లావ్యాప్తంగా 24వేల హెక్టార్లలో వరి ముంపునకు గురైంది. నష్ట తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా. వర్షాలు పూర్తిగా తగ్గాక వ్యవసాయశాఖ పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తుంది. వాగులు వరద నీటితో పోటెత్తుతున్నాయి. ఇవి చాలా చోట్ల కుచించుకుపోవడంతో ప్రవాహం వేగంగా ముందుకు సాగడం లేదు. కొన్ని చోట్ల నీరు వెనక్కి తన్ని పొలాల మీదకొస్తోంది. మెట్ట ప్రాంతంలో పత్తి, మినుము దెబ్బతిన్నాయి. మేడికొండూరు, పిరంగిపురం, ప్రత్తిపాడు, పెదనందిపాడు, తాడికొండ మండలాల్లో వాగుల వెంబడి ఉన్న పత్తిమొక్కలు కొట్టుకుపోయాయి. వర్షం ఇంతటితో ఆగితే కొంత నష్టంతో బయటపడతామని, లేకుంటే పంట చాలావరకు దెబ్బతింటుందని రైతులు వాపో తున్నారు. అల్పపీడన ప్రభావంతో కురిసిన కుండపోత వర్షా నికి ఉభయ గోదావరి జిల్లాలోని పల్లపుప్రాంతాల్లో వరిచేలు జలదిగ్బంధంలో చిక్కాయి. మట్టిపూడికతో పాటు తూడుగుర్రపుడెక్క ఇతర వ్యర్థాలతో నిండిపోయిన డ్రెయిన్లల్లో మురు గునీరు సాఫీగా ముందుకెళ్లని పరిస్థితులున్నాయి. పంటలపై ఈ ప్రభావం ఎక్కువగా పడింది. గురువారం ఉదయం పొడి వాతావరణం ఏర్పడటంతో రైతులు పొలం బాట పట్టారు. అత్తిలి మండలం తిరుపతిపురం, వరిమేడు ప్రాంతాల్లో వరి చేలు నీటమునిగినాయి. వర్షంపడితే తెలుగు రాష్ట్రాలలో నగరాలు, పట్టణాలు నదులను తలపిస్తున్నాయి. హైదరాబాద్‌లో చినుకపడితే చాలు నగరం నదిగా మారుతోంది. గతవారం రోజులుగా నగరప్రజలు నరకం చూస్తున్నారు. తెలంగాణలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజా మాబాద్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షం కురుస్తుండటంతో జనజీవనం అతలాకుతలం అవుతోంది. తెలంగాణలో నైరుతి రుతుపవనకాలంలో 42 సగటు వర్షపురోజులు నమోదైనాయి. మంచిర్యాల, పెద్దపల్లి, నిర్మల్, జగిత్యాల జిల్లాలో ఇంకా లోటు వర్షపాతంతో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. హిమాయత్ సాగర్‌గేట్లు ఎత్తడంతో మూసీనది ఉగ్రరూపం దాల్చుతోంది. గురువారం ఉదయం నుంచి సాయంత్రానికి నదిలో రెండు నుంచిమూడు అడుగుల మేరప్రవాహం పెరిగింది. నది పొడ వునా ఉన్న కిస్మత్‌పురా, మూసారాంబాగ్ తదితర కాజ్వేలు నీట మునిగాయి. ఉధృతి పెరుగుతుండటంతో కాజ్వేలను మూసేశారు. చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మధ్య మూసీకి పక్కనున్న బస్తీలనూ వరద ముంచెత్తింది. చాదర్ ఘాట్ వంతెన పక్కనున్న దేవాలయంలోకి నీరు చేరింది. హైదర్‌నగర్ బ్రిడ్జి మునిగింది. పక్కనున్న రసూల్పుర, శంకర్నగర్, మూసానగర్ తదితర బస్తీల్లో రోడ్లపై అడుగు ఎత్తున వరద నిలిచింది. ముందస్తు చర్యల్లో భాగంగా స్థానికులందరినీ ఇళ్లు ఖాళీ చేయించారు. సమీప కాలనీల్లో పునరావాస కేంద్రాలను సిద్ధంచేశారు. 307 మందిని తరలించారు. ఇతరత్రా ప్రాంతాల్లోనూ ముంపుసమస్య మొదలవుతుండటంతో నదికి ఇరువైపులా ఉన్న చార్మినార్, ఖైరతాబాద్, ఎల్బీనగర్ జోన్లలో అప్రమత్తం చేశారు. ●

తమిళనాడు

# అందరిదీ ఒక దారి..

**ఎ.వి.వి ప్రసాద్**

సమయానుకూలంగా సొంత గొంతుక వినిపించడం, మిగిలినవారికంటె తాము అధికులుగా భావించడం తమిళులకు అలవాటే. ముఖ్యంగా ద్రవిడ పదానికి, ద్రవిడ వాదానికి తామే హక్కుదారుల మనుకుంటూ ఉంటారు కూడా. కేంద్రంతోను, అక్కడ అధికారంలో ఉన్న బిజెపి కూటమి ప్రభుత్వంతోను పొసగని ముఖ్యమంత్రి స్టాలిన్ గతవారం 'సొంత విద్యావిధానం' ప్రకటించడం దానిలోని భాగమే. కేంద్రం 2020లో ప్రకటించిన కొత్త విద్యావిధానాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న స్టాలిన్ తాజాగా ప్రకటించిన విధానాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే హిందీకి వ్యతిరేకంగా ఒక విధానం రూపొందించినట్లు కనిపిస్తుంది కానీ ఎటువంటి ప్రత్యేకతా దానిలో లేదనే అనిపిస్తుంది. నిజానికి హిందీ వ్యతిరేకత తమిళనాడుకు కొత్త విధానమేమీ కాదు. కొన్ని దశాబ్దాలుగా నడుస్తోంది. కేంద్రం ప్రకటించిన జాతీయ విద్యావిధానాన్ని (ఎన్ ఇపి) వ్యతిరేకించడమే స్టాలిన్ విధానంగా కనిపిస్తుంది గాని దానిలో ఎలాంటి కొత్తదనమూ లేదని కూడా అనిపిస్తుంది. త్రిభాషా విధానం తాము అనుసరించబోమనీ, ద్విభాషా విధానమే తమ మార్గమనీ స్టాలిన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంటూనే ఉన్నారు. డిఎంకె విధానం ఆది నుంచి అదే. హిందీని వ్యతిరేకించడం డిఎంకె విధానాల్లో ప్రధానమైనదిగా ఉంటోంది. ఒక్క డిఎంకెనే కాదు, ద్రవిడ పార్టీల విధానమే అది. ఎన్నికల్లో ఈ విధానానికి ఎక్కువ ఓట్లు పడతాయని భావించిన ద్రవిడ పార్టీలు ( అన్నా డిఎంకె సహా) ఈ ద్విభాషా విధానానికే ప్రాధాన్యత ఇస్తున్నాయి. అంటే మాతృభాష తమిళం, మరో భాషగా ఇంగ్లీషు. ఈ విధానంలో హిందీకి అధికారికంగా స్థానమే లేదు. హిందీ నేర్చుకున్నా, కార్యకలాపాలు ఆ భాషలో జరిపినా జాతీయ పార్టీల వలలో ప్రజలు పడతారని భావించడం అందుకు ఓ కారణమై ఉండవచ్చు. ఈ కొత్త విద్యావిధానం ముసాయిదా పాలసీని రూపొందించడానికి 2022లో రిటైర్డ్ జస్టిస్ మురుగేశన్ నాయకత్వంలో 14మంది సభ్యులతో ఒకప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ గత సంవత్సరమే తమ ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి సమర్పించింది. వాటిని పరిశీలించిన స్టాలిన్ సర్కార్ తాజాగా నూతన విద్యావిధానం ప్రకటించింది. మాతృభాషతో పాటు ఆంగ్లం, కృత్రిమ మేధ (ఎఐ), సైన్స్ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చేలా ఈ కొత్త విధానాన్ని రూపొందించారు. అంతేకాదు. నీట్ వంటి ప్రవేశ పరీక్షలను కూడా వ్యతిరేకిస్తున్న స్టాలిన్ ప్రభుత్వం కొత్త విధానంలో భాగంగా మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించింది. 11, 12 వ తరగతుల మార్కులతో ఆర్ట్స్, సైన్స్ వంటి కోర్సుల్లో యుజి ప్రవేశాలు కల్పించేలా కొత్త పాలసీలో ప్రతిపాదనలు చేశారు. విద్యను తిరిగి రాష్ట్ర జాబితాలోకి తీసుకురావాలన్నదే తమ విధానమని స్టాలిన్ తనయుడు, ఉప ముఖ్యమంత్రి అయిన ఉదయనిధి స్టాలిన్ ఈ సందర్భంగా ప్రకటించడం



స్టాలిన్

కూడా ముందు ముందు డిఎంకె ఎటువంటి వ్యూహం అనుసరించబోతున్నదో తెలియజేస్తోంది. వచ్చే సంవత్సరం అసెంబ్లీకి ఎన్నికలు జరగనుండడంతో 'సొంత' విధానాలు ప్రకటించడం, వాటి ద్వారా 'అదనపు ఓట్లు' ఆకర్షించాలనుకోవడం స్టాలిన్ వ్యూహమనుకోవచ్చు. తమిళనాడులో ఎన్ఇ పి ని అమలుచేయడానికి నిరాకరించడంతో రూ.2,200 కోట్ల నిధులను కేంద్రం వెనక్కి తీసుకొంటున్నదని ఆరోపిస్తూ స్టాలిన్ సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించారు. ఇటీవల పొరుగున ఉన్న మహారాష్ట్రలో కూడా ఇటువంటి ధోరణే కనిపించింది. ఎన్ ఇ పి, హిందీ బోధనను వ్యతిరేకిస్తూ విపక్షాలు ముఖ్యంగా శివసేన వర్గాలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరపడంతో అక్కడి బిజెపి కూటమి ప్రభుత్వం దిగివచ్చి 14 తరగతి విద్యార్థులకు హిందీని తప్పనిసరి చేయడాన్ని విరమించుకొంది. ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరేలు ఈ ఆందోళనల కారణంగా తిరిగి చేతులు కలపడం మరో ఆసక్తికర పరిణామం. అయితే అక్కడి ఆందోళనల నేపథ్యం వేరు. ప్రాథమిక స్థాయిలో హిందీని వద్దంటున్నారు కానీ ఆ భాషను పూర్తిగా వ్యతిరేకించడం లేదు. అందుకు కొన్ని రాజకీయ కారణాలు కనిపిస్తాయి. శివసేన ప్రాంతీయ పార్టీ అయినా జాతీయ పార్టీలతో కలిసి నడవడం అలవాటు చేసుకొంది. బిజెపి లేదా కాంగ్రెస్ ఏదో ఒక పార్టీతో చాలా కాలం నుంచి కలిసినడుస్తోంది. అందువల్ల ధైర్యం చేసిహిందీని పూర్తిగా వ్యతిరేకించలేకపోతోంది. ఫడ్నవిస్ ప్రభుత్వం విధిలేని స్థితిలో వెనక్కితగ్గింది. తమిళనాట స్టాలిన్ ప్రభుత్వానికి ఎదురులేదు కనుకహిందీని పూర్తిగా అన్నిస్థాయిల్లో వ్యతిరేకించే విధానాన్ని ప్రవేశపెట్టింది కానీ ఇది చాలావిమర్శలకు గురవుతోంది. హిందీ వ్యతిరేకతను కాంగ్రెస్ సమర్థించలేదుకానీ డిఎంకె కూటమిలో భాగస్వామి అయినందువల్ల నోరు మెదపలేకపోతోంది. విద్యను స్టేట్ లిస్ట్‌లోకి మార్చాలనేడిఎంకె డిమాండ్‌ను కూడా చాలామంది తప్పు పడుతున్నారు. తమకేదో అన్యాయం జరుగుతోందను కొని డిఎంకె చేస్తున్న డిమాండ్‌వల్ల ఇతర రాష్ట్రాలకు నష్టం జరిగే అవకాశం ఉంది. ద్విభాషా విధానంలో పేర్కొన్న'సామాజిక న్యాయం' కూడా హేతుబద్ధంగా లేదనే విమర్శ ఉంది. రాష్ట్రప్రభుత్వ విధానంలో హిందీ లేకపోయినా ఉత్తరాదికి వెళ్లాలనుకొనే వారికి హిందీ తప్పనిసరి అవసరంగానే కనిపిస్తుంది. ఆ కారణంగా ప్రాథమిక స్థాయి నుంచి ఆ భాషను నేర్చుకొనేవారు కూడా ఉంటారు. అటువంటప్పుడు భాషపై ఆంక్షలు విధించడం సమంజసమా?అనే ప్రశ్న ఉదయిస్తుంది. మాతృభాషను తప్పనిసరిగా నేర్చుకొంటూ ఒకజాతీయ, మరో అంతర్జాతీయ లేదా నచ్చిన మరో భాషను నేర్చుకొనే త్రిభాషా విధానాన్నే మెజారిటీరాష్ట్రాలు అనుసరిస్తున్నాయి. అయితే అందరిదీ ఒక దారి, ఉలిపికట్టెది మరోదారి అన్నట్లు తమిళనాడుప్రభుత్వం సొంత విధానం అనే ప్రత్యేక విధానం ప్రకటించింది. దాని ప్రభావం ఎంత ఉంటుంది, ఎలా ఉంటుందనేది ఎన్నికలే నిర్ణయిస్తాయి. ●

ఉక్రెయిన్

# చెదిరిన ఉక్రెయిన్ 'శాంతి' స్వప్నం!

**గన్ని మోహన్**

మూడున్నరేళ్లుగా సాగుతున్న యుద్ధకాండకు ముగింపు లభిస్తుందని ప్రపంచదేశాలన్నీ అంచనా వేసాయి. ఐరోపాలోని అతి చిన్న దేశంగా ఉన్నఉక్రెయిన్ కూడా తమ దేశానికి మంచిరోజులు వస్తున్నాయని మురిసిపోయింది. అయితే ఎలాంటి డీల్ లేకుండానే ముగిసిన అగ్రరాజ్యాల అధినేతల భేటీతో శాంతిచర్చలకు విఘాతం కలిగిందనే భావించాలి. అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య జరిగిన చర్చలు అసంపూర్తిగానే ముగియడంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ కలలుకంటున్న శాంతిఒప్పందం చెదిరిపోయిందనే చెప్పాలి. రష్యా ఆక్రమించుకున్న క్రిమియా, డోనెట్స్క్ ఒబ్లాస్ట్, లుహాన్స్క్ ఒబ్లాస్ట్, తాజాగా యుద్ధంలో స్వాధీనం చేసుకున్న ఝపోరిజియా, ఖెర్సన్ ఒబ్లాస్ట్‌ప్రాంతాలను తమకే అప్పగించాలంటున్న రష్యా డిమాండ్లు ఎంత మాత్రం ఆమోదయోగ్యంగా లేవు. అలాగే ఉక్రెయిన్‌కు నాటోసభ్యత్వం ఇవ్వకూడదని, ఐరోపా, నాటోదేశాల సైనిక ఆయుధ సాయం వెంటనే నిలిపివేయాలంటూ ట్రంప్ ముందు పెట్టిన డిమాండ్లు ఉక్రెయిన్‌కు సుతరాము ఇష్టంలేదు. తమ దేశ సార్వభౌమత్వానికి భంగం వాటిల్లే ఎలాంటిచర్యలనైనా వ్యతిరేకిస్తామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టత ఇచ్చారు. ఆయనకు ఐరోపాదేశాలు కూడా సంపూర్ణమద్దతు ఇచ్చాయి. అందుకే అలాస్కా చర్చలు అసంపూర్తిగానే ముగిసాయి. ఒకవిధంగా చూస్తే ఈచర్చల్లో మొదటి విడత ట్రంప్ కంటే పుతిన్ సఫలీకృతం అయినట్లు కనిపిస్తోంది. మరోసారి చర్చలు మాస్కోలు ఉంటాయని ప్రకటించిన పుతిన్ శాంతిఒప్పందానికి తాను వ్యతిరేకం కాదని, కొన్ని షరతులకు లోబడి మాత్రమే ఉంటుందని ప్రకటించడం చూస్తే సాగదీత ధోరణి కనిపిస్తోంది. ఉక్రెయిన్ రష్యామధ్య యుద్ధవిరమణ జరిగి శాంతి ఒప్పందం జరిగితే నోబెల్ శాంతి పురస్కారం తనకే దక్కుతుందన్న ట్రంప్‌ఆకాంక్షలకు కూడా పుతిన్ బ్రేకులు వేసినట్లయింది. ఇక చర్చలపరంగా చూస్తే ఏం జరిగిందన్నది ఇరువురు నేతలు బయటికి వెల్లడించలేదు. అంతాసవ్యంగా జరిగిందని మాత్రమే చెప్పుకున్నారు. ఒకరినొకరు పొగుడుకోవడం మినహా చర్చల్లో ఒరిగిందేమీ లేదన్నది నగ్నసత్యం. పుతిన్‌ను దారికితెచ్చుకోవాలని ట్రంప్ అలాస్కాలో రెడ్‌కార్పెట్ వేసి చప్పట్లతో ఆహ్వానించి తానే చర్చల వేదికపైకిస్వయంగా తోడ్కొని వెళ్లడం. అదికూడా ఎవ్వరికీ అనుమతి లేని తన సొంత బీస్ట్ వాహనంలోనే పుతిన్‌ను తీసుకెళ్లడం వంటిఅంశాలు చర్చలు కొలిక్కివస్తాయన్న ఆశలు పెంచాయి. మూడున్నరేళ్లుగా ఉక్రెయిన్‌పై సాగుతున్న నరమేధం అంతం కావాలంటే రష్యాఅధ్యక్షుడిపై ఒత్తిడినిపెంచాలని చెపుతూ వచ్చిన ట్రంప్ చర్చలకు ముందువరకూ శాంతి ఒప్పందానికి రాకుంటే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయన్న హెచ్చరికలు కూడా ట్రంప్ చేసారు. తీరా చర్చలు ముగిసిన తర్వాత ట్రంప్ ధోరణి చూస్తుంటే కొంత మేర అసంతృప్తికి గురైనట్లే ఉంది. ఉక్రెయిన్‌పై చర్చలకంటే ఇరుదేశాల వ్యక్తిగత ప్రయోజనాలే ఎక్కువ చర్చకు వచ్చాయన్న ప్రచారంపైనా ఇరువురునేతలుస్పందించలేదు. తక్షణమే కాల్పులు విరమణ ప్రకటించి యుద్ధం నిలిపివేయాలని, తమ నుంచి ఆక్రమించుకున్న ప్రాంతాల నుంచి రష్యాసేనలు వైదొలగాలని, భవిష్యత్తులో ఎలాంటి సైనిక చర్యల్లో అయినా నాటో లేదా అగ్రరాజ్యాలు తమకు అండగా నిలవాలని జెలెన్‌స్కీ కోరుకుంటున్నారు. ముఖ్యంగా అమెరికా అనుసరిస్తున్న ప్రస్తుత ధోరణులపైనా ఆయనకు అసంతృప్తిగా ఉంది. శ్వేతసౌధంలో తనపట్ల వ్యవహరించిన తీరు ఇప్పటికీ జెలెన్‌స్కీ మనసులోనే ఉంది. వాటిని పక్కనపెడితే చర్చల్లో ఉక్రెయిన్, ఐరోపాదేశాలను పిలవకపోవడంకూడా సర్వత్రా విమర్శలపాలైంది. రష్యా ఉక్రెయిన్ బృందాల ఇస్తాంబుల్‌లో సంప్రదింపులు, రష్యా అమెరికా ప్రతినిధులు రియాద్‌లో జరిపిన చర్చలకు కూడా ఐరోపానేతలకు ఆహ్వానంలేదు.



జెలెన్‌స్కీ

ఉక్రెయిన్ లేకుండా జరిగే శాంతిచర్చలు అర్థరహితమని ఐదు దేశాలు హెచ్చరిస్తున్నాయి. ఓపక్క రష్యా ఆక్రమిత భాగం తమకు అప్పగించాలని, యుద్ధఖైదీలను విడుదల చేయాలని, రష్యా అపహరించిన తమ దేశచిన్నారులను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేస్తోంది, రష్యాపై విధించిన అంతర్జాతీయ ఆంక్షలు ఎత్తివేసినా భవిష్యత్తులో అవసరమైతే మళ్లీ విధించే విధంగా ఒప్పందంలో ఉండాలని ఉక్రెయిన్ కోరుకుంటున్నది. అత్యంత కీలకంగా నడిచిన శిఖరాగ్ర చర్చలు సుదీర్ఘంగా జరుగుతాయని భావించారు. నాలుగుగంటల్లోనే ముగించి బయటకు వచ్చి చర్చలు ఫలప్రదం అయ్యాయని ప్రకటించడంపై ఐరోపా దేశాలు పెదవి విరిచాయి. ఇది కేవలం పుతిన్ వ్యక్తిగత విజయం మాత్రమేనని బాహాటంగానే ట్రంప్‌ను విమర్శించాయి. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధకాండను నిలిపివేసేందుకు జెలెన్ స్కీ ముందు నుంచి కూడా అహరహం శ్రమిస్తూనే ఉన్నారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి అగ్రరాజ్యాల్లో పర్యటించారు కూడా. ఐక్యరాజ్య సమితిలో కూడా పలు పర్యాయాలుప్రసంగించి కన్నీటి పర్యంతం అయ్యారు. ఉక్రెయిన్ సార్వభౌమత్వానికి భంగం వాటిల్లే ఏచర్యలను కూడా ఆమోదించలేమని ప్రకటించిన జెలెన్‌స్కీపైనే ట్రంప్‌వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆతని చేతుల్లోనే శాంతిఒప్పందం ఇమిడి ఉందని పేర్కొంటున్నారంటే రష్యా ఆక్రమిత ప్రాంతాలను అప్పగించడమేనని చెప్పకనే చెపుతున్నట్లయింది. భూభాగాల మార్పిడిని ఐరోపా దేశాలు కూడా తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈచర్య ఆదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని స్పష్టం చేసాయి. దీనితో ట్రంప్ చేసిన ప్రతిపాదనలన్నీ తేలిపోయినట్లు భేటీ తర్వాత ఆయన ముఖకవళికలే చెపుతున్నాయని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు చేస్తున్న విశ్లేషణల్లో నిజం లేకపోలేదనిపిస్తోంది. మొత్తంగా చూస్తే చిరకాలంగా శాంతి ఒప్పందం జరుగుతుందని, అమెరికా జోక్యంతోనే రష్యాదారికివస్తుందని అచెంచల విశ్వాసంతోఉన్నఉక్రెయిన్ ప్రజల ఆకాంక్షలపై నీళ్లు చల్లినట్లయింది. ●

# యుద్ధాలకు నిర్వచనమే అమెరికా

**బొల్లిముంత సాంబశివరావు**

సామ్రాజ్యవాదం యుద్ధాలకు నిలయం. ఈ రెండింటి మధ్య అవినాభావ సంబంధం ఉంది. యుద్ధాలు లేకపోత సామ్రాజ్యవాద దేశాలకు నిద్రపట్టదు. వివిధ దేశాల సహజ వనరులను కొల్లగొట్టటం, ప్రభుత్వాలను కూల్చటం, దురాక్రమణ యుద్ధాలు చేయటం, పెద్దఎత్తున ఆయుధ వ్యాపారం చేయటం కోసం దేశాల మధ్య తగవులు పెట్టటం దాని సహజ లక్షణం. వీటన్నిటినీ నేడు అమలు జరుపుతున్నదే అమెరికా సామ్రాజ్యవాదం. ఆయుధాలను ఉత్పత్తి చేయటం, అమ్మటం సామ్రాజ్యవాద దేశాలకు అత్యంత కీలకం. అమెరికా పారిశ్రామిక ఉత్పత్తిలో ఆయుధాల ఉత్పత్తి ముఖ్య భాగంగా ఉంది. గత 64 సంవత్సరాలుగా మొత్తం అమెరికా పారిశ్రామిక ఉత్పత్తిలో ఆయుధాల ఉత్పత్తి ముఖ్య భాగంగా ఉంది. ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ ఐ పిఆర్ ఐ)పరిశోధన ప్రకారం అమెరికాలోనిఆయుధ కంపెనీలు, రక్షణ రంగ సంస్థలు అంతర్జాతీయ ఆయుధ అమ్మకాల్లో 37శాతంతో అగ్రస్థానంలో ఉన్నాయి. ఆయుధాల మీద, రక్షణ రంగం మీద 2020లో అమెరికా చేసిన ఖర్చు 778బిలియన్ డాలర్లు. మన రూపాయల్లో 58 లక్షల కోట్లు. ఆ తర్వాత 10స్థానాల్లో ఉన్నదేశాలు చైనా, ఇండియా, రష్యా, సౌదీ అరేబియా, ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లాండ్, జపాన్, దక్షిణ కొరియా, బ్రెజిల్. ఈ పది దేశాల ఆయుధ ఉత్పత్తి ఖర్చులు కలిపినా అమెరికా ఖర్చు కన్నా తక్కువ. అమెరికా మొత్తం ఖర్చులో 15శాతం పైగా ఆయుధ పరిశ్రమలకే ఖర్చు చేస్తున్నది. 2019లో దేశ రక్షణ కోసం కేటాయించిన 716 బిలియన్ డాలర్లలో 686 బిలియన్ డాలర్లు (90) రక్షణ శాఖకే కేటాయించింది. 2023 నాటికి రక్షణ రంగ కేటాయింపులు 900 బిలియన్ల డాలర్లకు పెరిగింది. అమెరికా ఆయుధ ఉత్పత్తిలో 10శాతం కాంట్రాక్టు ఆయుధ నిర్మాణం, అంటే ఇతర దేశాల ప్రభుత్వాల కోసం ఆయుధాలు ఉత్పత్తి చేసి ఇవ్వటం. ఆయుధ పరిశ్రమలో ఉద్యోగాలు నిలపటం కోసం నిరంతరం ఆయుధ ఉత్పత్తి జరుగుతుంది. ఈ ఆయు ధాల విక్రయం కోసం ఇతర దేశాల అంతరంగిక విషయా ల్లో జోక్యం చేసుకోవటం, ఒక దేశం పైకి మరొక దేశాన్ని రెచ్చగొట్టి యుద్ధాలను సృష్టిస్తుంది. తన సామ్రాజ్యవాద కాంక్షలకు, ఆధిత్యానికి వ్యతిరేకంగా స్టాలిన్ నాయకత్వాన సోషలిస్టు శిబిరం ఏర్పడటం అమెరికాకు నిద్ర లేకుండా చేసింది. అనేక దేశాలకు విస్తరిస్తున్న మార్క్సిజం వ్యాప్తిని అడ్డుకోవటానికి కమ్యూనిస్టు, సోషలిస్టు దేశాలపై దాడులకు పాల్పడింది. 1950లో ఉత్తర కొరియాపై సైన్యాలను పంప టమే కాకుండా చైనా వైపునకు చొరబడేందుకు ప్రయత్నిం చింది. ఈయుద్ధంలో అమెరికా ఓటమి చెందటమే కాకుండా 36వేల మంది సైనికులను కోల్పోయింది. చైనా, ఉత్తర కొరియాకు అన్ని రకాల తోడ్పాటును అందించింది. దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టుల ఉద్యమాన్ని అణచివేయటానికి అక్కడి నిరంకుశ దోపిడీ ప్రభుత్వానికి మద్దతుగా సైనిక జోక్యం చేసుకుని ఐదు లక్షల సైన్యాన్నిపంపింది. ప్రజల పైన, కమ్యూనిస్టుగెరిల్లా, సైనిక దళాలపైన పాశవికటాం బుల దాడులతో అనేక అమానుషాలకు పాల్పడింది. అమెరికా సైన్యాల దాడుల్లో 11లక్షలకుపైగా వియత్నాం ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 58వేల అమెరికన్ సైనికులూ మర ణించారు. ఈయుద్ధంపై అమెరికా పెట్టిన ఖర్చు 686 బిలి యన్ డాలర్లు. అప్పటి రూపాయి విలువ ప్రకారం 5.5 లక్షల కోట్లు. ఎంత మంది సైన్యాలను పంపినా, మారణ హోమం సృష్టించినా, వందల బిలియన్ల డాలర్లు ఖర్చుచేసినా హోచిమిన్ నాయకత్వాన ఉన్న సైన్యం చేతిలో అమెరికా ఓడిపోక తప్పలేదు. 1975లో దక్షిణవియత్నాం విముక్తితో ఒకే వియత్నాం ఏర్పడింది. ఇదే క్రమంలో లావోస్, కాంబో డియా దేశాల్లో కూడా సైనిక జోక్యం చేసుకుని ఓటమిచెంది అప్రతిష్ట



పాలైంది. 1961లో క్యూబాలో ఫెడరల్ కాస్ట్రోప్రజా ప్రభుత్వాన్ని పడగొట్టి కుట్రచేసి విఫలమైంది. వివిధదేశాల్లో కమ్యూనిస్టుల పోరాటాల అణచివేతకు సైనిక జోక్యం చేసుకోవటమే కాకుండా, తన మాటవినని దేశాల్లోని ప్రభుత్వాల కూల్చివేతకు పాల్పడింది. సైనిక దాడులు చేసి ఆక్రమించింది. 2003లో ఇరాక్‌పై సైనికదాడి చేసి, ఆదేశాన్ని ఆక్రమించి, దేశాధ్యక్షుడు సద్దాం హుస్సేన్ చంపింది. ఈ దాడిలోను, దాడి తర్వాత పరిణామాల్లో 4లక్షల, 61వేల మంది ఇరాక్ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జి డబ్ల్యుబుష్ ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్ దేశాలలో యుద్ధాలు మొదలు పెట్టగా, ఆ తర్వాత బరాక్ ఒబామా వాటిని కొనసాగిస్తూ లిబియా, సిరియా, ఎమన్ దేశాల్లో పరోక్షంగాను, ప్రత్యక్షం గాను యుద్ధాలు చేశాడు. డొనాల్డ్ ట్రంప్ యుద్ధాలను వివిధ రూపాల్లో కొనసాగించారు. అరబ్ దేశాల చమురు నిల్వలను కొల్లగొట్టేందుకు ఇజ్రాయిల్‌ను పావుగా వాడుకుంటూ ఆధునిక ఆయుధాలు, పెద్దఎత్తున ఆర్థిక సహాయం అందించి పాలిస్తీనాపై దురాక్రమణ యుద్ధం చేయించి లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయేలా చేసింది. 2023లో గాజాపై ఇజ్రాయిల్ చేసిన యుద్ధంలో 44,750 గాజా ప్రజలు మరణించారు. ఈ మారణకాండ కొనసాగు తూనే ఉంది. కొద్దినెలల క్రితం ఇజ్రాయిల్ చేత లెబనాన్‌పై దాడులు చేయించింది. గాజాపైన లెబనానైన ఇజ్రాయిల్ జరిపిన, జరుపుతున్న దాడులను మోడీ ప్రభుత్వం ఖం డించలేదంటే ఇజ్రాయిల్ దాడులను, దాని మారణకాండను సమర్థించటమే. ప్రపంచ ఆధిపత్యం కోసం ఆరాటపడుతూ, అందుకు అడ్డంకిగా ఉన్న రష్యాను దెబ్బతీయటానికి నాటో కూటమిని అమెరికా ఏర్పాటు చేసింది. రష్యాను దెబ్బతీయాలంటే ఉక్రెయిన్‌ను తనవైపుకి అమెరికా తెచ్చుకోవాలి. ఆ దేశ ప్రస్తుత అధ్యకుడు రష్యా వ్యతిరేకి, ఉక్రెయిన్‌ని నాటోలో చేరమని అమెరికా జెలన్‌స్కీపై ఒత్తిడి ప్రారంభించింది. ఉక్రెయిన్ నాటోలో చేరటం తనకు ప్రమాదంగా రష్యా భావించింది. ప్రపంచ ఆధిపత్యంలో భాగం కోసం అమెరికాతో ఘర్షణ పడుతున్న రష్యా, నాటోలో చేరవద్దని జెలెన్‌స్కీని హెచ్చరించింది. అమెరికా వ్యూహంలో చిక్కుకున్న జెలన్‌స్కీ రష్యాతో చర్చలకు తిరస్కరించి యుద్ధానికి మొగ్గు చూపిన ఫలితమే, ఉక్రెయిన్‌పై రష్యా దాడి. అమెరికా దాని మిత్ర దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు సప్లయ్ చేస్తూ యుద్ధాన్ని ఆరకుండా చేస్తున్నాయి. యుద్ధం ఫలితంగా ఉక్రె యిన్లో ప్రాణనష్టం, ఆర్థికనష్టం అపారంగా ఉంది. అమెరికా నేడు తీవ్రమైన ఆర్థికసంక్షోభంలో ఉంది. నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరిగాయి. కొన్నిదేశాలు అమెరికా పెత్తనాన్ని సవాలు చేస్తున్నాయి. ఇప్పుడు ట్రంప్ అనుసరిస్తున్న రాజ కీయ, ఆర్థిక విధానాల వెడల అమెరికా ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది. దీన్ని కప్పిపుచ్చుకోవటానికి దేశ ప్రయోజనాల కోసమంటూ వివిధ దేశాల దిగుమతులపై 25నుంచి 50 శాతం సుంకం విధించటం కూడా దాని ఆర్థికసంక్షోభానికి నిదర్శనం. అమెరికా చేసిన అనేక దురాక్రమణ యుద్ధాల్లో 45లక్షల మంది ప్రజలు చనిపోయారని బ్రౌన్ విశ్వవిద్యా లయ 2023 మే విడుదల చేసిన 'యుద్ధం ఖరీదు' అనే రీసెర్చ్ ప్రాజెక్టు నివేదిక పేర్కొంది. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, మానవహక్కుల కోసమని అమెరికా చేస్తున్న ప్రచారం ఎంతటి మోసమో నివేదిక తేటతెల్లం చేసింది. భూగ్రహం మీద అత్యంత హింసాత్మకమైన, పరులరక్తంతో తడిచిన శక్తిఏదైనా ఉందంటే అది అమెరికానే అవుతుందని నివేదిక పేర్కొంది. యుద్ధాలకు, కోట్లాది ప్రజల మరణాలకు అమెరికా సామ్రాజ్యవాద ప్రపంచ ఆదిపత్య ధోరణే కారణం. సామ్రాజ్యవాదం ఉన్నంత కాలం యుద్ధాలు కొనసాగుతూ, ప్రజల ప్రాణాలు హరించబడుతూనే ఉంటాయి. సామ్రాజ్యవాదానికి వ్యతి రేకం ప్రపంచ ప్రజలు పోరాడి దాన్ని ఓడించినప్పుడే యుద్ధాలు ఆగుతాయి. ఆ మార్గంలో ప్రపంచ ప్రజలు పయనించి అమెరికా సామ్రాజ్యవాదాన్ని కూలద్రోయాలి. ●

# హిమాచల్ వరదల్లో భారీ నష్టం

## 257 మందికిపైగా మృతి, మరో 200 మంది ఆచూకీ గల్లంతు




**సిమ్లా, ఆగస్టు 16:** హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. క్లౌడ్‌బర్స్ట్, ఆకస్మిక వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఈ ఏడాది జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపిన వివరాల ప్రకారం రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 257 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాలు.. కొండ చరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, క్లౌడ్‌బరస్టలు, ఇళ్లు కూలిపోవడం, నీటిలో మునిగిపోవడం, విద్యుత్ షాక్ వంటి ప్రమాదాల కారణంగా 133 మంది మరణించగా, రోడ్డు ప్రమాదాల్లో 124 మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యధికంగా మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. ఈ జిల్లాలో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 26 మంది మరణించారు. ఆ తర్వాత కాంగ్రాలో 28 మంది, చంబాలో 10 మంది, కులులో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక బిలాస్‌పూర్, కిన్నౌర్, సిమ్లా, సిర్మౌర్, సోలన్, లాహౌత్‌స్పితి, హమీర్‌పూర్, ఉనాలో కూడా మరణాలు సంభవిం చాయి. రోడ్డు ప్రమాదాల కారణంగా మండి (21), చంబా (20), సిమ్లా (15), కాంగ్రా (12), కిన్నౌర్‌లో 12 మరణాలు సంభవించాయి. ఇక ఇప్పటి వరకూ 331 మంది గాయపడ్డారు.

ఈ వర్షాలకు భారీగా ఆస్తి నష్టం కూడా సంభవించింది. రోడ్డు, విద్యుత్ లైన్లు, నీటి సరఫరా పథకాలు వంటి ప్రజా మౌలిక సదుపాయాలూ తీవ్రంగా దెబ్బతిన్నాయి. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. రూ.లక్షలు విలువ చేసే పంటలు నీటిపాలయ్యాయి. కొండచరియలు విరిగిపడటం, వరదలకు రోడ్లు కొట్టుకుపోవడం వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతీయ రహదారులు సహా 455 రోడ్లు బ్లాక్ అయ్యాయి. కులు జిల్లాలో 73 రోడ్లు మూసివేశారు. ఆ తర్వాత మండిలో 58, సిమ్లాలో 58 రోడ్లను అధికారులు మూసివేశారు. విద్యుత్ సరఫరా కూడా పూర్తిగా దెబ్బతిన్నది. కులులో 145, సిమ్లాలో 63 సహా మొత్తం 681 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. 182 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనవసరమైన ప్రయాణాలను నివారించాలని, వాతావరణ శాఖ అధికారుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

### విఖ్రోలిలో విరిగిపడిన కొండచరియలు

#### ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

**ముంబయి, ఆగస్టు 16:** వాణిజ్య రాజధాని ముంబైని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా నగరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. విఖ్రోలి ప్రాంతంలో ఓ ఇంటిపై కొండచరియలు విరిగిపడటంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి. విఖ్రోలిలోని జన్‌కల్యాణ్ సొసైటీలో శనివారం ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో ఓ కుటుంబం లోని నలుగురు సభ్యులు ఇంట్లోనే ఉన్నారు.



ఒక్కసారిగా ఇంటిపై కొండచరియలు విరిగిపడటంతో వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ఘటనలో షాలు మిశ్రా, సురేశ్‌చంద్ర మిశ్రా అక్కడికక్కడే మృతి చెందారని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని ఆర్తి మిశ్రా, రితురాజ్ మిశ్రాలను రక్షించి రాజావాడి ఆసుపత్రికి తరలించాయి. శనివారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలతో ముంబైలోని గాంధీ నగర్, కింగ్స్ సర్కిల్ సహా అనేక లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లు, రైల్వే ట్రాక్‌లపైకి భారీగా వరద నీరు చేరడంతో నగరంలో జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబై, రాయ్‌గడ్ జిల్లాలకు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ ఖిరెడ్ అలర్ట్‌ఖి జారీ చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని ముంబై పోలీసులు హెచ్చరించారు. నగరంలో పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోయి, దారి సరిగా కనిపించని పరిస్థితులు ఉన్నాయని వారు తెలిపారు. అత్యవసర సహాయం కోసం 100, 112, 103 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.


మరోవైపు, బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కూడా సహాయక చర్యలను ముమ్మరం చేసింది. తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని, అత్యవసర సాయం కోసం 1916 నంబరును సంప్రదించాలని కోరింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో శిథిలాలను పూర్తిగా తొలగించామని, ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని ఇళ్లను ఖాళీ చేయించామని అధికారులు వెల్లడించారు.



## చషోటి వరద ప్రాంతాల్లో సిఎం ఓమర్ అబ్దుల్లా పర్యటన

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్ము కశ్మీరులోని కిష్త్‌వార్ జిల్లాలో గురువారం కురిసిన కుండపోత వర్షానికి వరదలు ముంచెత్తిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో 60 మందికిపైగా మరణించగా 100 మందికిపైగా గాయపడ్డారు. చషోటీ గ్రామంలో గురువారం వచ్చిన ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొన సాగుతున్నాయి. తాజాగా చషోటి గ్రామాన్ని జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సందర్శించారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. మరోవైపు బాధిత కుటుంబాలకు జమ్ము కశ్మీర్ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. విపత్తులో మరణించిన కుటుంబాలకు రూ.2లక్షలు, తీవ్రంగా గాయపడినవారికి రూ.లక్షచొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. స్వల్పంగా గాయపడిన వారికి రూ. 50 వేలు అందించనున్నట్లు తెలిపింది. ఇక ఈ ప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.లక్ష, తీవ్రంగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.50వేలు, పాక్షికంగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.25 వేలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కిష్త్‌వార్ జిల్లాలో ఆకస్మిక కుంభవృష్టికి ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లు సహా దాదాపు 65 మంది ప్రాణాలు కోల్పోయారు. 160 మందికిపైగా గాయపడ్డారు. వీరిలో 38 మంది పరిస్థితి విషమంగా ఉన్నది. మరో 200 మంది వరకు గల్లంతయ్యారు. మారుమూల పర్వత ప్రాంతంలోని ఓ గ్రామంపై మేఘ విస్ఫోటం సంభవించి గ్రామాన్ని వరద ముంచెత్తినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని రక్షించేందుకు సహాయక బృందాలు గాలిస్తున్నాయి. మచైల్ మాతాదేవి యాత్రకు వెళ్లే మార్గంలో వాహనాలు వెళ్లగల చివరి గ్రామం చషోటీని కుంభవృష్టి ముంచెత్తినట్లు అధికారులు చెప్పారు. హిమాలయ పర్వత శ్రేణుల్లో కొలువై ఉన్న చండీమాత ఆలయంలో జరుగుతున్న వార్షిక మచైల్ మాత యాత్రలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు చషోటీ గ్రామానికి చేరుకున్నపుడు ఈ ఘటన జరిగింది.

## 18న వాషింగ్టన్‌లో ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ



**అలాస్కా, ఆగస్టు 16:** ఉక్రెయిన్ తో యుద్ధానికి ముగింపు పలకడం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడువ్లాదిమిర్ పుతిన్ అలాస్కాలో భేటీ అయ్యారు. ఆ భేటీ జరిగిన కొన్ని గంటలకే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో,యూరోపియన్ యూనియన్ నేతలతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. సోమవారం జెలెన్‌స్కీ, ట్రంప్ ఇద్దరూ వాషింగ్టన్‌లో భేటీ కానున్నట్లు సమాచారం. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ ఈవిషయాన్ని వెల్లడించారు. అలాస్కాలో సమావేశం అనంతరం తిరుగు ప్రయాణంలో ట్రంప్ జెలెన్‌స్కీతో ఫోన్ మాట్లాడినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జెలెన్‌స్కీ 'ఎక్స్' వేదికగా ధ్రువీకరించారు. ట్రంప్‌తో గంటన్నరకు పైగా ఫోన్‌లో మాట్లాడానని అన్నారు. శాంతి ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామని ట్రంప్‌కు తెలిపినట్లు చెప్పారు. పుతిన్‌తో సమావేశంలో చర్చించిన ముఖ్య విషయాలను ట్రంప్ తనకు తెలియజేసినట్లు వెల్లడించారు. శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్న యూరోపియన్ నాయకులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇక జెలెన్‌స్కీ చేతుల్లోనే..పుతిన్‌తో భేటీ తర్వాత ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 16:**అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన జరిగిన కీలక భేటీ ఎటువంటి ఒప్పందం లేకుండానే ముగిసింది. డీల్ పూర్తికావడంపై నిర్ణయం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేతుల్లోనే ఉందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫాక్స్ న్యూస్ ప్రతినిధి సియాన్ హానిటీతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని ఆయనకు సూచిస్తానని చెప్పారు.'ఒప్పందం చేసుకోవాలని జెలెన్‌స్కీకి సూచిస్తా. కానీవాళ్లు అందుకు నిరాకరించే అవకాశంఉంది. రష్యా చాలా శక్తిమంతమైన దేశం.పుతిన్-జెలెన్‌స్కీల సమావేశం జరుగుతుందని ఆశిస్తున్నా.అందులో నేను కూడా చేరే అవకాశంఉంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

# సంక్షిప్తంగా..

## కాక్‌పిట్ డోర్ తెరిచే ఉంచి నడిపిన పైలట్ సస్పెన్షన్



**లండన్, ఆగస్టు 16:** విమానం నడుపుతున్న తనను చూసి కుటుంబ సభ్యులు మురిసిపోవాలనుకున్నాడో ఏమో గానీ, ఓ పైలట్ చేసిన పని అతడి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. లండన్‌లోని హీత్రూ నుంచి న్యూయార్క్ వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో ప్రయాణ సమయంలో కాక్‌పిట్ డోర్‌ను తెరిచే ఉంచి, ఉగ్రవాద నిరోధక చట్టాలను ఉల్లంఘించిన ఆరోపణలపై సస్పె న్షన్‌కు గురయ్యాడు. ఇటీవల హీత్రూన్యూ యార్క్ విమానంలో ఓ పైలట్ కాక్‌పిట్ డోర్‌ను మూయకుండానే విమానాన్ని నడిపాడు. అదే విమానంలో ప్రయాణిస్తున్న తన కుటుంబ సభ్యులకు, తాను విమానాన్ని ఎలా ఆపరేట్ చేస్తానో చూపించాలనే ఉద్దేశంతోనే ఇలా చేసినట్లు తెలుస్తోంది. అయితే, విమానం గాల్లో ఉండగా కాక్‌పిట్ డోర్ తెరిచి ఉండటాన్ని గమనించిన ప్రయాణికులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

## 'ఎయిర్ కెనడా' సిబ్బంది సమ్మె: 700 సర్వీసులపై ప్రభావం



**ఒట్టావా, ఆగస్టు 16:** వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫ్లయిట్ అటెండెంట్ల సమ్మె నేపథ్యంలో ఎయిర్ కెనడా కీలక నిర్ణయం తీసుకుంది. సమ్మె నోటీసు గడువు శనివారంతో ముగియడంతో.. ఎయిర్ కెనడా, అనుబంధ సంస్థ ఎయిర్ కెనడా రూజ్ కార్యకలాపాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. థర్డ్ పార్టీ నిర్వహిస్తున్న ఎయిర్ కెనడా ఎక్స్‌ప్రెస్ సేవలు మాత్రం కొనసాగుతాయని తెలిపింది. తాజా పరిణామంతో రోజుకు 1.3లక్షల మంది ప్రయాణికులపై ప్రభావం పడనుంది. కెనడాలో అతిపెద్ద విమానయాన సంస్థగా ఉన్న ఎయిర్ కెనడా నిత్యం 700 సర్వీసులు నడిపిస్తోంది. ఇందులో 10 వేల మంది ఫ్లయిట్ అటెండెంట్లు పనిచేస్తున్నారు. విమానప్రయాణ సమయంలో ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు వీరిదే బాధ్యత. అయితే, వేతనాల పెంపునకు సంబంధించి కెనడియన్ యూనియన్ ఆఫ్ పబ్లిక్ ఎంప్లాయిస్ ఈ నెల 13న మూడు రోజుల సమ్మె నోటీసు ఇచ్చింది. నేటితో ఆ గడువు ముగియగా ఇప్పటికీ ఒప్పందం కుదరకపో వడంతో సమ్మె ప్రారంభమైనట్లు ఉద్యోగసంఘం వెల్లడించింది.

## ఓట్లచోరీపై రాహుల్ వ్యంగ్యోక్తుల విడియో



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** ఓట్ చోరీకి పాల్పడుతోం దంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. బాలీవుడ్ చిత్రం లాపతా లేడీస్ స్ఫూర్తితో ఈ వీడియోను రూపొందించారు. రహస్యంగా, దొంగతనంగా ఇక వద్దు, ప్రజలు మేలుకొన్నారని రాహుల్ ఆ వీడియోతో పాటు ఒక పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఒక మధ్యవయస్కుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వస్తాడు. ఏమి పోయిందని అధికారి అడుగుతాడు. ఆ వ్యక్తి కొద్ది సేపు ఆగి నా ఓటు అని చెబుతాడు. ఆశ్చర్య పోవడం ఆ పోలీసు అధికారి వంతవుతుంది. ఓటు ఎత్తుకెళ్లడం ఎవరికైనా ఎలా సాధ్యమ వుతుంది? అని ఆయన అడుగుతాడు. నకిలీ ఓట్లద్వారా లక్షలాది ఓట్లు చోరీ అవుతున్నాయని ఆ మధ్యవయస్కుడు జవాబిస్తాడు. ఒకరి ఓటును దోచుకోవడం అంటే ఒకరి హక్కును దోచుకోవడమే అనే సందేశంతో వీడియో ముగుస్తుంది.

## అల్లుడిని స్తంభానికి కట్టేసి కొట్టిన అత్తమామలు

### ఒడిశా భువనేశ్వర్‌లో చోటు చేసుకున్న ఘటన



**భువనేశ్వర్, ఆగస్టు 16:** అల్లుడిని అతడి అత్తమామలు స్తంభానికి కట్టేసి కొట్టారు. రాత్రంతా అతడిని అలాగే కట్టేసి ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మరునాడు ఉదయం అక్కడకు చేరుకున్నారు. కట్లు విప్పి అతడిని విడిపించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. ఒడిశాలోని గజపతి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జలాంత బలియార్‌సింగ్ అనే వ్యక్తిఏడాది కిందట భార్య సుభద్ర మాల్చిసోయేను కొట్టాడు. ఇది తెలిసి గ్రామపెద్దలు అతడ్ని పిలిపించారు. అతడి భార్యను కొన్ని నెలలపాటు పుట్టింట్లో ఉండాలని సూచించారు. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ గృహహింస కేసుపై ఏడాదిగా కోర్టులో విచారణ కొనసాగుతున్నది. కాగా, ఆగస్ట్ 14 రాత్రి వేళ జలాంత బలియార్‌సింగ్ కిరాణా సరుకులు కొనేందుకు తన అత్తమామలు నివసించే గ్రామానికి వెళ్లాడు. అక్కడ వారు కనిపించడంతో తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో అత్తింటి వారు అతడిని ఒక స్తంభానికి కట్టేసి కొట్టారు.



### చైనా అద్భుత సృష్టి..

## ఇకపై రోబోలు కూడా పిల్లలను కంటాయి..

**బీజింగ్, ఆగస్టు 16:** శాస్త్రసాంకేతిక విషయంలో చైనా అన్ని దేశాల కంటే ఓ అడుగు ముందే ఉంటుంది. అన్ని విషయాల్లో దేవుడి సృష్టికి ప్రతి సృష్టి చేయడానికి ప్రయత్నిస్తూ ఉంది. కొన్నింటిలో విసయం కూడా సాధించింది. ఈ నేపథ్యంలోనే 'ప్రెగ్నెన్సీ రోబో'ను రూపొందిస్తోంది. సాధారణంగా పిల్లలు కనడంలో ఇబ్బంది ఉన్న భార్యాభర్తలు సరోగసిని ఆశ్రయిస్తూ ఉంటారు. సరోగసిలో భాగంగా భార్యభర్తల నుంచి శుక్రకణాలు, అండాలు సేకరించి వేరే మహిళ గర్భం ద్వారా పిల్లలను కనేలా చేస్తారు. అయితే ఇది బాగా ఖర్చుతో కూడుకున్న పని. పైగా ఇండియాలో వాణిజ్య సరోగసి బ్యాన్‌లో ఉంది. చైనా ప్రయోగం విజయవంతం అయితే మాత్రం సరోగసి కోసం వేరే మహిళలు అవసరం లేదు. రోబోలే పిల్లలను కంటాయి. చైనాకు చెందిన కైవా టెక్నాలజీ ఈ అద్భుత సృష్టికి తెరతీసింది. రోబోలు, మనుషుల పిల్లల్ని ఎలా కంటాయన్న అనుమానం అక్కర్లేదు. ఆ రోబోల్లో కృత్రిమ గర్భాశయాన్ని ఏర్పాటు చేస్తారు. అందులో అండం వృద్ధి చెందుతుంది. 9 నెలల తర్వాత శిశువు బయటకు వస్తుంది. రోబో గర్భంలో బిడ్డ పెరుగుతున్నంత వరకు పైపు ద్వారా పోషకాలను అందిస్తారు. ఈ ప్రోటోటైప్ వచ్చే యేడాది మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రెగ్నెన్సీ రోబోల ధర లక్ష యూవాన్లు.అదే మన ఇండియన్ కరెన్సీలో చెప్పాలంటే 11 లక్షల రూపాయలుపైనే ఉంటుంది. కైవా టెక్నాలజీ అధినేత డాక్టర్ హాంగ్ కీఫెంగ్ మాట్లాడుతూ 'కృత్రిమ గర్భాశయం తయారీ ఇప్పటికే పూర్తయింది. దాన్ని రోబో కడుపులో అమర్చి పరీక్ష చేయడం మాత్రమే మిగిలి ఉంది. ఇకపై మనుషులు, రోబోలు కలిసి పిల్లల్ని కనొచ్చు. న్యాయపరమైన, సమాజపరమైన సమస్యలకు సంబంధించి ప్రభుత్వ అధికారులతో చర్చలు జరుపుతున్నాం' అని అన్నారు.

## నేడు రూ. 11,000 కోట్లతో జాతీయ రహదారి ప్రాజెక్టులు ప్రారంభించనున్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశ రాజధానిలో రెండు కీలకమైన నేషనల్ హైవే ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించనున్నారు. ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతంలో మెరుగైన కనెక్టివిటీ, రోడ్లపై రద్దీని తగ్గించేందుకు ఈ కీలక ప్రాజెక్టులను ఉద్దేశించారు. సుమారు రూ. 11,000 కోట్ల విలువైన ఈ రెండు ప్రాజెక్టులను రోహిణిలో మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. తర్వాత అక్కడి వేదిక నుంచి ప్రసంగిస్తారు. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ సెక్షన్, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ప్రాజెక్టులు ప్రభుత్వ సమగ్ర ప్రణాళికలో భాగంగా ప్రారంభమవుతున్నాయి. దేశ రాజధానిలో మెరుగైన అనుసంధానం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో రద్దీని తగ్గించడం ఈ ప్రాజెక్టుల ముఖ్యోద్దేశం.

## పాకిస్థాన్‌ను ముంచెత్తిన వరదలు: 307 మంది మృతి



**కరాచి, ఆగస్టు 16:** దాయాది దేశం పాకిస్థాన్‌ను భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. గత రెండు రోజులుగా పాక్ వ్యాప్తంగా కుంభవృష్టి కురుస్తోంది. ఈ వర్షానికి మెరుపు వరదలు సంభవించాయి. నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లు, ఇళ్లను వరద ముంచెత్తింది. భారీ వర్షానికి పలు చోట్ల ఇళ్లు, చెట్లు కూలిపోయాయి. కుండపోత వర్షాల కారణంగా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. ఈ కుంభవృష్టి కారణంగా రెండు రోజుల్లోనే దాదాపు 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర పాకిస్థాన్‌లో భారీ వర్షాలకు సంభవించిన ఆకస్మిక వరదలకు గత 48 గంటల్లో కనీసం 321 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు శనివారం తెలిపారు. అత్యధికంగా ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది మరణించినట్లు ప్రావిన్షియల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ తెలిపింది. వంద మందికిపైగా గాయపడ్డారు. అనేక మంది వరద ప్రవాహంలో కొట్టుకుపోయారు. గల్లంతైన వారి కోసం రెస్క్యూ టీమ్స్ గాలింపు చేపడుతోంది. వరదలకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. మరోవైపు రానున్న రోజుల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశంఉందని పాక్‌వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈహెచ్చరికలతో అప్రమత్తమైన అధికారులుప్రజలుజాగ్రత్తగాఉండాలని సూచిస్తున్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత పతకాలు చోరీ




**కోల్‌కతా, ఆగస్టు 16:** పద్మశ్రీ అవార్డు గ్రహీత, స్విమ్మింగ్ క్వీన్ బులా చౌదరి ఇంట్లో దొంగలు పడ్డారు. ఆమె ప్రతిభకు గుర్తింపుగా వచ్చిన పలు ప్రతిష్ఠాత్మక పతకాలు, మెమెంటోలు ఎత్తుకెళ్లారు. పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని ఆమె పూర్వీకుల ఇంట్లో ఈ చోరీ జరగడంతో తాను జీవితంలో సంపాదించుకున్న సర్వం కోల్పోయానంటూ బులా చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. దొంగలు నేను జీవితాంతం కష్టపడి, ఎంతో అంకితభావంతో సాధించిన అన్నింటినీ దోచుకుపోయారు. క్రీడల్లో గెలుచుకున్న ఆరు బంగారు పతకాలతో సహా అన్ని మెడల్స్, పద్మశ్రీ పతకం కూడా ఎత్తుకెళ్లారని చౌదరి తెలిపారు. తనకు వచ్చిన మెమెంటోలు కూడా దోచుకున్నారని, అయితే అర్జున్ అవార్డు, టెన్జింగ్ నార్గే అవార్డులను దొంగలు వదిలేశారని చెప్పారు. బహుశా సైజులో చిన్నవిగా ఉండటంతో అర్జున్ అవార్డును, టెన్జింగ్ నార్గే అవా ర్డులను దొంగలు గుర్తించినట్టు లేదని అన్నారు. హిందర్ మోటార్ రెసిడెన్స్‌లో చోరీ జరగడం ఇది మూడోసారని ఆమె చెప్పారు. హిందర్ మో టార్ రెసిడెన్స్ తాళం వేసి ఉంటుంది. అప్పుడ ప్పుడు చౌదరి వెళ్లి చూసుకుంటారు. ప్రస్తుతం ఆమె కోల్‌కతాలోని కస్బా ఏరియాలో కుటుంబ సభ్యులతో ఉంటున్నారు. ఆమె పూర్వీకుల ఇంటిని అక్కడికి కొద్ది దూరంలో ఉంటున్న ఆమె సోదరుడు మిలన్ చౌదరి అప్పుడప్పుడు వెళ్లి చూసుకుంటూ ఉంటారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హాలిడే కావడంతో మిలన్ తన సోదరి సూచనల మేరకు ఆ ఇంటిని శుభ్రం చేయించేందుకు వెళ్లారు. లోపలకు వెళ్లగానే ఆయన దిగ్భ్రాంతికి గురయ్యారు. వెనుక గేటు తెరిచి ఉండి, గదిలోని వస్తువులు ఎవరో కొల్లగొట్టారు. విషయం తెలిసిన వెంటనే చౌదరి అక్కడకు వెళ్లారు. గతంలో కూడా తన ఇంట్లో దొంగతనాలు జరిగాయని, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని చౌదరి వాపోయారు. దొంగలు నా మెడల్స్ ఎందుకు ఎత్తుకెళ్లారు? ఆ మెడల్స్ వల్ల వాళ్లకు ఏమాత్రం డబ్బులు రావు. అవి నా జీవితంలో సాధించిన విలువైన ఖజానా. నా కెరీర్‌లో సాధించిన విజయాలకు గుర్తులు. ఇల్లు ఖాళీగా ఉండటంతో ప్రతిసారి దొంగలు నా ఇంటిని టార్గెట్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీసులు తెలిపారు.

## భారత్‌పై అదనపు సుంకాలపట్ల మెత్తబడిన ట్రంప్



**అలాస్కా ఆగస్టు 16:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త మెత్తబడినట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌పై ఆంక్షలు విధించాల్సిన అవసరం రాకపోవచ్చని ఆయన సంకేతాలు ఇచ్చారు. రష్యా ఇప్పటికే భారత్ రూపంలో ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయిందని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. పుతిన్‌తో భేటీ కోసం అలాస్కా పర్యటనకు వెళ్తూ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ట్రంప్ మాట్లాడారు. పుతిన్ ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయారు. అదే భారత్. ఆ దేశం సుమారు 40 శాతం చమురును కొనుగోలు చేసేదని ఆయన అన్నారు. ఒకవేళ నేను సెకండరీ టారిఫ్‌లు విధించాల్సి వస్తే, అది వారికి చాలా నష్టం కలిగిస్తుంది. అవసరమైతే నేను ఆ పని చేస్తాను. బహుశా ఆ అవసరం రాకపోవచ్చని ట్రంప్ అన్నారు. వాస్తవానికి, ఆగస్టు 27 నుంచి భారత్‌పై 25 శాతం సెకండరీ టారిఫ్‌లు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అలాస్కాలో ట్రంప్, పుతిన్ మధ్య చర్చలు సఫలం కాకపోతే భారత్‌పై ఆంక్షలు మరింత పెరగవచ్చని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కూడా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.


## అలా చేస్తే ట్రంప్‌ను నోబెల్‌కు నామినేట్ చేస్తా: హిల్లరీ క్లింటన్



**వాషింగ్టన్, ఆగస్టు 16:** తననుతాను గొప్ప మధ్యవర్తిగా, ప్రపంచ శాంతి దూతగా ఆవిష్కరించుకునేందుకు ఉబలాటపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన ప్రత్యర్థి హిల్లరీ క్లింటన్ బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపినట్లయితే ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తానని హిల్లరీ చెప్పారు. అయితే ఒక షరతు ఉందంటూ ట్విస్ట్ ఇచ్చారు. ఉక్రెయిన్ తన భూభాగాన్ని రష్యాకు వదులుకోవాల్సిన అవసరం లేకుండా రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ట్రంప్ ముగించాలని పేర్కొన్నారు. అలా చేసినట్లయితే అమెరికా అధ్యక్షుడిని నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేస్తానని వెల్లడించారు. రేజింగ్ మోడరేట్స్ పాడ్‌కాస్ట్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో హిల్లరీ ఈ మేరకు ప్రకటన చేశారు. నిజాయితీగా చెప్పాలంటే, ఉక్రెయిన్ తన భూమిని దురాక్రమణదారు దేశానికి వదిలివేయాల్సిన అవసరంలేని విధంగా ఇప్పటి వరకు మనం చూడని విధంగా పుతిన్‌కు వ్యతిరేకంగా దృఢంగా నిలబడగలిగే విధంగా మూడేళ్లుగా సాగుతున్న ఈ యుద్ధాన్ని ముగించేలా చూడాలని హిల్లరీ పేర్కొన్నారు. ట్రంప్ దాని రూపశిల్పి అయితే ఆయనను నోబెల్ బహుమతికి ప్రతిపాదిస్తానన్నారు. కాగా, రష్యా, ఉక్రెయిన్ మధ్య మూడేండ్లుగా సాగుతున్న యుద్ధాన్ని ముగించడమే ప్రధాన అజెండాగా అలాస్కాలో ట్రంప్, పుతిన్ భేటీ కొనసాగింది.

# మహిళల సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క


శనివారం చించల్‌పేటలో మహిళలకు చెక్కులు అందేస్తున్న మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, సీతక్క

**నవాబుపేట ఆగస్టు 16, ప్రభాతవార్త :** మహిళ సాధికారత సాధించే దిశగా ప్రభుత్వం మహిళ సంఘాలను ప్రోత్సహిస్తోందని వారికి వడ్డీలేని రుణాలను అందిస్తు న్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం మండల పరిధిలోని చించల్‌పేటలో పలు ప్రభుత్వ భవనాలను, ఎస్సీ ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వగ్రామం కావడంతో మంత్రులను సాంప్రదాయ పద్ధతితో బోనాల ఊరేగింపు, భాజ భజంత్రీలతో, గజమాలలతో గ్రామానికి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం 15 లక్షల రూపాలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ. 20 లక్షలతో నిర్మంచిన బిసి కమ్యూనిటీ భవనం, 20 లక్షల నిధులతో నిర్మంచిన పశువైద్యశాల భవనం, 20 లక్షల నిధులతో నిర్మంచిన డ్వాక్ర భవనం, 30 లక్షల నిధులతో నిర్మంచిన ఎస్సీ కమ్యూనిటి భవనం, 20 లక్షల నిధులతో నిర్మంచిన ఆరోగ్య ఉప కేంద్రం, 20 లక్షల నిధులతో నిర్మంచిన గ్రామ పంచాయతీ భవనాలను వారు ప్రారంభించారు. అనంతరం గ్రామ కూడలిలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళల సౌకార్థాం ఉచి బస్సు ప్రయాణాన్ని కల్పించిందని అన్నారు, రైతులకు వరి ధాన్యానికి క్వింటాళుకు 500 రూపాలను బోనస్ అందించి వారికి ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. మహిళ సంఘాలకు 26వేల కోట్ల రూపాల రుణాలు అంధించినట్లు చెప్పారు. అదేవిధంగా 800 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలను అంధించి ఘనత ప్రభుత్వానిదని అన్నారు. అంతేకాకుండా మహిళ సంఘాల్లో సభ్యులైన వారు ప్రమాద వశాత్తు మృతి చెందితే వారి కుటుంభానికి అండగా నిలవాలన్న లక్ష్యంతో రెండు లక్షల రుణ భీమా సౌర్యం కల్పించినట్లు ఆమె అన్నారు. ఈ నేపథ్యంలో 15 సంవత్సరాల నిండి ప్రతి మహిళను సంఘాల్లో చేర్పించాలని ఆమె సూచించారు. గతంలో వయోజనులైనా మహిళలకు మహిళ సంఘాల్లో సభ్యత్వ ఉండేది కాదని నేడు 60 సంవత్సరాల వారికి కూడా సభ్యత్వం కల్పించినట్లు చెప్పారు. బ్యాంకులు మహిళ సంఘాలకు రుణాలు అంధించేందుకు సుముఖత చూపుతున్నాయని మహిళలు కూడా పొందిన రుణాలను సకాలంలో చెల్లిస్తున్నారని అన్నారు. మహిళ సాధికారత పాధించే విధంగా కావాల్సి న చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 5 నుండి 10 లక్షల రూపాయల వరకు వైద్య సేవలు అంధించినట్లు చెప్పారు. పేదలవాళ్ళు కూడ నాణ్యమైన భోజనం చేయాలన్న సకల్పంతో ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం పంపిణి చేస్తుందని చెప్పారు. ఎస్సీ ఎస్టీ, మైనారిటి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్, చించల్‌పేటలో ఎమ్మెల్యే యాదయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని కితాబు నిచ్చారు. శాఖ పరమైన ఏలాంటి పనులలైనా గ్రామానికి అంధించడానికి స్థిదంగా ఉన్నట్లు చెప్పారు. తనకు మంత్రి పదవి రావడంలో యాదయ్య తోడ్పాటు ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్లు బడి ఉందని అన్నారు. ఈ నేపథ్యంలోనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తన చేపడుతుందని అన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధి చిరకాల స్వప్నమని అన్నారు. అన్ని విధాల అభివృద్ధిని సాధించిన తృప్తి నేడు కలిగిందని అన్నారు. అందుకు ప్రస్తుత, గత ప్రభుత్వం సహకారం ఉందని చెప్పారు. అందుకు ధ్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, ఆర్డీవో వాసుచంద్ర, డీఆర్డీవో శ్రీనివాస్, డిపివో జయసుధ, డిడబ్ల్యువో కమలాకర్‌రెడ్డి, వ్యసాయ శాఖాధికారి రాజరత్నం, పశు సంరక్ష శాఖ అధికారి సదానందం, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్, గ్రథాలయ సంస్థ చర్యన్ మధు సూదన్‌రెడ్డి, పిఎసిఎస్, ఏఎంసి చర్మన్లు రాంరెడ్డి, గీతా సింగ్, తహశీల్దార్ బుచ్చయ్య, ఎంపిడివో అనురాధ, ఎవో జ్యోతి, ఎంపివో విజయ్‌కుమార్, ఎపిఒ లక్ష్మీదేవి, ఎపిఎం దేవయ్య, నాయకులు రంగారెడ్డి, నాగిరెడ్డి, నర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, శ్రీనివాస్, బాల రాజు, చిట్టి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. మంత్రుల రాకను అడ్డుకోవాలని యత్నించిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్‌లు చేశారు.

# నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ మరణం బాధాకరం

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** నాగాలాండ్ గవర్నర్ లాగణేషన్ మరణం బాధాకరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. లా గణేషన్ జీవితకాలం భారతీయ జనతా పార్టీ కోసం పనిచేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర పార్టీ ఇంచార్జ్‌గా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఇటీవల నాగాలాండ్ పర్యటనలో భాగంగా లా గణేషన్ చూపిన ఆప్యాయత మరువలేనిదని అన్నారు.లా గణేషన్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తున్నా లా గణేషన్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు. నాగాలాండ్ గవర్నర్ లాగణేషన్ ఆకస్మికంగా మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు అన్నారు. రాజ్యసభ సభ్యులుగా, తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో అనేక బాధ్యతలను నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి పార్టీ ఇంచార్జ్‌గా వ్యవహరించిన పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అన్నారు. జాతీయ భావంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో సేవలందించిన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు వారితో కలిసి పార్టీ అభ్యున్నతికి పనిచేశారని అందరితో కలుపుగోలుగా ఉంటూ ఉత్సాహాన్ని కల్పించేవారు అన్నారు. తన జీవితకాలం పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి. లా గణేషన్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# శరవేగంగా కొత్త రైల్వే ట్రాక్ పనులు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ నుంచి ఉత్తరాదికి ట్రైన్ ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కాజీపేట- బల్లార్షా మార్గంలో మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణం కొనసాగుతుంది. రూ.వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నిర్మాణ పనులు 88 శాతం పూర్తయ్యాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. ప్రస్తుతం రూ. వేల కోట్ల అంచనా వ్యయంతో 234 కిలోమీటర్ల పొడవైన నాలుగో లైన్ కోసం ఫైనల్ లొకేషన్ సైతం సర్వే పూర్తయిందన్నారు.ప్రయాణీకులు ఇబ్బందులు ఉండవని, ఇక సరుకు రవాణా మెరుగుపడుతుందని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాలకు రైలు రవాణాకు కీలకమైన కాజీపేటబల్లార్షా మార్గంలో రైళ్ల వేగాన్ని సైతం పెంచేందుకు రైల్వేశాఖ చర్యలు తీసుకుంటోందని తెలిపారు.పనులు తుదిదశకు రాగానే..నాలుగో రైల్వే లైన్ నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. అయితే మూడవ లైన్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2,063 కోట్లతో 205 కిలోమీటర్ల మార్గంలో 177 కిలోమీటర్ల పనులు ఉండగా.. తెలంగాణలో మొత్తం 159 కిలోమీటర్ల మార్గంలో 131 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి. రేచిని రోడ్‌బెల్లంపల్లిమందమర్రి, ఆసిఫాబాద్‌సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య మిగిలిన 28 కిలోమీటర్ల పనులు వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా మహారాష్ట్రలో 46 కిలోమీటర్ల మార్గంలో పనులన్నీ పూర్తయ్యాయని, 80 శాతం మార్గం తెలంగాణలో ఉండగా,మిగిలినది మహారాష్ట్రలో ఉంది.అధికారులు సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసి ఆగస్టులో రైల్వే బోర్డుకు సమర్పించనున్నారు. ఈ మార్గం దేశంలో ఉత్తరాదిని దక్షి ణాదితో కలిపే గ్రాండ్ ట్రంక్ రూట్‌లో భాగమని, గూడ్స్, ప్రయాణికుల రైళ్లు ఎక్కువగా తిరగడం వల్ల ఈ మార్గం రద్దీగా ఉంటుందని వెల్లడించారు. మూడో, నాలుగో లైన్లు పూర్తయితే.. గూడ్స్ బండ్లకు ప్రత్యేక ట్రాక్ అందుబాటులోకి వస్తుంది. ముఖ్యంగా సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ, పాట్నా, లక్నో వంటి ప్రధాన నగరాలకు బొగ్గు, సిమెంట్ వంటి సరుకుల రవాణా కూడా వేగవంతమవుతుంది.

# ప్రత్యేక రైళ్లలో తేదీలు మార్పు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో పలు అభివృద్ధి పనుల కారణంగా పలు రైళ్లు చర్లపల్లి, నాంపల్లి, కాచిగూడ స్టేషన్ల నుంచి బయలుదేరుతాయి. అయితే వీటిలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ఉన్నాయని దక్షిణ మధ్య రైల్వే శాఖ వెల్లడించింది. అయితే చర్లపల్లి నుంచి నడిచే పలు వీక్లీ స్పెషల్ ట్రైన్స్ పొడిగించినట్లు పేర్కొన్నారు. కొన్నిరైళ్లను తాత్కాలికంగా ఇతర స్టేషన్ల నుంచి నడుపుతున్నారు. చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వరకు వెళ్లే ప్రత్యేక రైలు సెప్టెంబర్ 2వ తేదీ వరకు ప్రతి శుక్రవారం నడుస్తుంది. అదేవిధంగా కాకినాడ టౌన్ చర్లపల్లి (07032) ప్రత్యేక రైలు సెప్టెంబర్31 వరకు ప్రతి ఆదివారం కొనసాగుతుంది. ఇక నాందేడ్‌తిరుపతి (07015) ప్రత్యేక రైలు 2026 మార్చి 28 వరకు ప్రతి శనివారం, తిరుపతినాందేడ్ (07016) ప్రత్యేక రైలు 2026 మార్చి 29 వరకు ప్రతిఆదివారం స్పెషల్ రాకపోకలు సాగిస్తాయని వివరించారు. అమృత్‌భారత్ పథకం కింద సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌లో అత్యాధునిక సౌకర్యాల ఏర్పాటుకై నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తికాగానే రైళ్లు యథావిధిగా నడుస్తాయని అధికారులు స్పష్టం చేశారు.

# అన్నదాతకు కూలీల టెర్రర్

### భారీగా పెరిగిన రేట్లు

### వరి, పత్తి పంటలకు కూలీల కష్టాలు

### ఇతర రాష్ట్రాల నుండి తీసుకొస్తున్న రైతులు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజను ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు కూలీల కొరతను ఎదుర్కొంటున్నారు. ఏటా సాగు విస్తీర్ణం పెరుగుతుండగా, అందుకు అనుగుణంగా కూలీలు లేక వ్యవసాయ పనులకు తీవ్ర అవాంతరాలు కలుగుతున్నాయి. ప్రధానంగా వరి, పత్తి వంటి ప్రధాన పంటలకు నాట్లు వేసే సమయంలో కూలీల కొరత అన్నదాతలను వేధిస్తోంది. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ పనులకు ఒక జిల్లా నుండి మరొక జిల్లాలకు కూలీలు వచ్చే వారు. ఇప్పుడా పరిస్థితి లేదు. వ్యవసాయ పనులకు బదులుగా ప్రత్యమ్నాయ పనులు చూసుకోవడంతో కూలీల సమస్య రానురాను తీవ్రతరం అవుతోంది. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకువచ్చి సాగు చేస్తున్నారు. మెట్ట తదితర ప్రాంతాల్లో వర్షాలు కురియడంతో నేలలు తడిశాయి. ఈ సమయంలో పత్తి విత్తనాలు నాటితే మొలకలు బాగా వచ్చి పంట ఏపుగా పెరుగుతుందని భావిస్తున్న రైతులు అందుకు అనుగుణంగా పనుల్లో నిమగ్నమయ్యారు. పత్తి విత్తనాలు నాటేందుకు ఒకటి రెండు చోట్ల యంత్రాలు అందుబాటులో ఉన్నా 75 శాతం మంది రైతులు తప్పనిసరిగా కూలీల మీదే ఆధారపడాల్సిన పరిస్థితి తప్పనిసరి అయ్యింది. ఈ పరిస్థితుల్లో కూలీలు దొరకక పోవడంతో నేల తడిగా ఉన్న సమయంలోనే విత్తనాలు నాటకపోవడం వల్ల పంటల దిగుబడులుతగ్గే అవకాశం ఉందని రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మరోపక్క వరి నాట్లు వేసేందుకు అవసరమైన యంత్రాలు లేకపోగా, వాటి ధరలు భాగా పెంచేయడంతో సన్న, చిన్నకారు రైతులతోపాటు, మధ్యతరగతి రైతాంగానికి అందుబాటులో లేకుండా పోయాయి. ట్రాక్టర్లు తదితర వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగడంతో రైతులకు సాగు చేయడం తలకు మించిన భారంగా పరిణమించింది. నారుమడి, పొలం దున్నడానికి 8,500 రూపాయలు, చదును చేయడం, వేయడం 2,500 రూపాయలు, గట్లు చెక్కడం, పెట్టడానికి 1,600 రూపాయలు, వరి నాట్లకు 5,500 రూపాయల చొప్పున వసూలు చేస్తుండడంతో సామాన్య రైతులకు అందుబాటులో లేకుండా పోయాయి. పలు జిల్లాల రైతులు ఉత్తరప్రదేశ్, బీహార్, కర్నాటక, మహా రాష్ట్ర, చత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకొస్తున్నారు. కూలీల కొరత ఏర్పడడంతో కూలీ ధరలు పెంచేశారు. రోజు 800 రూపాయలకు పైగా ఇస్తేనే కాని కూలీలు రావడం లేదు. దీంతో పెట్టుబడి ఖర్చులు గత యేడాదికంటే ఈసారి బాగా పెరిగాయని రైతులు అంటున్నారు.

# పోలవరం కాఫర్‌డ్యామ్ స్వల్ప కుంగుబాటు

### పది అడుగుల వెడల్పు

### ఎనిమది అడుగుల

### లోతు చిన్నగోతి

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాం ఎడమ వైపు ఎగువన స్వల్పంగా కూలిపోవడం నీటిపారుదల శాఖ అధికారులు గర్తించారు .పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యాం వద్ద మట్టి కుంగడంతో ఎన్‌డిఎస్‌ఎ కేంద్రప్రభుత్వం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం డ్యాంభద్రతపై చర్చకు దారితీసింది. సిడబ్ల్యుసి అధికారి చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో పోలవరండ్యాం కోసం నిర్మించిన నిర్మాణాలు గతంలో కొట్టుకు పోయి భారీగా ఆర్థిక నష్ఠం కలిగింది.ప్రస్తుతం 10 అడుగుల వెడల్పు. 7 నుంచి 8 అడుగుల లోతున చిన్నగోతి ఏర్పడింది. శుక్రవారం ఉదయం దీన్ని గుర్తించిన అధికారులు యుద్ధప్రాతిపదికన ఆ ప్రాంతాన్ని పటిష్ఠపరిచే పనులు పూర్తిచేశారు. ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం +28 మీటర్ల వద్ద ఉంది. పైగా ఎగువనే నిర్మాణంలో వాడిన మెటిరియల్ మట్టి పడిపోయింది తప్ప దిగువ నుంచి ఎలాంటి సమస్య లేదు. దిగువన ఇప్పటికే బట్రస్ డ్యాం నిర్మాణం పూర్తి చేసినందువల్ల ఎగువ కాఫర్ డ్యాం కట్టడానికి వచ్చిన సమస్య ఏమీ లేదని జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి తెలిపారు. ఆయనతో పాటు పోలవరం ఎస్ఈ రామచంద్రరావు ఆ ప్రాంతాన్ని సందర్శించినారు. మట్టి మెటిరియల్ జారినంత మేర పటిష్ఠపరిచే పనులు చేయించారు. ప్రధాన జలాశయం నిర్మాణమయ్యేలోపు నీటిని మళ్లించేందుకు వీలుగా నిర్మించిన తాత్కాలిక కట్టడమే ఇది. ఎగువ కాఫర్ డ్యాం కడుతారు. దీనికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే విదేశీ నిపుణుల బృందం సిఫార్సు మేరకు బట్రస్ డ్యాం నిర్మించారు. ఎగువ కాఫర్ డ్యాం పైనుంచి పోశమ్మ గండి వైపు (అల్లూరి సీతారామరాజు జిల్లా) నుంచి వాహనాలు కూడా ప్రయాణిస్తున్నాయి. 2022 ఆగస్టులో గోదావరికి భారీ వరదలు వచ్చాయి. అప్పట్లో మరింత పరద పెరుగుతుండేమోనన్న ఉద్దేశంతో ఎగువ కాఫర్ డ్యాం వెడల్పు 9 మీటర్లు ఉండేలా,ఎత్తు మరో 2 మీటర్ల మేర పటిష్టం చేశారు. అలా పైన పెంచిన ప్రాంతంలో మాత్రమే ఇప్పుడు కొద్దిగా జారిందని అధికారులు వివరించారు. మళ్లీ వాహనాల రాకపోకలు కూడా ప్రారంభమయ్యాయని, సమస్య ఏమీ లేదని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ ఏర్పాటు చేశామని వెల్లడించారు.

# వాజపేయి పాలన దేశానికి స్వర్ణయుగం


శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని వాజపేయి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తదితరులు

### బిజెపి కార్యకర్తతోపాటు అంతా ఆయన అడుగుజాడల్లో నడవాలి

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని వాజపేయి పాలన భారతదేశ చరిత్రలో స్వర్ణ యుగమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. శనివారం అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు డా. ఎస్. ప్రకాష్ రెడ్డి, మాధవి, సీనియర్ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి ఒకసారి 13 రోజులు, మరోసారి 13 నెలలు, తర్వాత నాలుగున్నర సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేశారన్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. ఆర్థికంగా కూడా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన పాలన ఒక నిదర్శనంగా పేర్కొన్నారు. గ్రామీణ సడక్ యోజన, ప్రధాన మంత్రి స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్ట్ ద్వారా జాతీయ రహదారులు, ఎయిర్ పోర్టులు వంటి అనేక మౌలిక వసతుల నిర్మాణాలు జరిగాయని, ఫోక్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన సమయంలో ప్రపంచంలోని అనేక దేశాలు భారత్‌పై ఆంక్షలు విధించినప్పటికీ వాజపేయి నాయకత్వంలోని ప్రభుత్వం ఏమాత్రం వెనుకడుగు వేయకుండా దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపించారన్నారు. బియ్యం, గోధుమల వంటి ముఖ్యమైన ధాన్యాల సరఫరా, ఎగుమతి వ్యవస్థలో మార్పులు ఆయన పాలనలోనే చోటుచేసుకున్నాయి. వాజపేయి జయంతిని ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం, బిజెపి "గుడ్ గవర్నెన్స్ డే"గా నిర్వహిస్తుందని, వాజపేయి స్వయంసేవక్ సంఘ్ ప్రచారకుడిగా తన జీవితం ప్రారంభించి, ఆర్ఎస్ఎస్ నుంచి భారతీయ జనతా పార్టీలో చేరి దేశ ప్రధానిగా కావడం ఆయన అసామాన్య వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దిన ఆర్ఎస్ఎస్‌కు మనమంతా రుణపడి ఉన్నామని, వాజపేయి లాంటి మహనీయులను దేశానికి అందించిన ఆర్ఎస్ఎస్, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంటి నాయకులను కూడా తీర్చిదిద్దిందని అన్నారు. రహదారుల నిర్మాణం ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించిన వాజపేయి ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన దార్శనిక నాయకుడని, కొందరు ఆర్ఎస్ఎస్‌పై తప్పుగా మాట్లాడుతున్నారు. కానీ ఆర్ఎస్ఎస్ భారతదేశంలో పుట్టిన, భారతదేశం కోసం పుట్టిన సంస్థ అన్నారు. విమర్శకుల్లా చైనా, పాకిస్థాన్ ప్రయోజనాల కోసం మాట్లాడే పార్టీ కాదన్నారు. పేదలకు ఇండ్లు కల్పించాలనే సంకల్పంతో వాజపేయి గారు వాంబే అనే పథకాన్ని ప్రారంభించారు. అప్పట్లో దత్తాత్రేయ పార్లమెంట్ సభ్యులుగా ఉండగా, ఈ పథకం కింద అనేక మంది పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చారు.

ఇప్పటికీ వారు ఆ ఇళ్లలో నివసిస్తూ లబ్ధి పొందుతున్నారు. కానీ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సిఎం రేవంత్ రెడ్డి అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టారు. రూ.22,500 కోట్లు కేటాయించి ఇండ్లు నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు కడతామని హామీ ఇచ్చిందని, కానీ 19 నెలలు గడిచినా ఇప్పటి వరకు ఇండ్లు ఇచ్చిన దాఖలాల్లేవు. నిజమైన పేదలకు ఇండ్లు ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించే ప్రయత్నం జరుగుతోంది. దీని వలన అర్హులైన పేదలు మోసపోతున్నారన్నారు. అటల్ బిహారీ వాజపేయి ఆదర్శపురుషుడని, ఆయన పాలన మనకు స్ఫూర్తి అన్నారు. మార్గదర్శనం. బిజెపి కార్యకర్తలు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు, ప్రతి రాజకీయ నాయకుడు కూడా ఆయన ఆశయబాటలో నడవడానికి కృషి చేయాలని కోరుతున్నానని అన్నారు.

### మేఘ విస్ఫోటనం ఇంత భయానకంగా ఉంటుందా?

### ఆందోళనతో యాత్రికులు

### వాహనాలను వదిలి పరుగులు

# కిస్త్‌వాడ్ క్లౌడ్‌బరస్ట్ భయానక ఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లోని కిస్త్‌వాడ్ జిల్లా చిషోటి గ్రామంలో గురువారం ఉదయం పెనువిధ్వంసానికి కారణమైన భారీ మేఘ విస్ఫోటనం (క్లౌడ్ బరస్ట్) తాలుకు వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోలో క్లౌడ్ బరస్ట్ సంభవించిన సమయంలో తలెత్తిన పరిస్థితులు, అక్కడికి సమీపంలో గల మచ్చైల్ మాత ఆలయానికి వచ్చిన భక్తులు తమ వాహనాలను వదిలి చెల్లాచెదురుగా పారిపోతుండడం స్పష్టంగా వుంది. క్లౌడ్ బరస్ట్ సమయంలో చిషోటి గ్రామంలో సుమారు వెయ్యి మంది వరకు యాత్రికులు, గ్రామస్తులు ఉండగా ఈ సమయంలో ఒక్కసారిగా విరుచుకుపడ్డ వరదల వల్ల ఇళ్లతో పాటు తాత్కాలిక నిర్మాణాలు, వాహనాలు కొట్టుకుపోయాయి. ఈ ఘటనలో 60 మందికి పైగా మరణించగా వంద మందికి పైగా గల్లంతయ్యారు. మరో 200 మంది వరకు గాయపడ్డారు. ఒక్కసారిగా పోటెత్తిన వరద ఉధృతి కారణంగా అక్కడ వున్న యాత్రికులు, గ్రామస్తులు ప్రాణాలు కాపాడుకోవడానికి హాహాకారాలు చేయడం, భయంతో అరుస్తూ పరుగెత్త డం విడియోలో స్పష్టంగా కపిపించింది. ఇదే విడియోలో వరద ఉధృతి మరింత దగ్గరగా రావడం కనిపించింది. నదులు, వాగులు, ఉప్పొంగి ప్రవ హిస్తూ పలు నిర్మాణాలను, చెట్లను పెకిలించుకు పోవడం కనిపించింది. వరద నీటి ధాటికి బండరాళ్లు, చెట్లు కొట్టుకుపోగా వాటి కింద అనేక మంది కూరుకుపోయి వుంటారని స్థానికులు చెబుతున్నారు. మృతుల్లో భద్రతా బలగాలకు చెందిన వారు కూడా వున్నారు. జమ్మూ కాశ్మీర్‌కు చెందిన అవు ట్‌లెట్ జమ్మూ లింక్స్ ఈ వీడియో పోస్ట్ చేసింది. వరద ప్రారం భమైన తరువాత నిలిపివున్న వాహనాల్లో కొన్ని ఒక్కసారిగా నీటిలో మునిగి పోవడం, మరికొన్ని కొట్టుకు పోవడం ఈ వీడియోలో కనిపించింది. కాగా శిథిలాల్లో చిక్కుకుపోయిన వారిని ఆసుపత్రికి తరలించగా వీరిలో 40 మంది పరిస్థితి తీవ్రంగా వుందని వైద్యులు తెలిపారు. ఈ వరదల్లో నివాస గృహాలతో నాటు ప్రభుత్వ భవనాలు, మూడు దేవాలయాలు, నాలుగు వాటర్ మిల్లులు, 30 మీటర్ల పొడవైన వంతెన, 20కి పైగా వాహనాలు కొట్టుకుపోయాయని అధికారులు తెలిపారు.

# అమాయకులకు ఆశ చూపి శిశువులను విక్రయించాం

### సృష్టి ఫెర్టిలిటీ కేసులో నేరాన్ని అంగీకరించిన నిందితురాలు డా.నమ్రత

### సరోగసీ ప్రక్రియనే లేదని డిసిపి వెల్లడి

### బాధితుల నుంచి రూ.30 లక్షల వసూలు

### ఏజెంట్లతో అక్రమ దందాకు తెర

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సికిందరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నా యి. అమాయక మహిళల ఆర్థిక పరిస్థితి ఆసరగా చేసుకొని సరోగసి పేరిట గర్భినుల శిశువులను కొనుగోలు చేసి దంపతులేని వారికి ఇచ్చినట్లు నిర్వాహకురాలు డా. నమ్రత శనివారం హైదరాబాద్ పోలీసుల ముందు నేరాన్ని అంగీకరించింది. సుమారు ఇరవై రోజులుగా కొనసాగిస్తున్న దర్యా ప్తులో ఎన్నో అక్రమాలు బయటపడ్డాయి. అయితే నేరాంగీకార పత్రంలో పలు కీలక అంశాలను పోలీసులు నమోదు చేశారు. ఇందులో ఏపీలోని విజయవాడ, విశాఖ, తెలంగాణలోని సికిందరా బాద్‌లో ఫెర్టిలిటీ సెంటర్లనే ఏర్పాటు చేశారని,సరోగసి పేరుతో పిల్లలు లేని బాధితుల రూ.30 లక్షల వరకు డబ్బులు తీసుకున్నారని పేర్కొన్నారు. అక్రమ దందాకు ఆయా నగరాల్లో పదుల సంఖ్యలో ఏజెంట్లను నియ మించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. అంతేకాకుండా ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బుల ఆశచూపి శిశువుల విక్రయానికి అక్రమంగా ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని వేరు చేసి సరోగసి ద్వారా పుట్టినట్లు నమ్మిస్తారు. దీంతో పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు నమ్రత ఒప్పుకున్నట్లు డిసిపి రష్మిపెరుమాళ్ వెల్లడించారు.


డా. నమ్రత

**ఫిర్యాదుతో వెలుగులోకి..**

జూలై 27న సృష్టి ఆస్పత్రిపై ఓ దంపతులు ఫిర్యాదు చేయడంతో లోగుట్టు అక్రమాలు వెలుగుచూశాయి. కేసు నమోదు చేసుకొని పోలీసులు లోతుగా దర్యాప్తు చేయడంతో అమ్మతనానికి మచ్చ పడేలా డాక్టరు వ్యవహరించదనే తెలుస్తుంది. సదరు నిందితురాలైన నిర్వహకురాలు డా. నమ్రత విశాఖలో డా.కల్యాణి, టెక్నిషియన్ చెన్నారావులతో పాటు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ఎనస్తీషియన్ సదానంద్‌లను అరెస్టు చేసింది తెలిసిందే. సరోగసి పద్ధతి ద్వారా పిల్లలు లేని వారికి ప్రయోజనం చేకూరుస్తామని నమ్మబలికి నమ్రత వేరే వారి శిశువులకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలతో నేరాన్ని అంగీకరించడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చానీయాంశమైంది. విచారణ చేపట్టిన పోలీసులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు సరైన అనుమతులు లేవని, సదరు హాస్పిటల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లకు 2021లోనే గడువు తీరాయని గుర్తించారు. అంతేకాకుండా సంతానం కలగని దంపతులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు వెళ్లిన అనంతరం దంపతులకు డాక్టర్ నమ్రత పలుటెస్ట్‌లు నిర్వహించి ఐవీఎఫ్ సాధ్యం కాదని సరోగసీ ద్వారా బిడ్డను పొందవచ్చని చెప్పి మోసం చేశారని డీసీపీ అన్నారు. సరోగసీ కోసం రూ.30 లక్షలు ఖర్చు అవుతుందని, విశాఖకు చెందిన ఓ దంపతులను ఒప్పించానని నమ్రత ఒప్పించినట్లు రష్మి పెరుమాళ్ తెలిపారు. ఆ దంపతుల నుంచి అండం, వీర్యం సేకరించి సరోగసీ చేస్తున్నట్లు చేస్తారని చెప్పారు. విశాఖలోని ఓ గర్భిణిని సరోగసీ మదర్ అని చూపించి మోసం చేశారన్నారు. కొన్నాళ్ల గడిచిన తర్వాత విశాఖ హాస్పిటల్‌లో ఓ బాబును పిల్లలు కావాలనుకునే దంపతులకు ఇచ్చారు. సరోగసీకి అంగీకరించిన మహిళ అదనంగా డబ్బు అడుగుతున్నట్లు చెప్పి డాక్టర్ వాటిని తీసుకున్నట్లు విచారణలో గుర్తించామని డిసిపి తెలిపారు. ఈ కేసులో డాక్టర్ నమ్రత అసలు సరోగసీ పద్ధతే చేయలేదు. శిశువు వద్దనుకున్న ఓ మహిళకు రూ.90వేలను చెల్లించారు. ఆమెకు శిశువు జన్మించగానే తీసుకున్నారు. ఆ తర్వాత దంపతులకు అను మానం వచ్చి డీఎన్ఏ టెస్టు చేయిస్తే మ్యాచ్ కాకపోవడంతో ఆ బిడ్డ తమకు చెందినది కాదని తేలినట్లు డిసిపి రష్మి పెరుమాళ్ తెలిపారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాహకులు చాలా నిబంధనలను ఉల్లంఘించారని వివరించారు.

# సెప్టెంబరు 15లోగా చేపపిల్లల పంపిణీ

### సర్కార్ గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మత్స్యకారులకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ఉచితంగా చేపపిల్లల పంపిణీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు నెలాఖరులోగా టెండర్లు పూ ర్తి చేసి, సెప్టెంబరు 15లోగా చేప పిల్లల పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. దీంతో అధికారులు 2025-26 సంవత్సరం కోసం ఉచిత చేపపిల్లల పంపిణీకి షెడ్యూల్ ప్రకటించారు. ఈ నెల 18 నుంచి 30 వరకు టెండర్లు స్వీకరించనున్నట్టు తెలిపారు. తాజాగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో చేపపిల్లల పంపిణీకి ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. దీంతో చేప పిల్లల పంపిణీకి అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. వారంలో రోజుల్లోగా సాగునీటి శాఖల నివేదిక మేరకు జిల్లాలోని చెరువుల్లో నీటి సామర్థ్యాన్ని బట్టి చేప పిల్లలు పంపిణీచేయనున్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఏటా ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తోంది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ చేప పిల్లల పంపిణీకి మత్స్య శాఖ అధికారులు ప్రణాళికను రూపొందించారు. రాష్ట్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని చెరువులు, జలాశయాల్లో చేపపిల్లలను వదలాల్సి ఉన్న నేపథ్యంలో అధికారయంత్రాంగం అందుకు సమాయుత్తమవుతోంది. మరోపక్క పాత బకాయిలు ఇప్పిస్తేనే చేప పిల్లలు సరఫరా చేస్తామని వ్యాపారవర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# కొత్తగా 1,96,890 మంది రైతులకు బీమా

### అత్యధికంగా నల్లగొండ జిల్లాకు లబ్ధి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత 2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను కొత్తగా 1,96,890 మంది రైతులకు బీమా అమలు కానుంది. ఈ ఏడాది అత్యధిక సంఖ్యలో రైతులు ఈ పథకంలో చేరడం విశేషం. రైతు బీమా కొత్త సీజన్ ఆగస్టు 14 నుంచి ప్రారంభమైంది. ఈ నెల 13 వరకు దరఖాస్తులు స్వీకరించిన అధికారులు వాటిని పరిశీలించి, 1,96,890 మంది కొత్త రైతులు బీమాకు అర్హులని లెక్క తేల్చారు. గతంలో బీమా ఉన్న 40,19,958 మంది రైతుల బీమాను రెన్యువల్ చేశారు. దీంతో మొత్తం 42.16 లక్షల మంది రైతులకు 2026 ఆగస్టు 14 వరకు బీమా రక్షణ కొనసాగుతుంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి అదనంగా 1,181 మందిని చేర్చారు. జూన్ 5, 2025 వరకు కొత్తగా పట్టాదారు పాసుబుక్కులు పొందిన 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల రైతులు ఈ పథకానికి అర్హులుగా పరిగణలోకి తీసుకున్నారు. కాగా గతంలో రూ.3,400 ఉన్న ప్రీమియం ఇప్పుడు రూ.3,225కి తగ్గింది. 2024–25 బీమా సంవత్సరంలో 25 వేలకు పైగా క్లెయిమ్‌లు నమోదయ్యాయి. దీని ద్వారా ఒక్కో క్లెయిమ్‌కు రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.1,300 కోట్లకు పైగా పరిహారం రైతు కుటుంబాలకు అందించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఇక రైతు బీమా లబ్ధిదారుల సంఖ్యలో నల్గొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ జిల్లాలో అత్యధికంగా 2,98,037 మంది రైతులకు బీమా సౌకర్యం కల్పించారు. కొత్తగా 12,212 మంది రైతులు చేరగా, 2,85,825 మందికి రెన్యువల్ చేశారు. తరువాత సంగారెడ్డి జిల్లాలో 2,12,335 మందికి, ఖమ్మం జిల్లాలో 2,04,951 మందికి బీమా అవకాశం దక్కడంతో అవి రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

# సహాయకచర్యలు వీలుగా కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 16:** తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ, అత్యంత భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర స్థాయిలో ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) కార్యాలయంలో ప్రత్యేకంగా ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. రహదారుల్లో ఇబ్బందులు, ఇంజినీరింగ్ సమస్యలు తలెత్తితే ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా 040–35174352 టోల్‌ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. ప్రతి సర్కిల్ స్థాయిలో సూపరింటెండెంట్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఉన్న కార్యాలయాల్లోనూ కంట్రోల్ రూమ్‌లను ఏర్పా టు చేశారు. క్షేత్రస్థాయిలో అత్యవసర పరిస్థితులు తలెత్తితే స్థానిక అధికా రులు వెంటనే స్పందించేలా చర్యలు తీసుకున్నారు. ప్రజలు కూడా ఎక్కడైనా రహదారులు దెబ్బతిన్నా, కల్వర్టులు కూలినా, గండ్లు పడినా వెంటనే సంబంధిత నెంబర్లకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# శిబుసోరెన్‌కి సిఎం రేవంత్‌రెడ్డి నివాళి

### కుటుంబసభ్యులకు ఓదార్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 16:** దివంగత మాజీ సిఎం శిబు సోరెన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం ఆయన జార్కండ్‌కు వెళ్లారు. రామ్‌గఢ్ జిల్లాలోని నెమ్రా గ్రామంలో జార్కండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ సంస్మరణ సభలో ఆయన పాల్గొని నివాళులు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఎం హేమంత్ సోరెన్, భార్య ఎమ్మెల్యే కల్పనా సోరెన్, కుటుంబ సభ్యును కలిసి ఆయన సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా జార్కండ్ సిఎం హేమంత్ సోరెన్‌తో సిఎం రేవంత్‌రెడ్డి కాసేపు ముచ్చటించారు. కాగా, ఈనెల 4న జార్కండ్ మాజీ సిఎం, జార్కండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపకుడు శిబుసోరెన్ కన్ను మూశారు.



# హైదరాబాద్‌లో డ్రైవర్‌లేని బస్సు పరుగులు

### ఓ కళాశాల క్యాంపస్‌లో తొలిసారిగా ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** టెక్నాలజీతో మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా మారింది. ఇంటిపనులకు ఎన్నో యంత్రాలు చకాచకా పనులు చేసి టైంనే ఆదా చేస్తుంది. తాజాగా డ్రైవర్ లేకుండా గమ్యాస్థానాలకు చేర్చే రెండు బస్సులు హైదరాబాద్‌లో పరుగులు పెడుతున్నాయి. దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన బస్సును హైదరాబాద్‌లోని ఐఐటీ టెక్నాలజీ ఇన్నోవేషన్ హాబ్ ఆన్ ఎటాన్‌మన్ నావిగేషన్ పరిశోధన విభాగం డెవలప్ చేసింది. ఒక బస్సు 6సీట్లు, మరొకటి 14సీట్లు ఉన్న రెండు బస్సులు రయిరయ్యినా దూసుకపోతున్నాయి. ప్రస్తుతం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌లో రాకపోకలు సాగిస్తున్నాయి. ఇదిలా ఉండగా బస్సుపై కొన్ని విమర్శలు సైతం వెలువెత్తుతున్నాయి. టెక్నాలజీ ఎంతో మేలేనని, మనిషి జీవనశైలిని కాలరాయోద్దని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఏదైన జరగానికి ఘోరప్రమాదాలు జరిగతే బాధ్యులు ఎవరు వహిస్తారని ప్రశ్నిస్తున్నారు.

# 36 తులాల బంగారం చోరీ కేసులో పురోగతి

### పోలీసుల అదుపులో నిందితుడు?

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 16, ప్రభాతవార్త:** చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో భారీ దొంగతనానికి పాల్పడిన నిందితుడిని స్థానిక క్రైం పోలీసులు 24 గంటల వ్యవధిలో పట్టుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. వివేక్ నగర్ లోని దిట్టకవి ఎనక్లేవ్ రెండవ అంతస్తులో వృద్ధదంపతులు మీదానిలో పనిచేసే రిటైర్ అయిన లక్ష్మీ మ్నారాయణ తన భార్యతో కలిసి నివాసముంటున్న ఇంట్లో 36 తులాల బంగారు నగలు, 35 వేల రూపాయలు దొంగతనం జరిగిన విషయం తెలిసింది. దొంగతనం జరిగిన నాటి నుంచి క్రైం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సీసీఫుటేజీల ఆధారంగా నిందితుడిని పట్టుకుని బంగారాన్ని కూడా రికవరీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కాగా దొంగతనానికి పాల్పడిన వారు సోలాపూర్ ప్రాం తానికి చెందిన వ్యక్తి అని తెలుస్తోంది. పూర్తి వివరాలు ఆదివారం పోలీసులు మీడియాకు వివరించే అవకాశం ఉంది.

# వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వ్యవసాయం రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. దీనికి సంబంధించి రైతులకు రియల్‌టైమ్, వాతావరణ సలహా సేవలను అందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ లను ఉపయోగించనున్నారు. రుతుపవనాల సమయంలో అభివృద్ధి చేయబడిన ఇంటెలిజెంట్ సిస్టమ్స్ అడ్వైజరీ టూల్, పైలట్ చేయబడిన డిజిటల్ ప్లాట్ ఫామ్‌గా అందుబాటులోకి తీసుకొస్తోంది. సంక్లిష్ట వాతావరణం, వ్యవసాయ డేటాను వ్యక్తిగతీకరించిన, సైన్స్ ఆధారిత సలహాగా సరళీకరించ డానికి ఇంటిలిజెంట్ సిస్టమ్స్ ఆధారిత వ్యవస్థగా అప్‌గ్రేడ్ చేయబడుతోంది. వీటి ద్వారా రైతులకు రియల్ టైమ్ వాతావరణ సూచనలు, పంట నమూనాలు మరియు యంత్రాల వినియోగం తదితర వాటి విశ్లేషణలను సమగ్రపరచడం ద్వారా రైతులకు విత్తనాలు, నీటిపారుదల మరియు తెగులు నిర్వహణపై కార్యాచరణ సిఫార్సులను అందిస్తుంది. మారుమూల ప్రాంతాలలో కూడా నిర్ధారించే కృత్రిమ మేధస్సు ఆధారిత వాట్సాప్ బాట్‌తో సహా వినియోగదారు స్నేహపూర్వక డిజిటల్ ఛానెల్‌ల ద్వారా సలహాలు అందించబడతాయి. ఈ అధునాతన పరిజ్ఞానాన్ని తొలుత చిన్న భూస్వామ్య రైతులపై దృష్టి సారిస్తుంది.

# రాష్ట్రవ్యాప్తంగా వైభవోపేతంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా భక్తి, భజనలు, ఆనందోత్సాహాలతో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణ దేవాలయాల్లో భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్ని కృష్ణుడి వేషధారణలో అబ్బాయిలు, గోపికల వేషంలో అమ్మాయిలు అలంకరణతో ఆలయాల్లో ప్రత్యేక శోభ కనిపించాయి. అదేవిధంగా ఉట్టికొట్టే సంబురాలు చేసుకున్నారు. బంజారాహిల్స్‌లోని హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్తులకు రాధా గోవింద, గోదా కృష్ణ, లడ్డు గోపాల్ అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే ప్రతి ఒక్కరికి లడ్డుగోపాల్ ఊంజల (ఝులన్) సేవలో పాల్గొనే అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో నగరంలోని భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి శ్రీకృష్ణుని అనుగ్రహాన్ని పొందారు. ఉదయం 4.30గంటలకు షోడశోపచారసేవతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. అనంతరం శ్రీరాధాగోవింద స్వామికి విశిష్ట పుష్పాలు, నూతన వస్త్రాలు, నైపుణ్యంతో తయారు చేసిన ఆభరణాలతో శృంగార అలంకారం చేశారు. ఉదయం 6 గంటలకు శృంగారంతో దర్శనం ప్రారంభమైంది. ఈ సమయానికి లడ్డుగోపాల్ ఊంజల సేవ మొదలైంది. సర్వలోక శ్రేయస్సు కోసం ఉదయం శ్రీ సుదర్శన నరసింహ హోమం నిర్వహించారు. అనంతరం ఛప్పన్ భోగ్ (56 నైవేద్యాలు) సమర్పణ భక్తుల హృదయాలను రంజింపజేసింది. రాజభోగారతి, మధురభజనలు, కీర్తనలతో దేవాలయం దైవనామస్మరణతో మార్మోగిపోయింది. సంప్రదాయ నృత్యాలు, సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు రోజు మొత్తం భక్తి భావాన్ని పెంపొందించాయి. దొన్న ప్రసాదం నిరంతరం పంపిణీ చేయబడింది. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, అర్ధరాత్రి ఇలా మొత్తం నాలుగు సార్లు విశిష్ట అభిషేకాలు నిర్వహించబడ్డాయి. వాటిలో ప్రధానమైన విశేష 108 కలశ మహాభిషేకం సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమైంది. పంచామృతం, పంచగవ్య, పండ్ల రసాలు, అరుదైన ఔషధ పౌడర్లు, నవరత్నాలు, ప్రత్యేక పుష్పాలు, ఔషధ ద్రవ్యాలతో పాటు భక్తులు సేకరించిన భారతదేశంలోని ఏడు పవిత్ర నదుల జలాలతో స్వామివారికి అభిషేకం చేశారు. తదుపరి హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షులు, సత్యగౌర చంద్రదాస ప్రభు(ఐఐటీ మద్రాస్, ఎంటెక్) భగవాన్ శ్రీకృష్ణ అవతార మహిమపై చేసిన ఆధ్యాత్మిక ప్రసంగం భక్తులను ఆకట్టుకుంది. గీత, భాగవతం శ్లోకాలతో శ్రీకృష్ణ అవతార లక్ష్యం సజ్జనుల పరిరక్షణ, దుష్ట సంహారం, ధర్మస్థాపన తదితర అంశాల గురించి వివరించారు. గీత బోధనలను నిత్యజీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. అనంతరం సాయంత్రం మహా మంగళారతి, ఊంజల సేవ, మధుర భజనలు, సంప్రదాయ నృత్యాలు నిర్వహించబడ్డాయి. అనంతరం అందరికీ మహా ప్రసాదం వడ్డించబడింది. ఈ సందర్భంగా హరేకృష్ణ మూవ్‌మెంట్ కార్యక్రమాలను ప్రతిబింబించే థీమాటిక్ ప్రదర్శనలు హరేకృష్ణ చాలెంజ్, కృష్ణ కిడ్స్, జప క్లబ్, ఐక్య విద్య, ఫోక్ యూత్ బోధనలు, తీర్థయాత్ర, హరేకృష్ణ వాణి మొదలైనవి ఏర్పాటు చేయబడ్డాయి.



# సెప్టెంబరు 21న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయ మహాగర్జన

### జనరల్ రోస్టర్ ఉన్న ఎస్సీ, ఎస్టీలను అడెక్వసీ కింద లెక్కించరాదు

### రిజర్వేషన్ రోస్టర్‌లోనే అడెక్వసీని అమలు చేయాలి

### ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జెఏసి తీర్మానం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జనరల్ రోస్టర్‌లో నియామకం పొందిన ఎస్సి, ఎస్టి ఉద్యోగ, ఉపాధ్యాయులను.. ఎస్సి, ఎస్టి రిజర్వే షన్ కింద లెక్కించ కూడదని.. కానీ గత కొంతకాలంగా ప్రభుత్వాలు ఇదేవిధంగా ఎస్సి, ఎస్టి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మోసం చేస్తున్నారని ఎస్సి, ఎస్టి ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసి విమర్శించింది. ఎస్సి, ఎస్టి ఉద్యోగ, ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయంపై సెప్టెంబర్ 21న మహాగర్జన చేపట్టాలని శనివారం హైదరాబాద్‌లో జరిగిన జెఏసి సమావేశం తీర్మానించింది. ఎస్సి, ఎస్టి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి శనివారం హైదరాబాద్‌లో ఒక ప్రైవేటు హోటల్‌లో ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. జెఏసి సమావేశంలో కల్వదర్శి చైతన్య(బిటిఏ), ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ (టిజిటిటిఎఫ్), రామచందర్ (తెగ), ఎన్.యాదగిరి (బిటిఎఫ్), కొంగల వెంకట్, (ఎస్సి ఎస్టి యుఎస్), బి.గోవింద్ నాయక్ (టిజియుస్), ఎస్.హరి కిషన్ (టిటిఏ), డాక్టర్ బాబూరావు (ఎస్సీ,ఎస్టీ డాక్టర్ అసోసియేషన్), మేడీ రమేష్ (ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్), తులసీదాస్ గైక్వాడ్ (ఎస్సీ, ఎస్టీ సెక్రెట్రియేట్ యూనియన్), డాక్టర్.నరసింహ (ఆయుష్), బబిత కుమారి పీటీఏ), తులసి రామ్ రాథోడ్(టి బేస్), డాక్టర్ తిరుపతి రావు (పబ్లిక్ అండ్ హెల్త్ ఎస్సీ ఎస్టీ యూనియన్), అనసూయ (ఎస్సీ ఎస్టీ హెల్త్ అండ్ స్టాఫ్ అసోసియేషన్). రోహిత్ (హార్టికల్చర్ డిపా ర్ట్‌మెంట్) పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పదోన్నతులలో ఎస్సి, ఎస్టి ఉద్యోగ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఎడె క్వేసీ లెక్కింపులో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు భాగస్వామ్యమై ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితిగా బలమైన జాక్ ఏర్పాటు అయినందుకు ఆనందంగా ఉందన్నారు. జనరల్ రోస్టర్‌లో వెళ్లిపోయిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఖ్యను ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ కింద లెక్కించ కూడదని.. కానీ రిజర్వేషన్ రోస్టర్ కింద లెక్కించి కళ్ళ ముందు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ ఫలాలను రెండు దశాబ్దాలుగా అందకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. జిఓ 2 ద్వారా జనరల్ రోస్టర్‌లో ఉన్న ఎస్సి ఎస్టి ఉద్యోగ ఉపాధ్యాయులను రిజర్వేషన్ రోస్టర్‌లో లెక్కించి రెండు దశబ్దాలుగా వందల మందికి పదోన్నతులు రాకుండా ప్రభుత్వాలు మోసం చేస్తు వస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సి ఎస్టీ ఉద్యోగుల పట్ల చట్టశుద్ధి ఉంటే జనరల్ రోస్టర్ ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులను ఎడెక్వసీ కింద లెక్కించ కూడ దని.. రిజర్వేషన్ రోస్టర్ లోనే ఎడక్వసీని చూసి ఎవరి వాటా వారికి ఇవ్వాలని జెఏసి డిమాండ్ చేసింది. ఎస్సీ ఎస్టీ పదోన్నతులలో కన్సి క్వాన్షి యల్ సీనియారిటీని పకడ్బందీగా అమలు చేయా లని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాలకు ఆర్టికల్ 14,15,16 ఇంద్ర సహాని కేస్‌తో ముడిపెట్టి ఏజెన్సీ గిరిజన హక్కులు లాక్కో వద్దన్నారు. ఏజెన్సీ చట్టాలకు లోబడి ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# యుపిక్స్ మోసం కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

### మీడియా సమావేశంలో వెల్లడించిన విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు

**విజయవాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** యుపిక్స్ మోసం కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే సందర్భంలో సినిమాలకు యానిమేషన్ పేరుతో జరిగిన భారీ మోసంలో యూపిక్స్ గ్రూప్స్‌లో పెట్టుబడులు పెట్టిన వారి సంఖ్య 344 మందిగా విజయవాడ పోలీసులు లెక్క తేల్చారు. 183 మందికి ఆర్థికంగా నష్టం వాటిల్లితే, 136 మంది అయాచిత ఆర్థిక ప్రయోజనం పొందినట్లు గుర్తించారు. మరో 25 మందికి కనీస లబ్ధి కూడా చేకూరలేదని కనుగొన్నారు. మొత్తంగా 592.72 కోట్ల రూపాయల వరకు యూపిక్స్‌లో పెట్టుబడులు పెట్టారని, రూ. 201.55 కోట్లవరకు నష్టపోయినట్లు పూర్తి సాంకేతికంగా నిర్వహించిన దర్యాప్తులో బయటపెట్టారు. ఈ కేసులో మొత్తం నలుగురు కీలక నిందితులుగా విజయవాడ నగర పోలీసుకమిషనర్ ఎస్.వి. రాజ శేఖర్‌బాబు పేర్కొన్నారు. విజయవాడ సత్యనారాయణ పురం పోలీసు స్టేషన్ పరిధిలోని ఆదిశేషయ్య వీధిలో యూపిక్స్ కంపెనీని ప్రారంభించి, ఎక్కువ లాభాలు ఇస్తామని చెప్పి పెట్టుబడులు ఆకర్షించారు. కంపెనీ డైరెక్టరు, ప్రధాన సూత్రదారి నిడుమోలు వెంకట సత్యలక్ష్మీకిరణ్‌తోపాటు గుంటూరుకు చెందిన తండ్రీకుమారులు మిట్టపల్లి రాజేంద్రబాబు, మిట్టపల్లి రాజీవ్‌కృష్ణను అరెస్టు చేశామన్నారు. బైపాస్ సర్జరీ కావడంతో మరో నిందితుడి నుంచి వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీన నరసరావుపేటకు చెందిన త్రిపురమల్లు శ్రీనివాసరావు, కలవకొల్లు దిలీప్ కుమార్ సత్యనారాయణపురం పోలీసు స్టేషన్‌లో తాము మోసపోయినట్లు ఫిర్యాదు చేశారు. హాలీవుడ్ సినిమాలకు యానిమేషన్ వర్క్ జరుగుతున్నాయని, తమది అంతర్జాతీయ కంపెనీ అంటూ పెట్టుబడులు ఆకర్షించారు. తమ కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వారికి రెట్టింపు లాభాలు వస్తాయంటూ ఆశ చూపించారు. నరసరావుపేటకు చెందిన ఇద్దరు బాధితులు తమతో 20 కోట్ల రూపాయలు వరకు పెట్టుబడి పెట్టించి మోసం చేశారంటూ సత్యనారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు సమగ్ర దర్యాప్తును ఆదేశించారు. డీసీపీ కె.తిరుమలేశ్వర రెడ్డి, నార్త్ ఏసీపీ డాక్టరు స్రవంతి రాయ్ ఆధ్వర్యంలో నలుగురు ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆధునిక సాంకేతికత ఆధారంగా చేసుకుని కేసు దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, మొత్తం యూపిక్స్‌లో ఎందరు పెట్టుబడులు పెట్టారనేది వెలుగులోకి తీసుకొచ్చారు. ఈ కేసులో అరెస్టు చేసిన ముగ్గురి నుంచి సుమారు 90 లక్షల రూపాయల విలువైన 354 గ్రాముల బంగారు ఆభరణాలు, 21 కేజీల వెండి ఆభరణాలు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, కంప్యూటర్లను స్వాదీనం చేసుకున్నారు. వారి బ్యాంక్ ఖాతాలను నిలిపివేయించారు. వీటితోపాటు మరో 23 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ప్రభుత్వానికి లేఖ రాస్తున్నట్లు సీపీ తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు. 2014లో నిడుమోలు వెంకట సత్యలక్ష్మీ కిరణ్ విజయవాడలో యూపిక్స్ అనే యానిమేషన్ కంపెనీని ఏర్పాటు చేశారు. ఇందులో 70 మంది వరకు పని చేసేవారు. కిరణ్‌కి పేరం మాల్యాద్రి, అతని కొడుకు పేరం మహేశ్వర రెడ్డి, కొత్తూరి వేణుగోపాల్ రావు, మిట్టపల్లి రాజేంద్ర బాబు, అతని కుమారుడు మిట్టపల్లి రాజీవ్ కృష్ణ తదితరులు పరిచయమయ్యారు. ఏ విధంగానైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో 2018లో వీళ్లంతా ఒక గ్రూప్ గా ఏర్పడి పన్నెండు నెలలకు పదికి పది లక్షలు, పన్నెండు నెలలకు కోటికి కోటి రూపాయలు ఇస్తామని చెప్పుకొచ్చారు. డిపాజిట్ చేసేవారికి అధిక డబ్బులు ఇస్తామంటూ తమ కంపెనీలో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మించారు. కొందరు వ్యక్తులు ముందుగా పెట్టుబడి పెట్టి లాభాలు సంపాధించినట్లు చూపిస్తూ ఎరవేశారు. ఈ క్రమంలో కొందరు పెట్టుబడులు పెట్టి అధిక లాభాలు తీసుకున్నారు. అలాగే వీరి బందువులు, స్నేహితులతో డిపాజిట్ లు చేయించి పెట్టుబడులు చేసినందుకు కమీషన్ ఇచ్చేవారు. పెట్టుబడి ద్వారా వచ్చిన డబ్బులను నిర్వాహకులు వారి సొంత ఖాతాలలో మళ్లించుకున్నారు. ఇందులో మోసపోయిన వారిలో నరసరావుపేట, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నట్లు సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిని నగదు రివార్డులతో సీపీ సత్కరించి అభినందించారు.

# ముప్పు కుంపటిపై ప్రాజెక్టులు.. అయినా మేల్కోనని సర్కారులు

### తుంగభద్రకు పొంచిఉన్న పెనుప్రమాదం

### ఎంత వరద వచ్చినా ఆ ఏడు గేట్లు ఎత్తలేని దైన్యం

### సింగూరులో 16 టిఎంసిలకు మించకుండా నీటినిల్వకు సూచనలు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** గోదావరి, కృష్ణా నదిపరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల ఓ అండ్‌ఎం ఆపరేషన్ సజావుగా చేయకపోవడం వల్ల ముప్పుపొంచి ఉన్నా ప్రభుత్వాలు మేల్కొనడం లేదు. తుంగభద్ర ఏడు గేట్లు మొరాయించడం, శ్రీశైలం ప్రాజెక్టు పునాదులు కదిలిపోయేలా గోతులు ఏర్పడం, సింగూరు ప్రాజెక్టు రివిట్‌మెంట్ దెబ్బతిన్నా మరమ్మతులు చేయకపోవడం, మరోవైపు శుక్రవారం పోలవరం కాఫర్‌డ్యామ్ కూలి పోవడం వంటి సంఘటనలు జరుగుతున్నా పాలకులు నీరో చక్రవర్తుల్లా వ్యవహరిస్తున్నారు. కర్ణాటక హోస్పేటలోని తుంగభద్ర జలాశయం ఏడు గేట్లు పనిచేయకపోవడంతో డ్యామ్ భద్రతపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోన్నది. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తుంగభద్రకు పెనుప్రమాదం పొంచిఉంది. సరిగ్గా సంవత్సరం క్రితం వరద ఉధృతికి 19వ గేటు కొట్టుకు పోయింది. ఆగేటుకు స్టాప్ లాగ్‌లను ఏర్పాటు చేసి తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. తాజాగా జలాశయం లోని మొత్తం 33 గేట్లలో మరో ఏడు గేట్లు పనిచేయడం లేదని తుంగభద్ర డ్యామ్ అధికారులు గుర్తించారు. గతేడాది ఆగస్టు 10న వచ్చిన వరదలకు డ్యామ్ 19వ గేటు కొట్టుకు పోయింది. దీంతో కన్నయ్యనాయుడు సలహాతో స్టాప్‌లాగ్‌లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కొత్తగేటు తయారు చేసినప్పటికీ ఈ ఏడాది ముందస్తు వరదలతో ఆ గేటును అమర్చలేకపోయారు. కాగా, జలాశయానికి ఉన్న మొత్తం గేట్ల కాలపరిమితి దాటిపోయిందని, అన్నిటినీ మార్చాల్సిందేనని ఆయన సూచించారు. వచ్చే ఏడాది జూన్‌లోగా మొత్తం 33 గేట్లను మార్చాలన్న ఉద్దేశంతో జలాశయం సమీపంలోని గదగలో గేట్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి. అయితే మరో ఏడు గేట్లు ప్రమాదంలో ఉన్నాయని అధికారులు గుర్తించారు. గేట్ నెంబర్ 4, 11గేటు, 18గేటు, 20గేటు, 24గేటు, 27గేటు, 28గేట్లను ఎంత వరద వచ్చినా వాటిని మాత్రం ఎత్తకూడదని ఇంజనీర్లు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. 4వ గేటునూ ఓ అడుగుదాకా పైకి వస్తున్నా, ఆ తరువాత అదీ లేవకుండా మొరాయిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం జలాశయానికి 23 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతున్నది. మూడు గేట్లను మాత్రమే పైకెత్తి 9 వేల క్యూసెక్కుల నీటిని నదికి విడుదల చేస్తున్నారు. మిగిలిన వరదను కాలువలకు వదులుతున్నారు. సింగూరు జలాశయం భద్రతపై నీటిపారుదల శాఖ అధికారులు మేల్కోవాల్సిన తరుణమిది. ఇటీవల ప్రాజెక్టును పరిశీలించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం సదరన్ రీజియన్ డైరెక్టర్ జలాశయం హైరిస్‌లో ఉందని, తక్షణమే బలోపేతం చేయాలని పేర్కొన్నారు. దీంతో ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 16.5 టీఎంసీలకు మించవద్దని నిర్దేశిస్తూ నీటిపారుదల శాఖ ఈఎన్సీ ఆగస్టు 8న స్థానిక ప్రాజెక్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టు మట్టికట్ట, రివిట్మెంట్ మరమ్మ తులకు మూడేళ్ల క్రితమే రూ.16.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మట్టికట్ట, రివిట్మెంటు దెబ్బతిన్నట్లు గుర్తించిన అధికారులు తాత్కాలిక మరమ్మ తుల తోనే సరిపెట్టారు. ఎన్డీఎస్ఏ నివేదికతోనైనా ప్రాజెక్టు భద్రతపై దృష్టి సారించాల్సిన అవసరముంది. రిజర్వాయర్ నీటినిల్వ ప్రాంతంలో మట్టికట్ట, రివిట్మెంట్ దెబ్బతిన్నాయని ఎన్డీఎస్ఏ అధికా రులు నివేదికలో వెల్లడించారు. పారపెట్ గోడ, మట్టికట్ట పైభాగంలో పగుళ్లు ఉన్నట్లు తెలిపారు. రిజర్వాయర్ అసలు డిజైన్ మేరకు ఎస్ఆర్ ఎల్ 517.8 మీటర్ల వరకే నీటిని నింపాలని అధికారులు స్పష్టం చేశారు. మిషన్ భగీరథ, సాగునీటి అవసరాల నిమిత్తం సామర్థ్యాన్ని మించి పూర్తి స్థాయి వరకు నీటిని నిల్వ చేస్తున్నారని వెల్లడించారు. ఇది ప్రమాదమని తేల్చారు. దిగువన మం జీరా, నిజాంసాగర్ ప్రాజెక్టులున్నాయని ఈ నేప థ్యంలో సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల అంశాన్ని అత్యంత కీలకంగా పరిగణించి చేపట్టాలని సూచించారు.

# ఆర్థిక సంక్షోభంలో గిరిజన సహకార సంస్థ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న షెడ్యూల్డ్ తెగల ఆర్థిక సహకార సంస్థ (ట్రైకార్) తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో గిరిజన సంక్షేమానికి బడ్జెట్‌లో భారీ మొత్తాలు కేటాయిస్తున్నారు. కానీ, కేటాయించిన నిధుల్లో విడుదలవుతున్నది మాత్రం అతి తక్కువ శాతమే. 2024–25లోనూ 360 కోట్లు కేటాయించినా. ఒక్క పైసా విడుదల కాలేదు. ఆ నిధులను కూడా ఈ ఏడాది విడుదల చేసి ఖర్చు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని ట్రైకార్ నుంచి ప్రభుత్వానికి ప్రతిపాద నలు పంపారు. ఇక ప్రస్తుత 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన అంచనా బడ్జెట్‌లో ట్రైకార్‌కు రూ.2,300 కోట్లు కేటాయించింది. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 8 నెలలు గడచిపోతున్న బడ్జెట్ కేటాయింపుల నుండి ఇప్పటివరకు ఒక్క రూపాయ కూడా విడుదల చేయ లేదు. కాగా, ఆర్థిక మద్దతు పథకాలను అమలు చేసే ట్రైకార్‌కు ప్రభుత్వాలు బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేస్తున్నా నిధుల విడుదల విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి.

# పోలవరంను కూలవరం అనే ధైర్యం ఉందా?

### మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 16:** ఆంధ్రప్రదేశ్ లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యామ్ కుంగిపోవడంపై కాంగ్రెస్, బిజెపికి మాట్లాడే ధైర్యం ఉందా అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. జాతీయ హోదా ఇచ్చి, ఎన్డీఏ ప్రభుత్వమే నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టులో కాపర్ డ్యాం కుంగిపోయి, కొట్టుకుపోయినా ఎన్‌డిఎస్ఏకి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. అదే కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్ల వస్తే.. కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బిజెపి నేతలకు పోలవరంను.. కూలవరం అనే దమ్ము ధైర్యం ఉందా? అని నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ అత్యంత అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై కేవలం 24 గంటల్లోపే ఎన్‌డిఎస్ఏను దించి బిఆర్ఎస్ పై బురదజల్లిన బిజెపి నేతలు.. కళ్లముందు రెండోసారి కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్ పై ఎందుకు మౌనంగా ఉన్నారు? అని ప్రశ్నించారు. తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరంకు మరో నీతా?. ఏకంగా 10 అడుగుల వెడల్పు, 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యాంను గుట్టుచప్పుడు కాకుండా ఎపిలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తున్నారు. అదే తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్ పోయలేదు. దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే" అని కెటిఆర్ మండిపడ్డారు.

# ముసురు వానలో రోడ్డెక్కిన రైతన్న

### మొద్దు నిద్రలో రేవంత్ సర్కార్ : మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 16:** రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. ఒక్క యూరియా బస్తా కోసం నిద్రాహారాలు మాని రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద పడిగాపులు గాస్తున్నారు. భారీ క్యూలైన్‌లో నిల్చున్నప్పటికీ చివరి రైతు వరకు దొరుకుతుందో, దొరకదో తెలియని అయోమయ పరిస్థితి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. మహబూబాబాద్ జిల్లా గూడూరులో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థకు సంబంధించిన వీడియోను మాజీమంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ముసురు వానలో రైతన్నలు రోడ్డెక్కితే.. రేవంత్ సర్కార్ మాత్రం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో అన్నదాత కలత చెందుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. యూరియా కూడా సరఫరా చేయలేని దిక్కుమాలిన ప్రజాపాలన ఇది అని నిప్పులు చెరిగారు. అభయహస్తం కాదు.. రైతన్నల పాలిట ప్రభుత్వం భస్మాసురహస్తం అయిందని హరీశ్‌రావు విమర్శించారు

# మార్వాడీలను వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదు: మహేశ్‌కుమార్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 16:** మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీలేదని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గబోమని, త్వరలోనే దీనిపై స్పష్టత వస్తుందన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వ్యవహారాన్ని పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించినట్లు తెలిపారు. ఆయన మంత్రి పదవి, ఇతర విషయాలపై చేసిన వ్యాఖ్యలు ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామన్నారు.

# బాలికపై హాస్టల్ యజమాని లైంగిక దాడి

**హైదరాబాద్ (మాదాపూర్), ఆగస్టు 16, ప్రభాతవార్త :** మైనర్ బాలికపై హాస్టల్ యజ మాని లైంగికదాడికి పాల్పడిన ఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి బాధితబాలిక కుటుంబసభ్యులు, మాదాపూర్ సీఐ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌షాగూడకు చెందిన బాలిక నార్సింగిలో ఇంటర్ సెకండ్‌ఇయర్ పూర్తిచేసి నీట్ కోచింగ్ తీసుకునేందుకు గత నెల 13న మాదాపూర్‌కు వచ్చింది. ఇమేజ్‌గార్డెన్ రోడ్డులోని అర్ణవ్ ప్లాజాలో ఉన్న ఎన్‌పీపీ ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటూ కోచింగ్ తీసుకోవడానికి ఇన్‌స్టిట్యూట్ కోసం వెతుకుతున్నది. అయితే ఆ బాలిక పట్ల హాస్టల్ నిర్వాహకుడు సత్యప్రకాశ్ కొద్దిరోజులుగా అసభ్యకరంగా వ్యవహరిస్తున్నాడు. దీనిపై బాధిత బాలిక ఆమె కుటుంబసభ్యులకు ఫోన్‌చేసి తెలిపింది. దీంతో ఆమె తల్లిదండ్రులు హైదర్‌షా గూడ నుండి తెలిసిన వారిని తీసుకువచ్చి శనివారం ఎన్‌పీపీ హాస్టల్ నిర్వాహకుడిపై దాడి చేశారు. ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడంతోపాటు అక్కడున్న పూల కుండీలను కూడా పగులగొట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారిని చెదరగొట్టారు. గాయపడిన హాస్టల్ నిర్వాహకుడిని స్టేషన్‌కు తరలించి అక్కడి నుండి ఆస్పత్రికి పంపించారు. బాధిత కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాదాపూర్ సీఐ కృష్ణమోహన్ తెలిపారు. అయితే తమది వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ అని అందులో బాలి కలను చేర్చుకోమని హాస్టల్ నిర్వాహకుడు సత్యప్రకాశ్ తెలిపారు. బిల్డింగ్ యజమానికి తనకు మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నదని, 3 నెలల క్రితం కూడా ఇలాగే తనపై దాడి చేశారని బాధితుడు సత్యప్రకాష్ వాపోయారు. బిల్డింగ్ ఖాళీ చేయించేందుకు కావాలనే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని, కొందరు కావాలనే కక్ష గట్టి ఇదంతా చేయిస్తున్నారని అన్నారు. కావాలనే సన్‌సిటీ నుండి గ్యాంగ్‌ను తీసుకువచ్చి గొడవ చేస్తున్నారని ఆరోపించారు.

# ' కన్యాకుమారి' హై ఎంటర్టైన్‌మెంట్ సినిమా

**ప్రముఖ నటి** మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యా కుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో మూవీ ప్రజెంటర్ మధు షాలిని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు. ఈ వేడుకకు విచ్చేసి మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రవీణ్‌కి ధన్యవాదాలు కన్యాకుమారి టీజర్ చూడగానే నాకు చాలా నచ్చేసింది. గీత్ చాలా అద్భుతమైన క్యారెక్టర్ లో చాలా అందంగా కనిపించారు. సృజన్ తీసిన పుస్తక విమానం సినిమా నాకు చానా నచ్చిం.ది అలాంటి కొత్త టాలెంట్ ని సపోర్ట్ చేయాలనిపించింది. మీ అందరూ కూడా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. సృజన్ చాలా కష్టపడి పాషన్ తో ఈ సినిమా చేశారు. ఈ సినిమాని బన్నీ వాసు కిచూపించబోతున్నాము. ఆయనకి నచ్చాలని కోరుకుంటున్నాము. ఆయన మాకు ఇచ్చిన ధైర్యం మర్చిపోలేము. ఈ సందర్భంగా ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు. వినాయక చవితి రోజు ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు వస్తుంది. మరిన్ని బ్యూటిఫుల్ ఫిలిమ్స్‌తో మీ ముందుకు రావాలని ప్రయత్నిస్తున్నాను. మీ అందరికీ సపోర్ట్ కావాలి. గీత్ సైని మాట్లాడుతూ... ఇది ఒక డ్రీమ్ లాగా ఉంది. చాలా గ్రేట్ ఫుల్ గా ఫీల్ అవుతున్నాను. ఈ మూమెంట్ మధు గారి వలన ఇది పాజిబుల్ అయింది. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది విలేజ్ బ్యాక్ డ్రాప్ లో ఉండే యూనిక్ లవ్ స్టోరీ. వర్షం పడినప్పుడు వచ్చే మట్టి సువాసన అంతా స్వచ్ఛంగా ఉంటుంది. ఈ సినిమాచూసినప్పుడు కూడా మనసును హత్తుకునే అనుభూతిని ఇస్తుంది. ఇందులో



కన్యాకుమారి లాంటి పాత్ర చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి రోల్ వచ్చినందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నాను. డైరెక్టర్ గారు అంత అద్భుతంగా ఈ క్యారెక్టర్ రాశారు. ఈ సినిమా చూశాక ఒక మంచి సినిమా చూసామని అనుభూతి ప్రేక్షకులకు రావాలని ఆ దేవున్ని కోరుకుంటున్నాను. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ. కన్యాకుమారి దర్శకుడిగా నాకు రెండో చిత్రం. ప్రంట పొలాల్లో గట్ల మీద పుట్టిన ఒక వైల్డ్ ఫ్లవర్ లాంటిది. నటీనటులందరినీ శ్రీకాకుళం తీసుకెళ్ళిపోయి ఆ ప్రాసెస్ లో తయారు చేసిన సినిమా ఇది. గీత్ అద్భుతంగా నటించింది. సినిమా అంతా పూర్తయిన తర్వాత ఇక్కడ కొంత మందికి చూపించాం. వాళ్ళందరూ కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. రియల్ ఎమోషన్స్ వుంటాయి. మంచి అనుభూతిని పొందాలంటే కన్యాకుమారి సినిమా చూడాలని కోరుకుంటున్నాను ఈ సినిమాని ముందుకు తీసుకొస్తున్న మధు మేడంకి మరోసారి కృతజ్ఞతలు.డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సృజన్ నాకు చిన్నప్పటి నుంచి ఫ్రెండ్. తన ఫస్ట్ సినిమా పుష్పక విమానం నాకు చాలా ఇష్టం. ఈ సినిమా చాలా మంచి పాజిటివ్ వైపు ఇచ్చింది. ఒక పల్లెటూరి లవ్ స్టోరీ చూసి చాలా కాలం అయింది. అందరూ చాలా నేచరల్ గా చేశారు. ఇలాంటి సినిమా చేయడం చాలా కష్టం. లాంటి సినిమాలు రావాలి. చాలా పాజిటివ్ వైస్ కనిపిస్తున్నాయి. ఒక ఫ్రెష్ ఫీలింగ్ కనిపిస్తుంది. తప్పకుండా థియేటర్స్ కి వెళ్లి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. మ్యూజిక్ డైరెక్టర్ రవి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మంచి కంటెంట్ ఉన్న కథని సపోర్ట్ చేసిన మధుషాలిని గారికి థాంక్యూ. ఈ సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. మా దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు తప్పకుండా మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. ఎడిటర్ నరేష్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాని సపోర్ట్ చేసిన మధుశాలిని గారికి థాంక్యూ. ఒక మంచి సినిమా చూశామనే అనుభూతినిచ్చే సినిమా ఇది. తప్పకుండా ఆగస్టు 27న ఈ సినిమాని థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను.కో ప్రొడ్యూసర్ అప్పలనాయుడు మాట్లాడుతూ.. ఈ సినిమా నిర్మాణం నుంచి ముగింపు వరకు చూశాను. పల్లెటూరి ప్రేమ కథ వచ్చి చాలా రోజులైంది. ఇది నేచురల్ లవ్ స్టోరీ. చాలా అద్భుతమైన లొకేషన్స్ ఈ సినిమాలో చూస్తాం. సజీవమైన కళింగాంధ్ర భాషను కూడా ఈ సినిమాలో చూపించారు. తప్పకుండా ఈ సినిమాని అందరూ చూసి ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను.

కో ప్రొడ్యూసర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాకి మధు శాలిని చాలా సపోర్ట్ చేశారు. సృజన్ గొప్ప విజన్ తో తీశారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ చాలా కొత్త అనుభూతిని అందిస్తుంది.




# కన్మణిగా ఆకట్టుకున్న అరుల్‌మోహన్

**కన్మణిగా** ఆకట్టుకుంటున్న ప్రియాంక అరుల్ మోహన్‌పవర్‌స్టార్‌పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియు లంతా ఎంతగానో ఎదురుయ చూస్తున్న చిత్రం ఓజీ. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీ వీ వీ




దానయ్య ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గ్యాంగ్‌స్టర్ అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు.అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఓజీ సినిమా నుంచి ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె కన్మణిని పాత్రలో అలరించనున్నారు. ఓజీ రూపంలో ఓ భారీ యాక్షన్ చిత్రాన్ని వెండితెరపై చూడబోతున్నామనే హామీని ఇప్పటిదాకా విడుదలైన ప్రచార చిత్రాలు ఇచ్చాయి. తాజాగా విడుదలైన ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్ మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఒక పోస్టర్ దయ, బలం, నిశ్శబ్దాన్ని ప్రదర్శిస్తోంది. మరో పోస్టర్ ప్రశాంతత, గృహ వాతావరణాన్ని సూచిస్తుంది. ఇప్పటికే విడుదలైన పవన్ కళ్యాణ్ పాత్రకు సంబంధించిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పుడు ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్ కూడా కట్టిపడేస్తోంది. సుజీత్ యొక్క విస్ఫోటన కథనానికి భావోద్వేగ లోతును, ఆకర్షణను పవన్ కళ్యాణ్ , ప్రియాంక అరుల్ మోహన్ జోడిస్తున్నారు. ప్రతి తుఫానుకు అవసరమైన ప్రశాంతత ప్రియాంక మోహన్ పాత్ర అని నిర్మాతలు అభివర్ణించారు.ఇటీవల విడుదలైన ఓజీ మొదటి గీతం ఫైర్ స్టార్మ్‌ఖికు విశేష స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతాన్ని విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో ప్రోమో విడుదల కానుంది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్, ప్రియాంక అరుల్ మోహన్ తో పాటు ఇమ్రాన్ హష్మి, అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. 2025లో అతిపెద్ద సినిమాటిక్ ఈవెంట్‌గా ఇది రూపుదిద్దుకుంటోంది. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాహకులుగా రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస వ్యవహరిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# 'ఫైటర్‌శివ్ణ నుంచి టీజర్


కౌండిన్య ప్రొడక్షన్స్, అరుణ గిరి ఆర్ట్స్ బ్యానర్ల మీద ఉన్నం రమేష్, నర్సింహా గౌడ్ నిర్మించిన



చిత్రం ఫైటర్ శివ్ణ. ప్రభాస్ నిమ్మల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మణికాంత్, ఐరా బన్సాల్ జంటగా నటించారు. ఈ మూవీలో సునీల్, వికాస్ వశిష్ట వంటి వారు కీలక పాత్రలను పోషించారు. ఈ టీజర్‌ను ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ రిలీజ్ చేశారు.యముడుకి పోలీస్ ఉద్యోగం దొరికితే ఎలా ఉంటుందో చూపిస్తా. నేను పవన్ కళ్యాణ్ లెక్క.. గెలిచే వరకు పోరాడుత్తా వంటి పవర్ ఫుల్ డైలాగ్స్‌తో ఫైటర్ శివ్ణ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు. ఈ ఫైటర్ శివ్ణ టీజర్‌ను గమనిస్తే ఫుల్ యాక్షన్ ఓరియెంటెడ్ మాస్ కమర్షియల్ సినిమానిచూడబోతోన్నామని అర్థంఅవుతోంది. టీజర్‌లాంచ్ అనంతరం.హీరోమణికాంత్ మాట్లాడుతూ,నన్ను హీరోని చేయాలని ఈ ఫైటర్ శివ్ణకోసం మా నాన్న చాలా కష్టపడ్డారు. పెట్టిన ప్రతీ రూపాయిని వడ్డీతో సహాఇండస్ట్రీ నుంచి తీసుకు వెళ్తాను. సురేందర్ ప్రతీ ఫ్రేమ్ అద్భుతమనే చెప్పాలి. గౌతమ్ ఇచ్చిన సంగీతం అందరినీ ఆకట్టుకుంటుంది. ఫైటర్ శివ్ణ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది.అని అన్నారు.దర్శకుడు ప్రభాస్ నిమ్మల మాట్లాడుతూ, అశ్వనీదత్, సంపత్ నందివల్లే ఈ ఫైటర్ శివ్ణ ఇక్కడి వరకు వచ్చింది. మా మూవీ పోస్టర్‌ను సంపత్ నంది, టీజర్‌ను అశ్వనీదత్ రిలీజ్ చేసినందుకు ధన్యవాదాలు నేను ఇప్పుడు చిన్న సినిమా తీస్తున్నాను కావొచ్చు.. ఓ సందేశాత్మకంగా చిత్రంగా ఫైటర్ శివ్ణను తెరకెక్కించాం. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మన ప్రభుత్వాలు ఎంతో ప్రయత్నిస్తున్నాయి. . నర్సింహాగౌడ్ వాళ్ల అబ్బాయిని హీరోగా పరిచయం చేయాలని అనుకున్నారు. ఆ క్రమంలో యాక్షన్, మాస్, కమర్షియల్, మెసెజ్ ఓరియెంటెడ్ ఫైటర్ శివ్ణ సబ్జెక్ట్ చెప్పాను. రమేష్ మా వెన్నంటే నిల్చున్నారు. తెలంగాణ నుంచి మణికాంత్ అనే స్టార్ హీరో రాబోతోన్నాడు. మా మూవీని అందరూ ఆశీర్వదించండి అని అన్నారు..ఎమ్మెల్యే రామలింగం మాట్లాడుతూ ఫైటర్ శివ కోసం ప్రభాస్ ఎంతో కష్టపడ్డారు. ప్రభుత్వం డ్రగ్స్ మీద చేసే పోరాటం ఆధారంగా ఫైటర్ శివ్ణను తెరకెక్కించారు. చిరంజీవి ఎప్పుడూ కూడా కొత్త వాళ్లు రావాలని చెబుతుంటారు. ఇప్పుడు మణికాంత్ అనే కొత్త హీరో రాబోతోన్నారు. ఫైటర్‌శివ్ణను అందరూ ఆదరించండిఅని అన్నారు.నిర్మాత నర్సింహా గౌడ్ మాట్లాడుతూ,నేను చాలా కథలు విన్నాను. ఓ టైంలో ప్రభాస్ ఈ ఫైటర్ శివ్ణ స్టోరీ చెప్పారు. ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ మీద పోరాడుతున్నారు. అదే సందేశాన్ని ఈ మూవీతో మేం ఇవ్వబోతోన్నాం. యువతను మేల్కొపేలా మా ఫైటర్ శివ్ణ ఉంటుంది. త్వరలోనే ఈ మూవీ విడుదల కాబోతోంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా మాచిత్రం ఉంటుందిఅని అన్నారు.నిర్మాత ఉన్నం రమేష్ మాట్లాడుతూ,డ్రగ్స్

# రోలెక్స్‌ని టచ్ చేయలేకపోయిన 'అమీర్ ఖాన్ '..!

దర్శకుడు లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో వచ్చిన కూలీ చిత్రం రిలీజ్‌కు ముందు సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తుండటంతో ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూశారు. కట్ చేస్తే.. ఈ సినిమా రిలీజ్ తర్వాత మిక్స్‌డ్ టాక్‌తో రన్ అవుతుంది. లోకేష్ నుంచి వచ్చిన వీక్ రైటింగ్ అంటూ క్రిటిక్స్ కామెంట్స్ చేస్తున్నారు.




ఇక కూలీ చిత్రంలో భారీ క్యాస్టింగ్ ఉండటంతో వారి పాత్రలు ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తాయని చిత్ర యూనిట్ చెబుతూ వచ్చింది. ముఖ్యంగా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఈ సినిమాలో ఓ క్యామియో రోల్ చేస్తున్నాడని మేకర్స్ రివీల్ చేయడంతో.. ఆయన పాత్ర విక్రమ్ చిత్రంలోని సూర్య పోషించిన రోలెక్స్ తరహాలో ఉంటుందని అందరూ ఆశించారు. నిజానికి రోలెక్స్ ని మించిన పాత్ర ఇది అవుతుందని లోకేష్ అండ్ టీమ్ ప్రచారం చేశారు. కానీ, సినిమా రిలీజ్ తర్వాత అమీర్ ఖాన్ పోషించిన దాహా పాత్ర చాలా చప్పగా అనిపించింది. ఏమాత్రం పవర్‌ఫుల్‌గా లేకుండా ఈ పాత్రను లోకేష్ ప్రెజెంట్ చేసిన తీరు ప్రేక్షకులను మెప్పించలేకపోయింది.

దీంతో రోలెక్స్ తరహా పాత్రను బీట్ చేయాలంటే చాలా కష్టమని సూర్య ఫ్యాన్స్‌తో పాటు లోకేష్ ఫ్యాన్స్ కూడా అంటున్నారు. ఏదేమైనా అమీర్ ఖాన్ రోలెక్స్‌ని టచ్ కూడా చేయలేకపోయాడని వారు కామెంట్స్ చేస్తున్నారు మహారాజ్ సంగీతం అందించిన ఈ సినిమాకు హాలేస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎడిటర్ : కృష్ణ, కొరియోగ్రాఫర్: సాధిక్ సర్దార్, నిర్మాత:చంద్ర శేఖర్... సహనిర్మాత : అరుణ్ కుమార్. పిఆర్ఓ లక్ష్మి శ్రీనివాస్

# మిస్టీరియస్ థ్రిల్లర్ 'కిష్కిందపురి'



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్, కౌశిక్ పెగల్లపాటి, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ "కిష్కిందపురి "మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ గ్రిప్పింగ్ టీజర్ రిలీజ్‌బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ "కిష్కిందపురి"లో పవర్ ఫుల్ ఎమోషనల్ అవతార్ లో కనిపించనున్నారు. సెప్టెంబర్ 12న విడుదలకు సిద్ధవవుతున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈచిత్రం టీజర్ విడుదలైంది. చేసిన"కిష్కిందపురి" టీజర్ మిస్టీరియస్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అదిరిపోయింది. మొదటి షాట్ నుంచే ఓ మిస్టరీ స్టార్ట్ అవుతుంది. ఒక వింటేజ్ మాన్షన్‌లోకి వెళ్లిన ఓ అమ్మాయి ఒక్కసారిగా అదృశ్యం అవుతుంది. ఇంతలో రేడియో నుంచి ఒక మెసేజ్ ప్రసారం చేస్తుంది. ఇది కథలో పారానార్మల్ ఎనర్జీ తో పాటు డిఫరెంట్ టైమ్ లైన్స్ ని ప్రజెంట్ చేసింది.బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇంటెన్స్ రోల్‌లో అదరగొట్టారు.

అనుపమ పరమేశ్వరన్ ఆయన లవ్ ఇంటరెస్ట్‌గా కనిపించింది. టీజర్‌లో ఈ ఇద్దరి క్యారెక్టర్లను పరిచయం చేశారు.టెక్నికల్ గా టీజర్ అద్భుతంగా వుంది. చిన్మయ్ సలస్కర్ కెమెరా వర్క్ ఓ సస్పెన్స్, హారర్ ని ఎలివేట్ చేసింది. చైతన్ భరద్వాజ్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీజర్ ని మరో లెవల్ కి తీసుకెళ్ళింది. ప్రొడక్షన్ డిజైనర్‌గా మనీషా ఏ దత్, ఆర్ట్ డైరెక్టర్‌గా డి. శివ కామేష్, నిరంజన్ దేవరమనే దితర్, క్రియేటివ్ హెడ్ జి. కనిష్క, కోరైటర్‌గా దరహాస్ పాలకోలు వర్క్ చేస్తున్నారు.థిల్స్, ఎమోషన్స్, సూపర్‌న్యాచురల్ సస్పెన్స్ తో టీజర్‌తో "కిష్కిందపురి"పై క్యూరియాసిటీని పెంచింది. కిష్కిందపురి ఈ ఏడాది థియేటర్స్‌లో చూడాల్సిన మస్ట్‌వాచ్ మూవీ. తారాగణం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్.సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: కౌశిక్ పెగల్లపాటి నిర్మాత సాహు గారపాటి,బ్యానర్ : షైన్ స్క్రీన్స్, సమర్పణ: అర్చన,సంగీతం: చైతన్ భరద్వాజ్, డిఓపి :చిన్మయ్ సలాస్కర్‌ప్రొడక్షన్ డిజైన్, మనీషా ఎ దత్‌ఆర్ట్ డైరెక్టర్ డి శివ కామేష్ ఎడిటర్: నిరంజన్ దేవరమానే,సహ రచయిత దరహాస్ పాలకొల్లు,స్క్రిప్ట్ అసోసియేట్: కె బాల గణేష్.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



**సుందరకాండ** మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఆగస్ట్ 27న ఫ్యామిలీ అంతా కలసి థియేటర్స్ లో ఈ సినిమాచూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటన్నాను: ప్రెస్ మీట్ లో హీరో నారా రోహిత్‌హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో నారా రోహిత్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సుందరకాండ ట్రైలర్, సాంగ్స్ కి చాలా మంచి రెస్పాన్స్ ఉంది. ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఫ్యామిలీ అంతా కలిసి వెళ్లి ఈ సినిమాను చూడొచ్చు. సినిమా మొదలైనప్పుడు ఎంత హ్యాపీగా ఉన్నామో ఇప్పుడు అంతే హ్యాపీగా ఉన్నాం. వినాయక చవితికి ఈ సినిమా రిలీజ్ చేయడం చాలా హ్యాపీగాఉంది. మా టెక్నీషియన్స్‌కోస్టార్స్ అందరికీ చాలా మంచి హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. ట్రైలర్ ని లాంచ్ చేసిన ప్రభాస్‌కి థాంక్యూ. అలాగే మా ఫ్రెండ్స్ అందరు కూడా లాంచ్ చేశారు.వినాయక చవితి రోజు ఫ్యామిలీ అంతా కలసి థియేటర్స్‌లో ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. శ్రీదేవివిజయ్ కుమార్ మాట్లాడుతూ. అందరికి నమస్కారం. ఆగస్టు 27న ఈ సినిమా రిలీజ్ కాబోతోంది. ఆ రోజు కోసం మేమంతా ఎంతగానో ఎదురు చూస్తున్నాం. మా టీమ్ అందరికీ థాంక్యు వెరీ మచ్. సినిమా మొత్తం చాలా ఎంజాయ్ చేశాం. ప్రమోషన్స్‌లో ఇంకా ఎంజాయ్ చేస్తున్నాము. చాలా కాలం తర్వాత ఈ సినిమా చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. . మంచి ఎంటర్టైనర్ ఇది. థియేటర్ కి వచ్చి అందరూ హ్యాపీగా చూడొచ్చు. ఈ సినిమా చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. థియేటర్స్‌కి వెళ్లి ఫ్యామిలీతో పాటు ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. ఇలాంటి రొమాంటిక్ కామెడీ ఇప్పటి వరకు రాలేదు. వినాయక చవితికి ఈ సినిమా వస్తోంది. రొమాంటిక్ కామెడీతో పాటు చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది. తప్పకుండా ఈ సినిమా మిమ్మల్ని అలరిస్తుంది. ఈ క్యారెక్టర్ లో నారా రోహిత్ ని తప్ప మరెవరిని ఊహించ లేను. ఈ సినిమాకి తనే బ్యాక్ బోన్. సినిమాలో చాలా మంచి క్యారెక్టర్ చేశాను..తారాగణం: నారా రోహిత్, వృతి వాఘాని, శ్రీదేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, సత్య,అజయ్, వీటీవీ గణేష్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూప లక్ష్మి, సునైనా, రఘు బాబు.

# ఎమోషనల్‌గా కనెక్ట్‌అయ్యే సినిమా .పరదా'

ది దర్శన రాజంద్రన్‌తొ పాటు, సంగిత ఇతర కలక పాత్రల్లొ నటిస్తున్నారు. ఆనంద మిడయా బ్యానర్‌పై శ్రినివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'పరదా'ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు ఆలోచన ఎప్పుడు మొదలైంది ?**

ఈ కథ ఆలోచన నాకు ఎప్పటినుంచో ఉంది. నేను దుల్కర్ తో ఒక సినిమా చేయాలి. . కొన్ని కారణాల వల్ల దాదాపు మూడేళ్లు పట్టింది మనాలి, ధర్మశాల ఇలా ఎన్నో అద్భుతమైన లొకేషన్‌లో వందమంది క్రూ తో కలిసి ఈ సినిమాని షూట్ చేశాము. గౌతమ్ మేనన్ రాజేంద్రప్రసాద్ , రాగ్ మయూర్ ఇలా చాలా పెద్ద కాన్వాస్ ఉంది. వరకు ఇది బాహుబలి లాంటి ప్రాజెక్టు. ఈ సినిమా చూస్తున్నప్పుడు మీకు ప్రతిసారి సర్ప్రైజ్ ఎలిమెంట్స్ వస్తూనే ఉంటాయి.రివ్యూస్ నచ్చితేనే సినిమాకి వెళ్ళమని చెప్పారు.

**అంత నమ్మకం ఏమిటి?**

సినిమాకి ఆడియన్స్ న్యాయ నిర్ణేతలు. రివ్యూస్ ఎలా వచ్చిన సరే వాటిని మేము యాక్సెప్ట్ చేస్తాము. సినిమాలో ఏముందో జెన్యూన్‌గా అదే చెప్తారని నమ్ముతున్నాను.. ఈ సినిమా చూసి నేను విజువల్ గా పెద్ద సినిమాలు కూడా హ్యాండిల్ చేయగలనని నమ్మకాన్ని ప్రేక్షకులు కల్పిస్తే చాలా హ్యాపీగా ఫీలౌతాను.

రాగ్ మయూర్ మీ లక్కీ చార్మ్ నా?నా మూడు సినిమాల్లో తను ఉన్నాడు. శుభంలో చాలా సర్ప్రైజ్ గా తన క్యారెక్టర్ కుదిరింది. పరదా లో కూడా తన క్యారెక్టర్ చాలా అద్భుతంగా ఉంటుంది.




**ట్రైలర్ కి ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?**

ట్రైలర్ కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. ఇండస్ట్రీలో ఉన్న దాదాపు అందరూ కూడా చాలా పాజిటివ్‌గా రెస్పాన్స్ రెస్పాండ్ అవుతున్నారు.ఈ సినిమాని కొత్తగా ప్రమోట్ చేయాలని ఆలోచన ఎప్పటినుంచో ఉండింది. అనుపమ థియేటర్స్ కి వెళ్లి పరదా వేసుకుని రీల్స్ చేసి రిలీజ్ చేయడం, అలాగే వైజాగ్ లో ర్యాలీ చేయడం ఇవన్నీ కూడా తన భుజాన వేసుకుని నడిపిస్తుంది. సినిమా మాకు అంత నమ్మకాన్ని ఇచ్చింది. చాలా మంచి సినిమా తీశాం. జనాల్లోకి తీసుకువెళ్తే కచ్చితంగా ఆదరిస్తారు అనే నమ్మకంతో ముందుకు వెళుతున్నాం.

# వానాకాలం ఆనందంగా !



వానాకాలం.. వ్యాధుల కాలం కూడా. వర్షాకాలాన్ని ఆస్వాదించాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. వైరస్‌లూ ఇతర రకాల సూక్ష్మక్రిములవల్ల ఇంట్లో చిన్న, పెద్ద అందరికీ ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఇంటిల్లిపాది ఆరోగ్యాన్ని కాపాడ్డానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే.. వర్షాకాలం నీటి వనరులు కలుషితమవుతాయి. కాబట్టి నీటిద్వారా వచ్చే వ్యాధుల బారిన పడే ముప్పు ఎక్కువ. దీనివల్ల జ్వరంలాంటి సమస్యలూ వస్తాయి. నీటిని మరిగించి తాగడం మర్చిపోవద్దు. బయటకు వెళ్లినప్పుడూ వెంట మంచినీటిని తీసుకువెళ్లిలి.

★ వాతావరణం చల్లగా ఉందంటే.. వేడివేడిగా ఏదైనా తినాలనిపిస్తుంది. ఈ సమయంలో బయట ఆహారాన్ని అస్సలు తినొద్దు. బహిరంగంగా ఉంచే ఆహార పదార్థాలమీద చెడు బ్యాక్టీరియా పెద్ద మొత్తంలో చేరుతుంది. అవి తింటే అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

★. దోమల సంతానోత్పత్తికి ఇది అనుకూల సమయం. ఇంట్లో మూతలు లేని నీటి నిల్వలు, ఇంటి చుట్టూ నీటి గుంతలు లేకుండా చేసుకోవాలి.

★ పండ్లు, కూరగాయలపై ఈ సీజన్లో వివిధ రకాల సూక్ష్మక్రిములు వృద్ధి చెందుతాయి. కాబట్టి ఇంటికి తెచ్చిన వాటిని మంచినీటితో లేదంటే గోరువెచ్చని నీటితో ఉప్పువేసి శుభ్రపరిచి తీసుకోండి.

★. ఫ్లూ, జలుబు నుంచి రక్షించుకోవాలంటే 7-8 గంటలు నిద్రపోవాలి.

★. వర్షం అనగానే వ్యాయామానికి బై చెప్పేస్తారు. కానీ వాకింగ్, స్కిప్పింగ్, యోగా, సైక్లింగ్.. మీకు ఏది వీలుటే అది చేయడం మర్చిపోవద్దు. వ్యాయామంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

★. బయట నుంచి వచ్చిన ప్రతిసారీ, భోజనానికి ముందు సబ్బుతో చేతులు తప్పనిసరిగా కడుక్కోవాలి.

★. బయటకు వెళ్లినప్పుడు రోజూ తడిచి అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తపడాలి. గొడుగు లేదా రెయిన్‌కోట్ వేసుకోవడం మర్చిపోవద్దు. □

# దేశ రక్షణలో మహిళలు

నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నమంటే దాని వెనక మహిళల పాత్రా ఎక్కువే. తండ్రి, భర్త, కొడుకుల్ని ఉద్యమంలోకి పంపించడమే కాదు, మేము సైతం అన్నారు పోరాటాలు చేసి, లాఠీ దెబ్బలూ తిన్నారు, జైలుశిక్షలూ అనుభవించారు.

**ఉయ్యాల నుంచే దేశభక్తి: కర్నల్ సోఫియా ఖురేషి ..**

వీరుల కుటుంబం కర్నల్ సోఫియా ఖురేషిది గుజరాత్‌కు చెందిన ఈమె పూర్వికులు ఝాన్సీ లక్ష్మీబాయితో కలిసి యుద్ధం చేశారు, తాతలూ, తండ్రులూ సైన్యంలో పనిచేసినవారే. దీనితో 'పసితనం నుంచీ జోలపాటలు ఎరుగను. దేశంకోసం పోరాడిన వారి ధైర్యసాహసాలు, వాళ్ల దేశభక్తినే కథలుగా విన్నా. అందుకే ఆర్మీ యూనిఫామ్ ధరించాలని కలుగన్నా' అంటారు సోఫియా. కానీ అప్పటికి ఆర్మీలోకి అమ్మాయిలకు ప్రవేశం లేదు. దీనితో రక్షణ రంగానికి సాయపడొచ్చని డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీఓ)లో చేరారు. పరిస్థితులు మారి, ఆర్మీలో అమ్మాయిలకి అవకాశమిచ్చాక తన కలల సర్వీసులోకి అడుగుపెట్టారు. 26ఏళ్లుగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం భారత ఆర్మీకి కీలక కంబాట్ విభాగమైన కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌ని నడిపిస్తున్న ఈమె తిరుగుబాట్లు, తీవ్రవాదులకు వ్యతిరేకంగా బృందాలను నడిపించారు. ఐరాస పీస్ మిషన్‌లో భాగంగా ్రకాంగోలో విధులు నిర్వర్తిస్తున్నప్పుడు... తప్పిపోయిన ఆరేళ్లమ్మాయిని తల్లి దండ్రుల దగ్గరికి చేర్చారు. వాళ్ళు కృతజ్ఞతతో తరువాత ఆ చిన్నారి పేరును 'సోఫియా'గా మార్చారట. దాన్ని తన కెరియర్లో మర్చిపోలేని సంఘటనగా చెబుతారామె. తరవాత 'ఆపరేషన్ సిందూర్కి బ్రీఫింగ్ ఇవ్వడాన్నీ మర్చిపోలేనంటారు. 2016లో పుణె వేదికగా భారత్ ఎక్సర్‌సైజ్ 18' పేరుతో మల్టీ నేషనల్ మిలిటరీ ఎక్సర్‌సైజ్‌కి ఆతిథ్యమిచ్చింది. దానిలో 18 దేశాలు పాల్గొంటే... భారత ఆర్మీలో మాత్రమే బృందానికి నాయకురాలున్నారు. అలా నిలిచిన ఏకైక మహిళగా చరిత్ర సృష్టించారు సోఫియా. వివిధ దేశాలూ పాల్గొనే ప్రపంచంలోనే అతిపెద్ద ఫీల్డ్ ట్రైనింగ్ ఎక్సర్సైజ్‌లోనూ బృందాలకు నాయకత్వం వహించిన అతికొద్దిమంది ఆఫీసర్లలో కర్నల్ సోఫియా ఒకరు. 'కలలు కనండి. వాటిని నిజం అంతే ధైర్యంగా చేయండి... మన దేశ భవిత మీ చేతుల్లోనే ఉంది' అంటూ యవతకు పిలుపునిస్తున్నారు సోఫియా.



**యూనిఫామ్‌పై మనసు పడి : కెప్టెన్ ఒజస్వితా శ్రీ**



నచ్చిన పాటలకు నృత్యం చేయడం, దూరాలు పరుగెత్తడం, సైక్లింగ్ ట్రిప్‌లు, స్కూబా డైవింగ్.. మామూలు అమ్మాయిలకు ఉండే వ్యాపకాలే ఇవి. ఒకప్పుడు కెప్టెన్ ఒజస్విత కూడా ఇలాగే ఉండేవారు. అలాంటి తను ఆర్మీలోకి అడుగు పెట్టడానికి యూనిఫామే కారణం అంటారామె. తనది పట్నా. నాన్న ప్రభుత్వోద్యోగి, అమ్మ గృహిణి. ఆర్మీ నేపథ్యమేమీ లేదు. కానీ ఎన్‌సిసి క్యాడెట్. కాలేజీలో ఎన్‌సిసి యూనియన్‌కి లీడర్‌గానూ వ్యవహరించారు. ఇవే ఆమెను ఆర్మీవైపు వెళ్లేలా చేశాయి. పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పూర్తయ్యాక 2019లో కార్ప్స్ ఆఫ్ ఆర్మీ ఎయిర్ డిఫెన్స్‌లో చేరారు. కాశ్మీర్‌లో క్విక్ రియాక్షన్ టీం (టీమ్‌క్యూఆర్టీ) ఆఫీసర్‌గా సేవలందించక కఠినమైన పారా ప్రొబేషన్ ట్రైనింగ్‌లో ఉంది. ప్రతిష్టాత్మక అవార్డునూ అందుకున్నారు. ప్రస్తుతం ప్యారాచూట్ ఎయిర్ డిఫెన్స్ యూనిట్‌లో పనిచేస్తున్నారు. దాడుల సమయంలో శత్రు దేశాల డ్రోన్లు, హెలికాప్టర్లు, ఫైటర్ ఎర్ క్రాఫ్ట్ వంటి ఏరియల్ ప్రమాదాలను పసిగట్టి, వాటి నుంచి ప్రజలకు, ఆస్తులకు రక్షణ కల్పించడం ఆమె విధులు. 'కంబాట్ దుస్తుల్లో 100కి.మీ. ఎండ్యూరెన్స్ రన్, లద్దాఖ్‌లో 15 వేల అడుగుల ఎత్తులో 96 గంటల పహారా... అదీ కఠినమైన వాతావరణ పరిస్థితుల్లో! కానీ దేశ రక్షణముందు అన్నీ చిన్నవిగా కనిపిస్తాయి. ఎర్‌క్రాఫ్ట్ ద్వారం వద్ద దూ నిలబడి పదివేల అడుగుల ఎత్తునుంచి దూకడానికీ చాలా ధైర్యం కావాలి. ప్యారాచూట్ దళంలోని అతితక్కువ మంది మహిళల్లో ఒకరిని చాలా వరకు బృందాల్లో ఏకైక మహిళను. తోటివారితో సమానంగా సాగాలన్న కసితో ముందడుగు వేసేదాన్ని. తోటి సభ్యులు తమ కూతుళ్లను నాలా తయారు చేయాలని చెప్పడం నా సామర్థ్యానికీ, అంకితభావానికీ నిదర్శనంగా భావిస్తున్నా'నసే కెప్టెన్ ఒజస్విత... 'మీరు తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించండి. ఎంతమంది నిందిసునతన్నా పట్టించుకోవద్దు. మధ్యలో ఆపొద్దు. మీరు నమ్మిన మార్గంలో గెలిచి, అవతలివాళ్లను తప్పని నిరూపించండి' అని సలహానిస్తారు.

**ఆర్మీ అధికారిణి కావాలని: ఫ్లయింగ్ ఆఫీసర్ తనుష్కా సింగ్..**

భూమిపై ఉన్న టార్గెట్లను ధ్వంసం చేయడానికి యుద్ధభూమిలోకి దూసుకువెళ్లి మిషన్ పూర్తి చేయడానికి.. రహస్యంగా శత్రు దేశాలు సేకరించడానికి వెబ్‌సైట్ ఫైటర్ జెట్లలో జాగ్వార్ స్క్వాడ్రన్ ఒకటి. 1979లో వాయుసేనలో భాగమైన ఈ జెట్... యుద్ధ వాతావరణంలో ఇప్పటికీ ప్రథమ ఎంపిక. అయితే అప్పట్నుంచి దీన్ని నడిపినవారిలో పురుషులే ఎక్కువ. అలాంటి వ్యూహాత్మకమైన, కచ్చితమైన వైమానిక దాడులకు పేరొందిన జాగ్వార్‌ను నడిపే స్వాధీనం చేసుకున్నారు తనుష్కా సింగ్. అంతేకాదు, వాయుసేనలో ఈ బాధ్యతల్ని తీసుకున్న మొదటి మహిళ కూడా ఇదే. తనుష్క పుట్టింది ఉత్తరప్రదేశ్. పెరిగింది, చదువుకున్నది అంతా మంగళూరులోనే. ఈమె తండ్రి మాజీ లెఫ్టినెంట్ కల్నల్ అజయ్ ప్రతాప్ సింగ్ తాత ఆర్మీ మాజీ కెప్టెన్ దేవేంద్ర బహదూర్ సింగ్. మిలిటరీ నేపథ్యం వల్లే తనుష్క కూడా ఆర్మీ అధికారిణి కావాలని కలలు కన్నారు. అందుకు అనుగుణంగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తిచేసి, ఆర్మీలో చేరేందుకు సిద్ధమవుతున్న సమయంలో... వాయు సేనలో మహిళలకు అవకాశాలు ఉన్నట్లు తెలుసుకున్నారు తనుష్క తండ్రి సలహాతో ప్రయత్నించి, శిక్షణకు ఎంపికయ్యారు. షార్ట్ సర్వీస్ కమీషన్‌లో ఉత్తీర్ణురాలై దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో 18 నెలలు శిక్షణ తీసుకున్నారు. తర్వాత హాక్ ఎమ్కే 132 ఎయిర్ క్రాఫ్ట్ నడపడంలో స్పెషలైజేషన్ చేసి... జాగ్వార్కు ఫైటర్ పైలెట్ అయ్యే అవకాశాన్ని దక్కించుకున్నారు. □



# మీది ఉంగరాల జుట్టా ?

ఉంగరాల జుట్టు నలుగురిలో మనల్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. హడావుడిగా బయటకెళ్లేటప్పుడు చిన్న క్లిప్‌తోనే సహజసిద్ధమైన లుక్‌ని తెచ్చుకోవచ్చు. ఇలా ప్రయోజనాలెన్నో ఉన్నా చినుకుల్లో తడిచినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే పలు సమస్యలెదురై శిరోజాలు సహజ అందాన్ని కోల్పోతాయి. చినుకుల ప్రభావంతో శిరోజాలు తేమను కోల్పోతాయి. దీన్ని తిరిగి పొందాలంటే గోరువెచ్చని కొబ్బరి, ఆలివ్ నూనెల మిశ్రమంతో మసాజ్ చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేస్తే జుట్టుని మృదువుగా ఉంచుకోవచ్చు.



★. తలపై చేరిన దుమ్ముతో వర్షపునీరు కలిసి మాడుపై చుండ్రుగా మారుతుంది. దీంతో శిరోజాలు రాలే సమస్య మొదలవుతుంది. క్లెన్సింగ్‌తో ఈ సమస్యను నివారించొచ్చు. దీన్నే హెయిర్ డిటాక్స్ అనొచ్చు. మూడొంతుల గోరువెచ్చని నీటికి ఒకవంతు బేకింగ్‌సోడా కలిపి మాడుకు రాసి మృదువుగా మసాజ్ చేసి, తలస్నానం చేస్తే చాలు. క్లెన్సింగ్ అవుతుంది. జుట్టూ పొడిబారదు.

★. తలస్నానం తర్వాత రెండు చెంచాల తేనె, నాలుగు చెంచాల ఆలివ్‌నూనె కలిపిన మిశ్రమాన్ని తలకు పట్టించి, 20 నిమిషాల తర్వాత షాంపూతో తిరిగి తలను శుభ్రపరిస్తే చాలు. శిరోజాలకు పోషకాలు అందుతాయి. పొడిబారకుండా, మృదువుగా ఉంటాయి.


★. వేడి ఎక్కువగా ఉన్న నీటితో తలస్నానం చేస్తే శిరోజాల్లో తేమ దూరమై నిర్జీవంగా మారుతుంది. బదులుగా గోరువెచ్చని నీటి స్నానంన మంచిది. □

## దానిమ్మ జ్యూస్ కోసం..

ఎర్రటి దానిమ్మ గింజలు చూడ్డానికి భలే ఆకర్షణీయంగా ఉంటాయి కదా. తినడానికి రుచిగానూ ఉంటాయి. కానీ బలుచుకుని తినాలంటేనే ఎక్కడలేని నీరసం ముంచు కొస్తుంది. పోనీ మిక్సీలో వేసి జ్యూస్ తీసుకోవాలంటే జార్ సిద్ధం చేసుకోవాలి. సమయానికి కరెంటు లేకపోతే మరో ఇబ్బంది కానీ ఇలాంటి జ్యూసర్ ఒకటి ఉంటే ఎలాంటి ఇబ్బందులూ ఉండవు. గింజలనుదీంట్లో వేసి చేత్తో ఒత్తుతూ పైభాగాన్ని తిప్పితే చాలు జ్యూస్ కింది పాత్రలోకి దిగుతుంది. తర్వాత దీన్ని



# క్షమించే దేవుడే మనకు ఆశ్రయం



'ఆమె సర్వశక్తుడు నాకు చాలా దుఃఖము కలుగజేసెను గనుక నన్ను నయోమి (మధురము) అనక మారా(చేదు) అనుడి. నేను సమృద్ధిగలదాననై వెళ్లితిని, యెహోవా నన్ను రిక్తురాలినిగా తిరిగి రాజేసెను. మీరు నన్ను నయోమి అని పిలవనేల?' (రూతు 1:20,21). రూతు గ్రంథంలో మనం చాలాసార్లు రూతు గొప్పతనం గురించి చెప్పుకుంటాం. ఇందులో ఎలాంటి సందేహం లేదు. రూతు మోయాబీయురాలు. ఆమె ఇశ్రాయేలుకు చెందిన మహిళ కాదు. ఆమెకు యెహోవా దేవుడిగురించి తెలియదు. కానీ సర్వశక్తిమంతుడైన దేవుడి గురించి రూతుకు ఎవరివల్ల తెలిసింది? తన అత్త అయిన నయోమి వల్లే కదా! నయోమి తన కోడళ్లు అయిన ఓర్పా, రూతులకు 'యెహోవా మీ యెడల దయచూపునుగాక' (రూతు 1:8) అంటూ దేవుడి పేరిట వారిని ఆశీర్వదించింది. తన దేవుడి మహత్యం గురించి కోడళ్లతో పంచుకోకపోతే రూతు తన భర్త మరణించిన తర్వాత అత్తతో కలిసి తన దేశం కాని దేశమైన బెత్లేహేంకు రావాలని ఎందుకు అనుకుంటుంది? తన అత్తతో కలిసి జీవించాలని, తన దేవుడి కోసం చనిపోయేందుకు కూడా వెనుకాడని ధైర్యం, ఆత్మవిశ్వాసం ఎక్కడ నుంచి వచ్చింది? అత్త వల్లే కదా. సరే నయోమి తన కష్టాల్లో వృద్ధురాలిని కదాని మోయాబు దేశంలోనే చనిపోయేందుకు ఇష్టపడలేదు. తిరిగి బెత్లేహేం వచ్చింది. తనకు భర్త, ఇద్దరు కుమారులు లేరు. ఒంటరిగా అయిపోయింది. ఇద్దరు కోడళ్ల భర్తలు మరణిస్తే, సహజంగానే పుట్టింటికి వెళ్లిపోతారు. అయినా నయోమి తన దేవుడి పట్టణమైన బెత్లేహేంకు వచ్చింది. దేవుడు దయగలవాడని నయోమికి తెలుసు. దేవుడి నిర్ణయానికి వ్యతిరేకంగా బెత్లేహేం నుంచి మోయాబు దేశానికి వెళ్లిపోయినా ఆ దేవాదిదేవుడు క్షమిస్తాడని నయోమి ఎరిగింది. అందుకే ఏమాత్రం సందేహం లేకుండా తన దేశానికి తిరిగి వచ్చింది. దేవుడిపై నిందలు వేసినా, తన నష్టాన్ని బట్టి అలా మాట్లాడింది అని దేవుడు అనుకున్నాడు. అందుకే ఆమెను ఆశీర్వదించాడు. ఎప్పుడైతే నయోమి తిరిగి వచ్చిందో, కోల్పోయిన భర్తను కొడుకులను తిరిగి పొందలేదు కానీ, వృద్ధాప్యంలో దేవుడు నయోమికి రూతు ద్వారా మనవడిని ఇచ్చాడు. తన చివరిరోజుల్లో నయోమి దేవుడిపై విశ్వాసంతో మనవడితో ఆనందంగా జీవించింది. తన కోడళ్లకు దేవుడి గురించి చెప్పడం మాత్రమే కాదు రూతు ఆ దేవుడి కోసం జీవించేందుకు తీర్మానించుకుంది. ఈ క్రెడిట్ అంతా నయోమికే చెందుతుంది. మనం కూడా దేవుడికి వ్యతిరేకంగా అనేకసార్లు పాపం చేసి ఉండవచ్చు. అయినా పర్వలేదు. తిరిగి దేవుడి చెంతకు చేరి, క్షమించమని వేడుకుంటే చాలు నయోమిని ఆశీర్వదించిన దేవుడు మనల్ని కూడా దీవిస్తాడు.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# చినుకుల్లో పావ్ భాజీ

పావ్ అంటే బన్ను, భాజీ అంటే కూరగాయలు. వీటితో తయారయ్యే పావ్‌బాజీ.. మనందరికీ మహా ఇష్టం. చిన్న చిన్నగా చినుకులు పడుతుంటే. వేడి వేడిగా పావ్‌భాజీ తింటుంటే ఆహా.. ఎంత బాగుంటుందో.. వీధుల్లో దొరికే పావ్‌భాజీ రకాలు ఇంట్లోనే చేసుకుందామా !

## జైన్ పావ్‌భాజీ..



**కావలసినవి:** కాశ్మీరీ మిర్చి-12, నూనె-టేబుల్ స్పూన్, వెన్న-మూడు చెంచాలు, జీలకర్ర-చెంచా, క్యాప్సికం ముక్కలు- అర కప్పు, టొమాటో ముక్కలు-రెండు కప్పులు, కారం-2 చెంచాలు, పావ్‌భాజీ మసాలా-ఒకటిన్నర చెంచా, ఉప్పు-తగినంత, సన్నగా తుంచిన క్యాలీఫ్లవర్, పచ్చి బఠాణీలు-ఒక కప్పు చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, బన్నులు-8, వేయించిన అప్పడాలు-8, నిమ్మరసం-చెంచా,

**తయారీ:** కాశ్మీరీ మిర్చిని కొద్ది నీళ్లతో గ్రైండ్ చేసుకోవాలి. కడాయిలో నూనె, కొద్దిగా వెన్న వేసి వేడయ్యాక జీలకర్రను వేయించాలి. అందులో మిర్చి పేస్టు, క్యాప్సికం, టొమాటో ముక్కలు, అర కప్పు నీళ్ల,కారం, పావ్‌భాజీ మసాలా, ఉప్పు వేసి 5 నిమిషాలు ఉడికించాలి. తర్వాత క్యాలీఫ్లవర్ ఉడికించిన బఠాణీల గుజ్జు, కొత్తిమీర తరుగు వేసి మరో 5 నిమిషాలు ఉడికించాలి. మధ్య మధ్యలో కలియతిప్పుతూ, మెదుపుతూ ఉండాలి. కడాయిలోరెండు చెంచాల వెన్న, పావు చెంచా పావ్‌భాజీ మసాలా వేసి రెండు వైపులా వేయించుకోవాలి. ఉల్లి, టొమాటో స్లయిసులు, నిమ్మ చెక్క, పాపడ్‌లతో ఈ జైన్ పావ్ భాజీ సూపర్‌గా ఉంటుంది.

## చీజ్ పావ్‌భాజీ ...



**కావలసినవి :** నూనె-3 చెంచాలు, బంగాళదుంపలు-3, టొమాటోలు-5, క్యారెట్-1, బీన్స్-6, ఉల్లిపాయలు-2, పచ్చిమర్చి-3, క్యాప్సికం-1, కాశ్మీరీ చిల్లీ పౌడర్-2 చెంచాలు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్-చెంచా చొప్పున, ఉప్పు- తగినంత, పసుపు-అర చెంచా, ధనియాల పొడి, గరం మసాలా-రెండు చెంచాల చొప్పున, పావ్‌భాజీ మసాలా, బన్‌లు-8, చీజ్-కప్పు, నెయ్యి-2 చెంచాలు,కొత్తిమీర తరుగు-అరకప్పు

**తయారీ :** బంగాళదుంపలు, టొమాటోలు,క్యారెట్ బీన్స్‌లను కడిగి ముక్కలు కోసి ఉడికించాలి. చల్లారాక మెత్తగా మెదపాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఉల్లి, పచ్చిమర్చి, క్యాప్సికం వేసి వేయించాలి. ఉడికించిన కూరగాయల మిశ్రమం, ఉప్పు, పసుపు, కారం, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్, ధనియాల పొడి, గరం మసాలా, పావ్‌భాజీ మసాలా,కొన్ని నీళ్లు వేసి కలియతిప్పి మగ్గనివ్వాలి. కొత్తిమీర, చీజ్ తరుగు వేసి దించేయాలి. పావ్‌ను నేతిలో వేయించాలి. వేడివేడిగా ప్లేటులో వడ్డించుకుని తినడమే తరువాయి.

## ముంబై పావ్‌భాజీ..



**కావలసినవి :** బన్నులు-8, వెల్లుల్లి ముక్కలు-2 చెంచాలు, ఉల్లి, క్యారెట్, టొమాటో,క్యాబేజ్, పచ్చి బఠాణీలు- ఒక కప్పు చొప్పున, క్యాప్సికం-అర కప్పు, కట్ చేసిన క్యాలీఫ్లవర్-2 కప్పులు, బంగాళదుంపలు-4, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు, అల్లం మిర్చి ముద్ద-చెంచా, నిమ్మరసం-చెంచా, వెన్న-2 చెంచాలు, కొత్తిమీర తరుగు-పావు కప్పు, ఉప్పు-తగినంత నూనె- అరకప్పు.

**తయారీ :** ముందుగా బన్నులను నేతిలో వేయించి పెట్టుకోవాలి. కడాయిలో నూనె కాగాక వెల్లుల్లి, అల్లం మిర్చి ముద్ద వేసి కొన్ని క్షణాలు వేయించాలి. తర్వాత ఉల్లి, టొమాటో, క్యారెట్ ముక్కలు, క్యాలీఫవర్ , క్యాబేజ్, పచ్చి బఠాణీలు, బంగాళదుంప ముక్కలు వేయించాలి. చివర్లో పావ్‌భాజీ మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసికలియబెట్టి దించేయాలి. ఉల్లి, మిర్చి ముక్కలు, కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేస్తే సరి ఘుమఘుమలాడే పావ్‌భాజీ సిద్ధం. ఎక్కువ మంది ఇష్టంగా తినే ముంబై రకం ఇది.

## పనీర్ పావ్‌భాజీ ..



**కావలసినవి :** బన్నులు-8, బంగాళదుపంలు-3, టొమాటోలు-4, ఉల్లిపాయలు-2, పనీర్-కప్పు, ఉప్పు-కొద్దిగా,అ ల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, కారం-చెంచా, పసుపు-అరచెంచా, నెయ్యి, కసూనతరి మెంతి,, పావ్‌భాజీ మసాలా-2 చెంచాల చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, నిమ్మరసం-చెంచా.

**తయారీ :** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో కొద్దిగా నెయ్యి వేసి అందులో టొమాటో ముక్కలు, పచ్చి బఠాణీలు, క్యాప్సికం, ఉడికించి చిదిమిన బంగాళదుంప, అల్లం వెల్లుల్లి ముద్ద, ఉప్పు వేసి రెండు నిమిషాలు వేయించాలి. అరకప్పు నీళ్లు పోసి మూత పెట్టాలి. మగ్గిన తర్వాత మెత్తగా మెదపాలి. కారం, పసుపు, పావ్‌భాజీ మసాలా, కస్తూరి మెంతి వేసి కలియతిపానపలి. చరివర్లో పనీర్ నెయ్యి, ఉల్లి, కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి ఒక నిమిషం ఉంచి దించేయాలి. అంతే నేతిలో వేయించిన బన్నుతో భాజీ అమోఘంగా ఉంటుంది.

## గ్రీన్ పావ్‌భాజీ



**కావలసినవి :** బన్నులు-6, క్యాలీఫ్లవర్, క్యాప్సికం, బూడిద గుమ్మడి ముక్కలు, సొరకాయ ముక్కలు, బచ్చలి కూర, కొత్తిమీర, ఉల్లి కాడల తరుగు, పచ్చి బఠాణీలు-అన్నీ ఒక కప్పు చొప్పున, వెల్లుల్లి ముక్కలు- 2 చెంచాలు, బంగాళ దుదంపలు-3, పచ్చిమిర్చి ముద్ద-చెంచా, ఉప్పు, పసుపు-చెంచా చొప్పున, వెన్న, నూనె-పావు కప్పు చొప్పున, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు,ఉల్లి ముక్కలు-కొద్దిగా, నిమ్మకాయ-ఒకటి.

**తయారీ :** బన్నులను నేతిలో వేయించాలి. బూడిద గుమ్మడి, సొరకాయ, బంగాళదుంపల ముక్కలు, పచ్చి బఠాణీలనుకుక్కర్లో ఉడికించుకోవాలి. బచ్చలి, ఉల్లికాడల ముక్కలను రెండు నిమిషాలు ఒక పాత్రలో ఉడికించి చల్లారాక గ్రైండ్ చేయాలి. వెల్లుల్లి, మిర్చి ముద్దను నేతిలో వేయించాలి. అందులో సన్నగా తుంచిన కానయలీఫ్లవర్, క్యాప్సికం ముక్కలు వేసి అడుగంటకుండా కలియతిప్పుతూ మగ్గనివ్వాలి. ఇందులో కుక్కర్లో ఉడికించిన ముక్కలు,కొన్ని నీళ్లు, పసుపు వేయాలి. దగ్గర పడ్డాక బచ్చలి పేస్టు, పావ్‌భాదజీ మసాలా వేసి నిమిషం పాటే సన్న సెగ మీద ఉంచి దించేస్తే సరిపోతుంది. ఉల్లి, నిమ్మ రసాలతో వహ్వా అనిపిస్తుంది. □

## క్యారెట్‌తో ఫ్లూట్

వేణువు.. వహ్వా అనిపించే వాయిద్యం కదూ! దీనికి మురళి, పిల్లనగ్రోవి, ఫ్లూట్.. అంటూ చాలానే పేర్లున్నాయి. తియ్యటి రాగాలు పలికించే వేణువును వెదురు కర్రతో చేయడమే మనందరికీ తెలుసు. కానీ ఇప్పుడు ఎథాన్ టైలర్ స్మిత్ అనే డిజిటల్ క్రియేటర్ క్యారెట్‌తో ఫ్లూట్ తయారుచేశాడు. ముసోరా అఫీశిషియల్ పేరుతో ఇన్‌స్టాలో పోస్టయిన ఈ వీడియో వైరలై వీక్షకులను మురిపిస్తోంది. క్యారెట్‌కు రంధ్రాలు చేసి, క్షణాల్లో మన కళ్లముందే మురళిగా మార్చడం అబ్బురపరిచేలా ఉంది. పోస్టయిన కొన్ని గంటలకే ఈ వీడియోకి 56 లక్షల వ్యూస్, దాదాపు నాలుగు లక్షల లైక్స్ వచ్చాయి. మీరూ ఓ లుక్కేయండి. □





# ఆసియా కప్‌లో సెంచరీల హీరోస్

## నంబర్ 1 గా శ్రీలంక జయసూర్య




**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 ప్రారంభం కావడానికి ఇక నెల కంటే తక్కువ సమయమే ఉంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఇది ఆసియా కప్‌కు 17వ ఎడిషన్. గతంలో చాలాసార్లు వన్డే ఫార్మాట్‌లో జరగగా ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఆసియా కప్ చరిత్రలో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాళ్ల రికార్డును శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య పేరు మీద ఉంది. ఈ జాబితాలో టాప్5లో ఒక భారతీయ స్టార్ ఆటగాడి పేరు కూడా ఉంది. శ్రీలంక మాజీ డాషింగ్ బ్యాట్స్‌మెన్ సనత్ జయసూర్య ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాడు. ఆయన ఆసియా కప్‌లో ఆడిన 25 మ్యాచ్‌లలో 6 సెంచరీలు సాధించాడు. ఈ క్రమంలో 53.04 సగటుతో 1220 పరుగులు చేశాడు. జయసూర్య దూకుడుగా ఆడే తన శైలితో శ్రీలంకకు చాలా విజయాలను అందించాడు. అలాగే భారత్ స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ ఆసియా కప్‌లో ఆడిన 16 మ్యాచ్‌లలో 4 సెంచరీలు సాధించాడు. ఈ సెంచరీలు 61.83 అద్భుతమైన సగటుతో 742 పరుగులుగా నమోదయ్యాయి. ఇందులో పాకిస్తాన్‌పై 183 పరుగుల ఇన్నింగ్స్ సాధించిన రికార్డు కూడా ఉంది. అలాగే శ్రీలంక మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ కుమార్ సంగక్కర ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. సంగక్కర 24 మ్యాచ్‌లలో 4 సెంచరీలు చేసి 48.86 సగటుతో 1075 పరుగులు సాధించారు. పాకిస్తాన్ ఆల్‌రౌండర్ షోయబ్ మాలిక్ ఈ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు. మాలిక్ 17 మ్యాచ్‌లలో 3 సెంచరీలు చేసి, 65.50 మంచి సగటుతో 786 పరుగులు చేశారు. శ్రీలంక బ్యాట్స్‌మెన్ లహిరు తిరిమన్నే ఐదో స్థానంలో ఉన్నాడు. తిరిమన్నే కేవలం 8 మ్యాచ్‌లలోనే 2 సెంచరీలు సాధించి, 45.37 సగటుతో 363 పరుగులు చేశాడు. కాగా టీ20 ఫార్మాట్‌లో సెంచరీలు కొట్టడం కష్టమే అయింది. ఆసియా కప్ గతంలో 2016, 2022లో టీ20 ఫార్మాట్‌లో జరిగింది. ఈ ఫార్మాట్‌లో కేవలం ఇద్దరు ఆటగాళ్ళు మాత్రమే సెంచరీలు సాధించారు. హాంకాంగ్ కు చెందిన బాబర్ హాయత్ 5 మ్యాచ్‌లలో ఒక సెంచరీ, 47 సగటుతో 122 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ 10మ్యాచులు ఆడి ఒక సెంచరీ, 85.80 సగటుతో 429 పరుగులు చేశాడు.

## డబ్ల్యుటిటి వియంటియాన్

# ఛాంపియన్‌గా జ్ఞానశేఖరన్



**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి ఫీడర్ వియంటియాన్ ఛాంపియన్‌గా భారత్ టేబుల్ టెన్నిస్ స్టార్ సత్యన్ జ్ఞానశేఖరన్ నిలిచాడు. టోర్నమెంట్‌లో రెండవ సీడ్ అయిన జ్ఞానశేఖరన్, ఫీడర్ వియంటియాన్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా అద్భుతమైన ఫామ్‌లోకి వచ్చాడు. జపాన్‌కు చెందిన టాప్ సీడ్ రియోచి యోషియామాతో శనివారం జరిగిన పోరులో, సాథియన్ ఫైనల్‌లో ఆధిపత్య ప్రదర్శన ఇచ్చాడు. తన ప్రత్యర్థిని 3-0 (11-4, 11-6, 12-10) తేడాతో ఓడించి అద్భుతమైన విజయం సాధించాడు. ఈ టోర్నమెంట్ ఆగస్టు 11-15, 2025 వరకు లావోస్‌లోని వియంటియాన్‌లోని ఐటిఇసిసి మాల్‌లో జరిగింది. ఈ విజయం అతనికి ఛాంపియన్‌షిప్‌ను ఖరారు చేయడమే కాకుండా కీలకమైన ర్యాంకింగ్ పాయింట్లు మరియు 30,000 ఈవెంట్ నుండి ప్రైజ్ మనీని కూడా అందించింది. కాగా ఈ తాజా విజయం సత్యన్ సాధించిన మరో ముఖ్యమైన విజయానికి దగ్గరగా ఉంది. కొన్ని వారాల క్రితం, అతను ఆకాష్ పాల్‌తో కలిసి డబ్ల్యూటిటి కాంటెండర్ లాగోస్‌లో పురుషుల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. 3-0 స్కోరుతో బలమైన ఫ్రెంచ్ ద్వయం జూల్స్ రోలాండ్ మరియు లియో డి నోడ్రెస్ట్‌పై వారి విజయం సత్యన్ యొక్క బహుముఖ ప్రజ్ఞ మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించింది, సింగిల్స్ మరియు డబుల్స్ ఫార్మాట్లలో రాణించగల అతని సామర్థ్యాన్ని ఈ ఛాంపియన్‌షిప్ హైలైట్ చేసింది.



## సిన్సినాటి ఓపెన్‌లో..

# సబలెంకా ఓటమి

### ప్రతీకారం తీర్చుకున్న రైబాకినా

**న్యూఢిల్లీ:** సిన్సినాటి ఓపెన్ 2025లో ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణి, టాప్ సీడ్ సబలెంకా సంచలన ఓటమి చవిచూసింది. 2022 వింబుల్డన్ విజేత రైబాకినా సబలెంకాను ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. దీంతో తన 12 మ్యాచ్‌ల వ్యక్తిగత పోటీలో ఐదవ విజయాన్ని సాధించినట్లయింది. రెండు నెలల క్రితం బెర్లిన్‌గ్రాస్‌లో సబలెంకా చేతిలో జరిగిన ఓటమికి ఈ విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. శనివారం జరిగిన డబ్ల్యూటిఎ మరియు ఎటిపి సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఎలెనా రైబాకినా 6-1, 6-4 తేడాతో టాప్ సీడ్ అరినా డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకాను ఓడించింది. రైబాకినా 11 ఏస్‌లు కొట్టి సబలెంకాను చిత్తు చేసి తన తొలి సిన్సినాటి సెమీఫైనల్‌ను సాధించింది. ఈ సీజన్‌లో ఆడిన చివరి మూడు మ్యాచ్‌ల్లో స్వియాటెక్‌ను గెలుచుకుంది. ఆమె రెండవ సెట్‌లో కజకిస్తాన్‌పై తన పట్టును నిలుపుకుంది, సబలెంకా రెండు గేమ్‌లు ఆడింది, రైబాకినా ఏస్‌లతో రెండు బ్రేక్ పాయింట్లను సేవ్ చేసి సెట్ మరియు 53 ఆధిక్యంలో ఉంది. ఇక 34వ ర్యాంక్‌లో ఉన్న మాజీ ప్రపంచ నంబర్ వన్ కాలిన్స్‌కయా చివరి ఆటలో నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకున్న తర్వాత, చివరకు సిన్సినాటి ఫైనల్ ఫోర్‌లోకి ప్రవేశించింది. అయితే ఆమెను ఓడించడానికి స్వియాటెక్‌కు 93 నిమిషాల ఐదు మ్యాచ్ పాయింట్లు అవసరం అయ్యాయి. కానీ మూడవ సీడ్ స్వియాటెక్, 30 సెల్సియస్ ఉష్ణోగ్రతలను తట్టుకుని, చివరకు విజయం సాధించి ఈ సీజన్‌లో తన నాల్గవ 1000స్థాయి సెమీఫైనల్‌కు చేరుకుంది.

# చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో టైబ్రేక్‌లో అర్జున్ ఓటమి

## రెండో రన్నరప్‌తో సరి



**న్యూఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగేసి అర్జున్ రెండవ రన్నరప్‌గా నిలిచాడు. సూపర్ బిలీ టోర్నమెంట్, చెన్నై గ్రాండ్ మాస్టర్స్ టోర్నమెంట్ చివరి రౌండ్‌లో డ్రా చేసుకోవడంతో అర్జున్ ఏకైక రెండవ స్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. అతను ఫామ్‌లో ఉన్న కార్తికేయన్ మురళితో 49-మూవ్‌ల డ్రా ఆడి, తొమ్మిది ఆటల్లో 5 పాయింట్లతో నెదర్లాండ్స్‌కు చెందిన కార్తికేయన్, అనిష్ గిరితో కలిసి రెండవ స్థానంలో నిలిచాడు. ఎనిమిది వరుస మ్యాచ్‌ల డ్రాలకు ముగింపు పలికిన అనిష్, తన తోటి దేశస్థుడు జోర్డెన్ వాన్ ఫారెస్ట్‌తో జరిగిన చివరి రౌండ్‌లో ఘన విజయం సాధించి, రెండవ స్థానంలో ఉన్న ఇద్దరు భారతీయ ఆటగాళ్లతో జతకట్టాడు. అయితే, డచ్ నంబర్ 1 ఆటగాడు టైబ్రేక్‌లలో అర్జున్ మరియు మురళి ఇద్దరినీ ఓడించి, మాస్టర్స్ విభాగంలో రన్నరప్ స్థానాన్ని దక్కించుకున్నాడు, దీంతో అర్జున్ అదే టైబ్రేక్ నియమం ఆధారంగా తోటి భారతీయుడి కంటే ముందు మూడవ స్థానంలో నిలిచాడు. ఇక ఇతర మ్యాచ్‌లలో, నిహాల్ సరిన్ ప్రణవ్ జు పై క్లినికల్ విజయాన్ని నమోదు చేసి 4.5/9 పాయింట్లతో టోర్నమెంట్‌ను టాప్ 5లో ముగించాడు. అయితే విదిత్ గుజరాతీ 4/9 పాయింట్లతో 7వ స్థానంలో నిలిచాడు. ఛాలెంజర్ టైటిల్ గెలుచుకున్న ఎం ప్రాణేష్ ఛాలెంజర్స్ విభాగంలో ఎం. ప్రాణేష్ తన చివరి రౌండ్ మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు, అతని సమీప ప్రత్యర్థి అభిమన్యు పురాణిక్ కూడా తొమ్మిదవ రౌండ్‌లో ఓటమిని ఎదుర్కొని, టైగా రెండవ స్థానంలో నిలిచాడు.

## స్క్వాష్ బేగా ఓపెన్‌లో..

# ఫైనల్‌కు అనహాత్



**న్యూఢిల్లీ:** ఎన్ఎస్‌డబ్ల్యూ స్క్వాష్ బేగా ఓపెన్-2025లో భారత్ అథ్లెట్ అనహత్ సింగ్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఐదు గేమ్‌ల సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆమె ఈజిప్ట్‌కు చెందిన నూర్ ఖఫాగీని ఓడించింది. ఆస్ట్రేలియాలో శనివారం జరిగిన పిఎస్ఎ టూర్ కాపర్ ఈవెంట్, ఎన్ఎస్‌డబ్ల్యూ బేగా ఓపెన్‌లో భారత ఏస్ స్క్వాష్ క్రీడాకారిణి అనహత్ సింగ్ ఈజిప్టుకు చెందిన నూర్ ఖఫాగీపై ఐదు గేమ్‌ల ఘన విజయంతో ఫైనల్‌కు దూసుకెళ్లాడు. 54 నిమిషాల పాటు సాగిన అలసిపోయిన సెమీఫైనల్ మ్యాచ్‌లో అనాహత్ ఒక గేమ్‌లో వెనుకబడిన తర్వాత బలంగా పుంజుకుని ఖఫాగీని 10-12, 11-5, 11-5, 10-12, 11-7తో ఓడించాడు. ఈజిప్షియన్ క్రీడాకారిణి మ్యాచ్‌ను స్వల్ప ఆధిక్యంతో ప్రారంభించింది, దానిని అనాహత్ నెమ్మదిగా వెనక్కి నెట్టి, ప్రారంభ గేమ్‌లో డ్యూస్‌ను బలవంతంగా కొట్టినా ఆమె దానిని కొనసాగించలేక నూర్ చేతిలో చివరి రెండు పాయింట్లను కోల్పోయింది. అయితే టాప్ సీడ్ అనహాత్ బలంగా పుంజుకుని, తదుపరి రెండు గేమ్‌లను సౌకర్యవంతమైన తేడాతో గెలిచి మ్యాచ్‌లో తొలిసారి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కానీ ఆ తర్వాత ఈజిప్టు ప్లేయర్ వరుసగా ఐదు పాయింట్లు గెలుచుకుంది. అదే సమయంలో మూడు మ్యాచ్ బంతులను ఆదా చేసే ప్రయత్నంలో నిర్ణయాత్మక ఆటలో భారత క్రీడాకారిణి మరో మూడు మ్యాచ్‌ల బంతి అవకాశాలను పొందింది, ఈసారి ఆమె ఖఫాగీకి తిరిగి వచ్చి మొదటి మ్యాచ్ బంతిని 11-7తో గోల్‌గా మార్చడానికి అవకాశం ఇవ్వలేదు.

# వాణిజ్యం




## అంతర్జాతీయ విపణికి 4 ఎస్‌యువిలు!

**ముంబయి, ఆగస్టు 16:** మహీంద్రా చివరకు తన నాలుగు కొత్త విజన్ కాన్సెప్ట్ ఎస్‌యువీలను ఆవిష్కరించింది. ఇవి బ్రాండ్ కొత్త ఎన్‌యూఐక్యూ మాడ్యులర్ మోనోకోక్ ప్లాట్‌ఫామ్ ఆధారంగా రూపొందించారు. ఈ ఎస్‌యువి ల ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న వెర్షన్లు 2027లో రావడం ప్రారంభిస్తాయి. ఆటోమేకర్ ఇంకా ప్రతి మోడల్ పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, మహీంద్రా విజన్ ఎస్ కాన్సెప్ట్ స్కార్పియో కుటుంబంలో చేరే అవకాశం ఉంది. పంద్రాగస్టు సందర్భంగా కంపెనీ తన గ్లోబల్ విజన్ 2027ను ప్రదర్శించింది. దీని కింద ఎన్‌యు ఐక్యూ ప్లాట్‌ఫారమ్ ఆధారంగా నాలుగు కొత్త ఎస్‌యువిలు తయారు చేయనుంది కంపెనీ. అవి ప్రపంచ స్థాయి డిజైన్‌తో పాటు ఫీచర్లు, భద్రత ఫీచర్స్ ఉంటాయి. ఈ సందర్భంగా కంపెనీ విజన్‌ఎస్, విజన్‌టి, విజన్ ఎస్పెక్స్‌టి, విజన్ ఎక్స్ వంటి నాలుగు రాబోయే ఎస్‌యువిల కాన్సెప్ట్ మోడళ్లను కూడా ఆవిష్కరించింది. ఈ వాహనాలన్నీ కొత్త ఎన్‌యుఐక్యూ ప్లాట్‌ఫారమ్‌పై తయారు అవుతాయి. కంపెనీ వాటిని ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లలో పరిచయం చేస్తుంది. ఈ సందర్భంగా మహీంద్రా ఆటోమోటివ్ బిజినెస్ (నియమిత) ప్రెసిడెంట్, మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. వేలుస్వామి మాట్లాడుతూ ఎన్‌యుక్యూఐ అనేది ప్రపంచవ్యాప్తంగా మహీంద్రా ఎస్‌యువి భవిష్యత్తు కోసం రూపొందించిన ఒక వ్యూహాత్మక ప్రణాళిక. ఈ ప్లాట్‌ఫామ్ మాడ్యులర్, మల్టీఎనర్జీ నిర్మాణంతో రూపొందింది. అందుకే తాము వివిధ రకాల టాప్ హాట్స్, పవర్ట్రైయిన్లతో కొత్త ఆవిష్కరణలు చేయగలుగుతున్నామఅని చెప్పారు. అంతేకాకుండా, ఇది మహీంద్రా ఎస్‌యువిల స్వభావాన్ని నిలుపుకుంటుందని స్పష్టం చేశారు. ఎన్‌యుక్యూఐ ప్లాట్‌ఫామ్ భవిష్యత్ తరాల ఎస్‌యువిలకు పునాది అని, ఇది వినియోగదారులకు రాజీ పడాల్సిన అవసరం లేకుండా, కోరుకునే ప్రీమియం ఎస్‌యువిని అందిస్తుందని వివరించారు.

## దీపావళి నుంచి రెండు శ్లాబుల్లోనే

# 90% వస్తువులు!

### ఇక సామాన్యులకు అందుబాటులో నిత్యావసరాలు




**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** జీఎస్టీలో మార్పులు చేయడం ద్వారా సామాన్యులకు, చిన్న, మధ్య తరగతి వ్యాపారులకు భారీగా ఉపశమనం కల్పించనున్నట్లు మోడీ తన స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో తెలిపారు. కేంద్రం తాజాగా జీఎస్టీలో రెండు శ్లాబుల విధానాన్ని ప్రతిపాదించింది. ఈ విధానంలో వస్తుసేవలను రెండు శ్లాబులుగా విభజించి 5 శాతం, 18 శాతం పన్నులు వసూలు చేయనున్నారు. ప్రస్తుతం 12% శ్లాబ్‌లో ఉన్న 99% వస్తువులు.. 5% పన్ను శ్రేణిలోకి, ప్రస్తుతం 28%పన్ను శ్లాబులో ఉన్న వస్తు సేవల్లో 90%. 18%పన్ను రేటుకు మారనున్నాయి. దీంతో వస్తుసేవల ధరలు తగ్గుతాయి. టూత్ పేస్ట్, టూత్ పౌడర్, హెయిర్ ఆయిల్, సబ్బులు, లిక్విడ్ సోప్స్, గొడుగులు, కుట్టు మెషీన్లు, ప్రాసెస్డ్ ఫుడ్, కండెన్స్‌డ్ మిల్క్, శీతలీకరించిన కూరగాయల వంటి ప్యాకేజ్డ్ ఫుడ్స్, ప్రెజర్ కుక్కర్లు, వాటర్ ఫిల్టర్లు, ప్యూరిఫయర్లు(నాన్ ఎలక్ట్రానిక్) ఎలక్ట్రానిక్ ఐరన్స్, కంప్యూటర్లు, గీజర్లు, వాక్యూమ్ క్లీనర్లు (నాన్ కమర్షియల్), రెడిమేడ్ దుస్తులు, రూ.500-1000లోపు ఉన్న చెప్పులు, షూస్, పలు రకాల వ్యాక్సిన్లు, డయాగ్నోస్టిక్ కిట్లు, కొన్ని రకాల ఆయుర్వేద ఔషధాలు, జామెట్రీ బాక్సులు, మ్యాప్‌లు, గ్లోబ్‌లు, సోలార్ వాటర్ హీటర్లు, అల్యూమినియం, స్టీల్ వంటపాత్రలు, నాన్ కిరోసిన్ స్టవ్‌లు, సైకిళ్లు, ప్రజా రవాణా వాహనాలు, వ్యవసాయ పరికరాలు, వెండింగ్ మెషీన్లు, గ్లేజ్డ్ టైల్స్ (లగ్జరీ కానీ వేరియంట్లు), సిమెంట్, రెడీ మిక్స్ కాంక్రీట్, ఏసీ, టీవీ, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, కార్లు, మోటార్ సైకిల్ సీట్లు, సైకిళ్లు, వ్యవసాయ వాహనాలకు వాడే రబ్బర్ టైర్లు, ప్లాస్టర్, ప్రొటీన్ సప్లిమెంట్లు, షుగర్ సిరప్‌లు, అరోమా కాఫీ, కాఫీ ఉత్పత్తులు, టాంపర్డ్ గ్లాస్, అల్యూమినియం ఫాయిల్, రేజర్లు, ప్రింటర్లు, మ్యానిక్యూర్/పెడిక్యూర్ కిట్లు, బీమా ప్రీమియం తగ్గనున్నాయి. ఇక, సేవల రంగంపై 18 శాతం జీఎస్టీ విధించే అవకాశం ఉంది.

# తొలిరోజే 1.4 లక్షల 'ఫాస్టాగ్'ల కొనుగోలు!




**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తరచూ ప్రయాణించే వారికి మరింత సులభ, చౌక హైవే ప్రయాణాన్ని కల్పించేందుకు కొత్తగా ఫాస్టాగ్ వార్షిక పాసును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రవేశపెట్టిన రూ.3,000 వార్షిక హైవే టోల్ పాసు అమల్లోకి వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలోని సుమారు 1,150 టోల్ ప్లాజాల్లో వార్షిక పాస్ సౌకర్యాన్ని ఎన్‌హెచ్‌ఏఐ విజయ వంతంగా అమలు చేసింది. తొలి రోజు సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకు న్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వెల్లడించింది. అదేవిధంగా టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ వార్షిక పాస్ తీసుకున్న వినియోగ దారులు ఎస్ఎమ్ఎస్ ద్వారా జీరో టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వివరించింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ వార్షిక ఫాస్టాగ్ పాస్ వర్తిస్తుంది. ఎన్‌హెచ్‌ఏఐ నిర్వహించే జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపైన టోల్ చార్జీలు చెల్లించేందుకు ఒకేసారి డబ్బు చెల్లించి ఫాస్టాగ్ వార్షిక పాసును తీసుకోవచ్చు. ఈ పథకం కింద వాహన యజమానులు ఒకేసారి రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదిపాటు ఎన్‌హెచ్‌ఏఐ నిర్దేశించిన జాతీయ రహదారుల్లో 200 వరకు టోల్ ప్లాజాలను దాటవచ్చు. ఒకవేళ గరిష్ఠ పరిమితి 200 టోల్ క్రాసింగ్‌లు ఏడాదిలోపలే ముగిసిపోతే ఆటోమేటిక్‌గా సాధారణ విధానంలోకి ఫాస్టాగ్ మారి పోయి డబ్బు చెల్లించి టోల్ దాటవలసి ఉంటుంది. వార్షిక ఫాస్టాగ్ పాసు కొనేందుకు వాహనదారులు తమవాహన నంబరు, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్‌ఏఐ/ఎంఓఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. తమ ఫాస్టాగ్ యాక్టివ్‌గా, సక్రమంగా ఇన్‌స్టాల్ అయి ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 3,000 చెల్లించాలి. పాసు యాక్టివేట్ అవుతుంది. యూజర్లకు ఎస్ఎంఎస్ ద్వారా కన్ఫర్మేషన్ మెసేజ్ అందుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. అంతేగాక ఈ పాస్‌ను ఒకసారి కొనుగోలు చేస్తే మళ్లీ డబ్బు వాపసు వచ్చే అవకాశం ఉండదు.

# ఐపిఓకు వస్తున్న ఆర్ఎస్‌బి రిటైల్ ఇండియా!

**ముంబయి, ఆగస్టు 15:** ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పేర్లతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న ఆర్ఎస్‌బీ రిటైల్ ఇండియా లిమిటెడ్..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది.

ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తుచేసుకున్నది కూడా. ఈ ఐపీవో ద్వారా రూ.1,500 కోట్ల వరకు నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా ఈక్విటీలను జారీ చేయడంతో రూ.500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లకు చెందిన 2.98 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టింది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.275 కోట్లను రుణాల చెల్లింపుల కోసం, మరో రూ.118 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నది.

ప్రస్తుతం సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో 22 నగరాల్లో 73 స్టోర్లను నిర్వహిస్తున్నది.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, కాంచీపురం నారాయణి సిల్క్స్, డీఏ రాయల్, వాల్యూ జోన్ హైపర్ మార్ట్ పేర్లతో అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది. 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.2,694 కోట్ల ఆదాయంపై రూ.104.4 కోట్ల నికర లాభాన్ని గడించింది.

దేశీయ రిటైల్ రంగం అంచనాలకుమించి రాణిస్తున్నదని, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.92.6 లక్షల కోట్లుగా నమోదైంది. దీంట్లో దుస్తులు, యాక్సెసరీస్ రూ.6.90 లక్షల కోట్లుగా ఉన్నది.

# వడ్డీరేట్లు తగ్గించిన 3 బ్యాంకులు!




**ముంబయి, ఆగస్టు 16:** దేశంలోని ప్రముఖ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తమ కస్టమర్లకు గుడ్ న్యూస్ తెలిపాయి. ఎందుకంటే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత రుణ రేటును (ఎంసిఎల్ఆర్) తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో లోన్ తీసుకోవాలనుకుంటున్న వారికీ, ఇప్పటికే ఫ్లోటింగ్ రేట్ లోన్లు తీసుకున్న వారికీ ఇది శుభవార్త అని చెప్పవచ్చు. వడ్డీ రేట్లు తగ్గితే నెలవారీ ఈఎంఐల భారం కొంత తగ్గనుంది. ప్రధానంగా హౌసింగ్ లోన్, కార్ లోన్, పర్సనల్ లోన్ తీసుకునే వారికి ఇది ఎక్కువగా ఉపయోగపడుతుంది. అయితే ఈ కొత్త రేట్లు ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఎంసిఎల్ఆర్ అనేది బ్యాంకులు ఒక లోన్‌కు కనీసంగా వసూలు చేయగల వడ్డీ రేటు. దీన్ని బ్యాంకులు తమ ఖర్చులు, ఆర్బీఐ రెపో రేటు ఆధారంగా నిర్ణయిస్తాయి. ప్రధానంగా ఈ బ్యాంకుల్లోహోం లోన్ తీసుకుంటే ఎక్కువగా ఫ్లోటింగ్‌రేటు మీద ఆధారపడుతుంది. కాబట్టి ఇది 8.80% నుంచి 8.75%కి తగ్గడం మంచి పరిణామం. రీఫైనాన్స్ చేయాలంటే చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మూడు ప్రధాన బ్యాంకులు వడ్డీరేట్లు తగ్గించాయంటే, మార్కెట్‌లో ఇతర బ్యాంకులు కూడా వడ్డీ రేట్లను క్రమంగా తగ్గించే అవకాశం ఉంది

# విదేశీ చిప్‌లపై ట్రంప్ ట్యారిఫ్ వడ్డన

**వాషింగ్టన్, ఆగస్టు 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెమీకండక్టర్ల దిగుమతులపై కఠిన వైఖరి అవలంబించనున్నారు. విదేశాల నుంచి వచ్చే చిప్‌లపై భారీ సుంకాలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. వచ్చే వారం లేదా ఆ తర్వాత వారంలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో శాంసంగ్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌కే హైనిక్స్ వంటి దక్షిణ కొరియా టెక్ దిగ్గజాలు అమెరికా విధానాలతో ఆందోళనలో పడ్డాయి. అమెరికాలో సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మొదట తక్కువ స్థాయిలోనే సుంకాలు ఉంటాయి. విదేశీ కంపెనీలు అమెరికాకు వచ్చి ఫ్యాక్టరీలు నిర్మించడానికి ఇది ఒక అవకాశం. నిర్దిష్ట గడువులోగా ఇక్కడ తయారీ ప్రారంభించకపోతే, ఆ తర్వాత చాలా ఎక్కువ మొత్తంలో సుంకం చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. గత వారం కూడా ట్రంప్ మాట్లాడుతూ, చిప్‌లపై దాదాపు 100 శాతం వరకు టారిఫ్ విధించే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని భావించినప్పుడు, దిగుమతులను నియంత్రించేందుకు అధ్యక్షుడికి అధికారం కల్పించే ట్రేడ్ ఎక్స్‌ప్యాన్షన్ యాక్ట్ 1962 లోని సెక్షన్ 232ను ఉపయోగించి ఈ సుంకాలను విధించనున్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ జరిపిన ఉన్నత స్థాయి సమావేశం ఎటువంటి ఒప్పందం లేకుండానే ముగిసింది. ఉక్రెయిన్‌లో సుదీర్ఘంగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు జరిగిన ఈ చర్చలు ఫలించలేదు. అయితే, భేటీ చాలా ఫలప్రదంగా, నిర్మాణాత్మకంగా జరిగిందని ఇరువురు నేతలు పేర్కొన్నారు. చాలా విషయాలపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ, కొన్ని కీలక అంశాలపై ఇంకా స్పష్టత రాలేదు. పూర్తి ఒప్పందం కుదిరే వరకు ఏదీ ఖరారైనట్లు కాదని ట్రంప్ సమావేశం అనంతరం వ్యాఖ్యానించారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి దండయాత్ర ప్రారంభించిన తర్వాత, యుద్ధాన్ని ఆపేందుకు జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాల్లో భాగంగా ఆరేళ్ల తర్వాత ట్రంప్, పుతిన్ సమావేశమవడం గమనార్హం.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.